RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# ఉదయం




గుంటూరు | 25-02-2026 బుధవారం | సంపుటి : 12 | సంచిక : 361 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on

## ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు

ఏపీ హోంమంత్రి అనిత

**అమరావతి:**



కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు.

### ఇప్పటి వరకు 96,940 కేజీల గంజాయి సీజ్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు

## మంత్రి లోకేష్ పని తీరును ప్రశంసించిన హైకోర్టు

**అమరావతి:**




విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది.

### విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చొరవ

ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్
- అధికారులతో సమీక్ష సమావేశం
- ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి

5




## భక్తి వైభవం, వైదిక ఘనతలతో కుంభాభిషేకం


- మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక మహోత్సవం
- 12 ఏళ్లకోసారి జరిగే కుంభాభిషేకం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు
- లక్షలాది భక్తులు వస్తారని అంచనా

5



# కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారీ

- తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారు
- 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్
- సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు
- వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి:**

గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు.

### 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యి

తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ

ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 – 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు.

### ఫతేపూర్‌లోని భోలేబాబా ప్లాంట్ తనిఖీ

జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ప్లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

### నాటి టీటీడీ చైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం

తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు చైర్మన్ పీఏ చిన్నఅప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు. ఇవన్నీ నాటి టీటీడీ చైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నాటి టీటీడీ చైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు. కల్తీ నెయ్యి తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు తెలిపారు.



## జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు.. మీకూ భాగస్వామ్యముందా?:

డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి:**

ఏపీ అసెంబ్లీలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించిన కల్తీ నెయ్యిపై లఘు చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభలో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్ధాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పుచేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు.

తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.

రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# విజయవాడ నగర అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం

- గ్రేటర్ విజయవాడ కాకముందే నగర సమస్యలు పరిష్కరిస్తాము
- డ్రైనేజ్, స్ట్రామ్ వాటర్, డ్రింకింగ్ వాటర్ మౌలిక సదుపాయాలపై సమగ్ర చర్యలు: ఎంపీ కేశినేని శివనాథ్
- వీఎంసీలో ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో విజయవాడ నగర అభివృద్ధిపై సమావేశం
- నగరంలో రాబోయే ఆర్వోబీ, ఆర్యుబీల నిర్మాణానికి మున్సిపల్ సిబ్బందితో సమావేశాలపై చర్చ




**విజయవాడ ఫిబ్రవరి 24 వుదయం న్యూస్ బ్యూరో :**

నగర అభివృద్దే లక్ష్యంగా... విజయవాడ నగరాన్ని భవిష్యత్‌లో ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇందుకోసం స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ పనులతో పాటు నగర సుందరీకరణ కి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారైందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గ్రేటర్ విజయవాడ కాకముందే నగరంలోని సమస్యలను ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నగరాభివృద్ధిపై కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కార్పొరేటర్ చంటి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ రానున్న వర్షాకాలం దృష్ట్యా, నగరంలో వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు విజయవాడ నగర పాలక సంస్థ వారు తయారుచేసిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సమీక్షించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పంట కాలువ డ్రైన్ 2.5 మీటర్లు ఉండగా ప్రస్తుత డిపిఆర్ ప్రకారం 8 మీటర్లకు వెడల్పు పెంచడం వల్ల వర్షపు నీరు నగరంలో నిలవ ఉండకుండా ప్రవహించేటట్టు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో ఇంకా ను వర్షపు నీటి డ్రైన్ ల నిర్మాణం ఎక్కడైతే అసంపూర్తిగా ఉన్నాయో వాటిని పూర్తి చేసేటట్టుగా, ముఖ్యంగా కొండ ప్రాంతాలలో వర్షపునీటి నిలువల సమస్య లేకుండా ఈ డ్రైన్లు నిర్మించే విధంగా డిపిఆర్ తయారు చేశామని అన్నారు. అమరావతి ప్రాంతానికి అనుబంధంగా ఉన్న విజయవాడ నగర అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం నుంచే స్ట్రామ్ వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. గత పాలక మండలి డిపిఆర్ సిద్దం చేయటానికి కూడా సుముఖత వ్యక్తం చేయకపోవటంతో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో డీపీఆర్ పూర్తి చేయించినట్లు తెలిపారు. గతంలో ఎల్ అండ్ టీ సంస్థ చేపట్టిన డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రామ్ వాటర్ పనుల్లో ఉన్న లోపాలను గుర్తించామని, వాటిని సరిదిద్దుతూ ఎక్కడా సమస్యలు లేకుండా సమగ్ర డీపీఆర్ రూపొందిస్తున్నామని వివరించారు.

### మూడు ప్రధాన కాలువలను అందంగా తీర్చిదిద్దే ప్రణాళిక

నగరంలో నేషనల్ హైవేలో, పలు ప్రాంతాల్లో రాబోయే ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు నిర్మాణానికి సంబంధించిన పనుల్లో రైల్వే, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి , మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమన్వయం చేసుకునే దిశగా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించే అంశంపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నగరంలోని మూడు ప్రధాన కాలువలను అందంగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల్లో కలిసే ప్రాంతాల్లో మినీ ఎస్‌టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాబోయే గ్రేటర్ విజయవాడను దృష్టిలో ఉంచుకుని నగరంలో చిన్నచిన్న సమస్యల పరిష్కారం నుంచి భారీ మౌలిక సదుపాయాల వరకు అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరిలతో కలిసి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యేలతో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.నగరానికి ప్రభుత్వం నుంచి తగిన గ్రాంట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. "విజయవాడ అభివృద్ధే మా లక్ష్యం. నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం. మౌలిక వసతులు, కాలువల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం" అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు ,క్లస్టర్ ఇన్చార్జ్ దీటి ప్రభుదాస్, 49వ డివిజన్ ప్రధాన కార్యదర్శి దీపంగి మధు, టీడీపీ నాయకులు సరుగుపల్లి రమేష్, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, సూపర్ ఇండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె శ్రీనివాస్ ఏ శ్రీనివాసరెడ్డి జి సామ్రాజ్యం సురేఖ లతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.







## అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు**

**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** కడప వేదికగా రాష్ట్ర స్థాయి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీలు స్థానిక కడప లోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో రైజింగ్ న్యాలెడ్జ్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలకు వివిధ జిల్లాల నుండి సుమారు 450 మంది ఉల్లాసంగా పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ ఎండి రవీంద్ర రాజు మరియు కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి బహుమతులు అందజేశారు. రవీంద్ర రాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయి జిల్లా స్థాయిలో గెలుపొందిన వివిధ జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేసారు.పాఠశాల స్థాయి నుంచే గణితం పట్ల ఆశక్తి,వేగం ఏకాగ్రత మెరుగుపరచటానికి ఈ పోటీలు దోహదపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో రైజింగ్ న్యాలెడ్జ్ ట్రైనర్స్ సిద్ధార్, శ్రీనివాసులు, నవీన్, సాగర్, మహేంద్ర, చిన్న బాబు పాల్గొన్నారు.

## ఇద్దరు దళిత యువకుల హత్యపై విచారణ చేయడంలో పోలీస్ నిర్లక్ష్యం

**బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప**



**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండలంలో ఇద్దరు దళిత యువకుల జంట హత్యల కుటుంబాలను పలకరించి ఆ కుటుంబాలకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ అండగా ఉంటుందని తెలియజేశారు.

ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఇద్దరి యువకులు చనిపోతే కేసును చేదించడంలో పోలీసుల నిర్లక్ష్యం ఏమిటి? ముక్కు పచ్చలారని ఇద్దరు మాదిగ కులానికి చెందిన యువకులు మృతిచెందితే పాలకవర్గం గానీ ప్రతిపక్ష పార్టీ గాని ఆ కుటుంబాన్ని సందర్శించిన పాపన పోలేదు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సొంత మండలంలో ఇద్దరు దళిత యువకులు చనిపోతే ఎమ్మెల్యే కనీసం స్పందించడం లేదు. ఇద్దరు దళిత యువకులు చనిపోతే ఇరు పార్టీలు పట్టించుకోకుండా పోవడంలో ఆంతర్యం ఏమిటి యువకులు చనిపోయి 15 రోజులవుతున్న ఇంతవరకు న్యాయ నిర్ధాపన తేల్చాల్సిన పోలీసులు ఉన్నతాధికారుల అలసత్వంలో ఆంతర్యం ఏమిటి? రెండు రోజుల్లో యువకుల మృతిపై సమగ్ర సమాచారం తెలపకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల దళిత ప్రజాసంఘాలను కలుపుకొని ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జులు డి ఎస్ జయరాం బాలచంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కటుంబాలకు అండగా ఉంటాం

**మఠం టీడీటీ నేతలు**



**మైదుకూరు, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ఇటీవల తెలుగు గంగ కాలువలో పడి అనుమానస్పదంగా మృతి చెందిన గుండాపురం గ్రామానికి చెందిన (ఓబులేష్) కుటుంబాన్ని పరామర్శించిన బి. మఠం టీడీపీ మండల నాయకులు, ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలలో ఉండటం వలన రాలేక పోయారని, ఎమ్మెల్యే గారు ఇక్కడికి వచ్చిన వెంటనే బాదిత కుటుంబాలను పరామర్శించి మృతిచెందిన కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తారని భరోసా ఇచ్చారు, వీరి మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న నేపథ్యంలో దోషులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందేనని ఎమ్మెల్యే అన్నారన్నారు అలాగే బాధితులకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని ఇది పేదల ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వమని అన్నారు. మృతుడి కుంటుంబానికి సాయంగా యాబై వేల రూపాయల ఆర్థిక సాయంకుడా అందించారు. కార్యక్రమంలో బి. మఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కనాల మల్లికార్జున రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, సుధాకర్, గంగరాజు, గుజ్జు రామాంజనేయులు, సన్నపూరి శ్రీను, వీరయ్య, సూరి, పుటాల శివ యాదవ్, గుండాపురం టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## దేశ ప్రతిష్టను అవమానించిన యూత్ కాంగ్రెస్ హటావో

**బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీదేవి**

**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** కడప జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో దేశ ప్రతిష్టని అవమానించిన యూత్ కాంగ్రెస్ హటావ అని బిజెపి కార్యాలయం నుంచి అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహం వరకు కాంగ్రెస్ హటావో దేశ్ కా బచావో అంటూ నినాదాలు చేశారు. మంగళ వారం సందర్భంగా బిజెపి జిల్లా మోర్చా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని దేశ ప్రతిష్టను మంట కలిపిన యూత్ కాంగ్రెస్ సిగ్గు సిగ్గు అంటూ మండిపడ్డారు. అన్ని దేశాలు మన ప్రధానమంత్రి మోడీ పాలను అనుసరిస్తున్నారు. ఆయన చేసిన సేవలు మీకు గుర్తుకు రావడం లేదా ఆయన చేసిన అభివృద్ధి నీకు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే మీ పని అయిపోయిందని మీరు తట్టా బుట్టా సర్దుకొని ఢిల్లీ నుంచి ఇటలీకి పంపేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పిన ఇప్పటికీ మీ తీరు మారలేదంటూ తీవ్రంగా మండిపడ్డారు. మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మీకు మింగుడు పడితే ఇలాంటి రాధాంతాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు. దేశ రాజకీయాల్లో మహోన్నతమైన ముద్ర వేసిన మోడీ నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తారు. కాంగ్రెస్ హటావో దేశ్ క బచావో అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జెంగిటి వెంకటసుబ్బారెడ్డి, బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షులు రాజన్న, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారుతున్న లే అవుట్



**ఆత్మకూరు ( వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 24వ తేదీ** ప్రభుత్వ భూములు,తమ భూములు ఆక్రమించుకున్నారని ప్రతిరోజు ఫిర్యాదులే వాస్తవ పరిస్థితి పై సమగ్ర విచారణ చేపట్టమంటున్న ప్రజా సంఘాలు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని టిట్కో భవనాల సమీపంలో జాతీయ రహదారి పక్కన ఇటీవల కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఓ లేఅవుట్ వివాదాస్పదంగా మారింది. మూడు సర్వే 1907, 1909, 1910, లలో 16 ఎకరాలలో ఈ లేఅవుట్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తూ ఉండగా ఈ స్థలం పై ప్రతిరోజు వివాదాస్పదమైన చర్చ జరుగుతున్నాయి.. ఆత్మకూరులోని ఈ భూమి నెల్లూరులో రిజిస్ట్రేషన్ జరిగాయి. ఈ భూమిని తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని లేఅవుట్ వేస్తున్నామని వారు చెబుతుండగా ప్రభుత్వ స్థలాలను, తమ పట్టా భూములను ఆక్రమించుకున్నారని కొందరు తరచూ ఫిర్యాదు చేస్తున్నారు.. గతంలో టైలర్స్ మరియు బీడీ కార్మికులకు ఇచ్చిన స్థలం ఇది అని వీటిని ఆక్రమించుకుంటున్నారని నిన్న బాధితులు ఫిర్యాదు కూడా చేశారు. అసలు ఈ లేఔట్ లో ఉండే భూమి వాస్తవ పరిస్థితిని అధికారులు పూర్తి సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.. ఇక్కడ చేస్తున్న లేఅవుట్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని అనధికారికంగా ఈ లేఔట్ పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

# భక్తి వైభవం, వైదిక ఘనతలతో కుంభాభిషేకం

- మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక మహోత్సవం
- 12 ఏళ్లకోసారి జరిగే కుంభాభిషేకం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు
- దేశ విదేశాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని అంచనా
- ఎక్కడా ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా సౌకర్యాలు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ ఫిబ్రవరి 24 వుదయం న్యూస్ బ్యూరో :** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా కుంభాభిషేక హోత్సవం జరగనుందని.. ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు కుంభాభిషేకం మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

కుంభాభిషేక మహోత్సవం–2026 నిర్వహణపై ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో వీకే శీనా నాయక్ తదితరులతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. అంతకంటే ముందు ఆలయానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్,జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు లకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హాజరు**

ఎంపీ శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి చేతులమీదుగా కనకదుర్గమ్మ ప్రధాన ఆలయ శిఖర విమానగోపురానికి అభిమంత్రించిన అనేక పుష్కర మహా జీవనదులు, సముద్రోదకములతో కుంభాభిషేకం జరుగుతుందని వివరించారు. మహోత్సవానికి మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హాజరవుతారన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో వైదిక క్రతువులు జరుగుతాయని.. దేశ విదేశాల నుంచి లక్షలాది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు సమన్వయ శాఖల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**సామాన్య భక్తులకు పెద్దపీట: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

కుంభాభిషేకం హోత్సవాల సమయంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేయనున్నామని.. మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. టీమ్ ఎన్టీఆర్ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టి కృషితో ఆధ్యాత్మిక మహా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రమాణాలతో ఏర్పాట్లు చేస్తున్నామని.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

**భక్తుల భద్రతకు భరోసా: సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**

భక్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ పటిష్ట బందోబస్తుకు ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. ఏటా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోందని.. కుంభాభిషేక మహోత్సవానికి కూడా లక్షలాదిమంది భక్తుల హాజరవుతారని అంచనా వేస్తున్నామని.. ఇందుకు తగ్గట్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.



ఆలయ ప్రధాన అర్చకులు లింగంభొట్ల దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు షణ్ముక శాస్త్రి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాల గురించి వివరించారు. భారతదేశంలోని పుణ్య నదులు, తీర్థాలు, సప్త సముద్రాల జలాలను కలశాలలో ఉంచి, యాగశాలలో మంత్ర యుక్తంగా పూజించిన తర్వాత వైదికంగా చేసే అభిషేకమే కుంభాభిషేకమని వివరించారు. మార్చి 6న యాగశాలలో ఉదయం 8 గంటల నుండి యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహ వాచనం, దీక్షాధారణ, పంచగవ్య ప్రాశనం, అఖండ దీపారాధన, మధ్యాహ్నం 12 గంటలకు అంకురార్పణ. సాయంత్రం 4 గంటల నుండి అగ్నిప్రతిష్టాపన, మూలమంత్ర హవనములు, హారతి, రాత్రి 7 గంటలకు మంత్రపుష్పము ఉంటుందన్నారు. అదేవిధంగా ఏడో తేదీన యాగశాలలో ఉదయం 8 గంటల నుండి వివిధ పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన, పూజ, పీఠ పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు మూలమంత్ర హవనములు. సాయంత్రం 4 గంటల నుండి మూలమంత్రహవనములు, ప్రదోషకాల పీఠపూజలు, హారతి, రాత్రి 7 గంటలకు మంత్రపుష్పము ఉంటుందని వివరించారు.

8వ తేదీన యాగశాలలో ఉదయం 7 గంటల నుండి మంటప పూజలు, మూలమంత్ర హవనములు, ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి. ఉదయం 9:34 నిమిషములకు మేషలగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేకం జరుగుతుందని తెలిపారు. కుంభాభిషేకం అనంతరం రాజగోపురం ప్రాంగణంలో కళావేదికపై శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి అనుగ్రహ భాషణం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం పాలక మండలి సభ్యులు వెలగపూడి శంకర్ రావు, సుకాసి సరిత, పద్మావతి ఠాగూర్, అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి, సరోజని, మన్నె కళావతి, రమాదేవి, రాఘవరాజు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి లతో పాటు తదితరుల ుపాల్గొన్నారు.




## భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్
- అధికారులతో సమీక్ష సమావేశం

**తిరుపతి, ఫిబ్రవరి 24, వుదయంప్రతినిధి:** రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ –2, ఎల్ జి ఫేస్–1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నె కారిడార్పు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు,వైజాగ్ చెన్నె కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు,శ్రీ సిటీ ఫేస్ –2,ఎల్ జి ఫేస్–2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2,వానెల్లూరు,పాగలి,అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు,చెన్నె నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ –2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ –1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ –1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నె కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి – శ్రీకాళహస్తి, ఏర్పేడు – పూడి, గుమ్మడి పూండి–గూడూరు, గూడూరు–రేణిగుంట, తిరుపతి – కాట్పడి సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట–రేణిగుంట, రేణిగుంట–కడప రేణిగుంట నుండి చెన్నె రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.

ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా అరబ్బీ మదరసాకు సహాయం

**కృష్ణాజిల్లా ఫిబ్రవరి 24 వుదయం న్యూస్ బ్యూరో :** రంజాన్ సందర్భంగా దాతలు అరబ్బీ మదరసాకు సహాయం చేయటం ముదావహం అని టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ హఫీజుర్ రెహమాన్ (ఏసీ బాబు) అన్నారు. మంగళవారం చల్లపల్లిలోని అరబ్బీ మదరసాకు మచిలీపట్టణంకు చెందిన స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ హసీంబేగ్ చొరవతో స్టార్ విద్యాసంస్థల విద్యార్థుల సహకారంతో రూ.15వేలు విలువైన 150కిలోలు బియ్యం, ఇరవై కిలోలు కందిపప్పు, 15 లీటర్లు ఆయిల్ అందచేశారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా మదరసా విద్యార్థులకు దాతలు సహాయం చేయటం అభినందనీయం అన్నారు. దాతల సహాయం పట్ల మదరసా నిర్వాహకులు, ఖురాన్ గురువులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, ఏఎంసీ డైరెక్టర్ ఇబ్రహీం, మహమ్మద్ అమీర్ బేగ్ (అమీర్ జానీ) పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయుడిపై కుల వివక్షత

**నెల్లూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 24వ తేదీ** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా సెక్రెటరీపై అణిచివేతకు పాల్పడిన అగ్రకులాల అధికారులు. సీసీఏ కాంట్రాక్ట్ రూల్స్ దళిత ఉపాధ్యాయుడికి మాత్రమే వర్తిస్తుందా. తోటి ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా. రెండు వారాల్లో ఉద్యోగం ఇవ్వాలన్న గౌరవ హైకోర్టు ఆర్డర్ ను లెక్కచేయరా. యూనియన్ లీడర్ పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోవాలి. పోక్సో కేసులో జైలు శిక్షలు పొందిన అగ్రకులాల ఉపాధ్యాయులకు అదే స్కూల్లో ఉద్యోగం కల్పిస్తారా. అగ్రకులాల ఉపాధ్యాయులకు ఒక న్యాయం. దళిత ఉపాధ్యాయులకు మరొక న్యాయం. లేని పక్షములో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు.మార్చి రెండో తారీకు పిలుపు తప్పదు అని దళిత గిరిజన హక్కుల పరిరక్షణ జేఏసీ హెచ్చరించింది.

## తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్**




**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** కడప నగరంలోని ప్రకాష్ నగర్ లో తాగునీరు సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని మంగళవారం ప్రకాష్ నగర్ లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం పది రోజులుగా ఆరో ప్లాంట్ చెడిపోయి విద్యార్థులు త్రాగునీరు కి తీవ్ర ఇబ్బందులు పడుతూ మరియు స్నానానికి గాని, విద్యార్థులు బట్టలు ఉతుక్కోవడానికి చాలా అవస్థలు పడుతున్నారని ఈ విషయం పైన వార్డెన్ గారికి అనేకమార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా హాస్టల్లో 350 మంది విద్యార్థులు గాను ఈ నీటి సమస్యతో పాటు మెనూ కూడా సక్రమంగా పాటించట్లేదని ఇష్టం వచ్చినట్టుగా ఉండడం ఏమన్నా ప్రశ్నిస్తే విద్యార్థుల పైన మండిపడటం జరుగుతుందన్నారు . ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇలాంటి నీటి సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి, నీటి సౌరకర్యం కల్పించాలని, అలాగే మెనూ ప్రకారం పాటించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు అఖిలేష్, కార్తీక్, మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు సాగర్,విక్రమ్ చందన్,గిరి వర్దన్,మహేష్,హరిబాబు, సిద్దు,రాజేష్, ఓంకార్,రాజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్**

**విజయవాడ ఫిబ్రవరి 24 వుదయం న్యూస్ బ్యూరో:–** బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించడమే లక్ష్యంగా 'పి4' విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం ఉదయం 5వ డివిజన్ క్రీస్తురాజపురంకు చెందిన మేకల ఈస్టర్ బాబు కుమార్తె శశిరేఖకు కాలేజీ ఫీజు నిమిత్తం రూ.15 వేల సొంత నిధులను గద్దె క్రాంతి కుమార్ ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ప్రస్తుత బడ్జెట్ లో గత ప్రభుత్వాల కంటే ఎక్కువ కేటాయింపులు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'సూపర్ సిక్స్' పథకాలను క్రమబద్ధంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భావితరాలపైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి ప్రాథమిక పాఠశాలల వరకు విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ, చిన్నారులకు చక్కటి విద్యతో పాటు బలమైన పోషకాహారం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృఢంగా ఉండేలా మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. విద్యాభ్యాసం ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని గద్దె క్రాంతి కుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బచ్చలకూరి అజయ్, నందిపాటి దేవానంద్, రాచమళ్ళ ఆంజనేయులు, షేక్. షరీఫ్, బోరుగడ్డ వరప్రసాద్, తాంగిరాల యేసోబు, మాచర్ల ఆనంద్, రిమ్మనపూడి బ్రహ్మేశ్వరరావు, కొండేటి ఇజ్రాయేల్, కందిపల్లి ఆనంద్, వీరభద్రరావు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతోనే వైకల్యం.. సంకల్పమే ఆయుధం



**పొదలకూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 24వ తేదీ** సంకల్పం ముందు వైకల్యం తలవంచాల్సిందేనని నెల్లూరు జిల్లా పొదలకూరు కు చెందిన కంబాపు పెంచలయ్య. నిరూపించాడు. పుట్టుకతోనే 88 శాతం అంగవైకల్యం ఉన్నా, తన పట్టుదలతో జాతీయస్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టులో స్థానం సంపాదించాడు. విశాఖపట్నంలోని గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్ నగరంలో జరగనున్న 14వ జాతీయస్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటికే మీరట్ చేరుకున్నాడు. పోలియో కారణంగా చిన్నప్పుడే రెండు కాళ్లు పనిచేయకపోయినా..తల్లిదండ్రులు రామయ్య, అంకమ్మల ప్రోత్సాహంతో పెంచలయ్య విద్యను కొనసాగించాడు. ఎంఏ, బీఈడీ పూర్తి చేసి చదువులోనూ తన ప్రతిభ చాటుకున్నాడు.అయితే క్రీడలపై ఉన్న మక్కువ అతడిని కొత్త మార్గం వైపు నడిపించింది. దివ్యాంగులకు కూడా ఎన్నో క్రీడలు ఉన్నాయని తెలుసుకున్న తర్వాత క్రీడారంగంలో అడుగుపెట్టాడు. క్రీడలపై ఆసక్తి పెంచుకున్న పెంచలయ్య అనేక ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సాధనకు సరైన వసతులు లేకపోయినా కష్టపడి శిక్షణ తీసుకుంటూ తన ప్రతిభను మెరుగుపరుచుకున్నాడు. 2018 నుంచి క్రీడల్లో పాల్గొంటున్న పెంచలయ్య జిల్లా, రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరిచాడు.వీల్ చైర్ క్రికెట్,వీల్ చైర్ బాస్కెట్ బాల్, స్విమ్మింగ్,సిట్టింగ్ వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, డిస్కస్ త్రో,జావెలిన్ త్రో క్రీడల్లో పతకాలు, అవార్డులు సాధించి క్రీడారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పటివరకు వివిధ పోటీల్లో 6 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఆడాడు.మీరట్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పెంచలయ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని మండల ప్రజలు ఆశిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభకు సరైన అవకాశాలు కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ మెరిసే సామర్థ్యం ఉంటుందని తెలియజేశారు.

## ఆర్యన్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం

- వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
- వీవీఆర్. ఇన్ఫ్రా అధినేత వంశీ నాథ్ రెడ్డి



**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** రాజంపేట పట్టణం లోని బై పాస్ రోడ్ లో వైఎస్ఆర్సీపీ రాజంపేట పట్టణ యువజన అధ్యక్షుడు నరసింహా రెడ్డి ఆర్యన్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆఫీసు ను వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వివిఆర్ ఇంఫ్రాస్ట్ర అధినేత వంశీ నాథ రెడ్డి, కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, వైఎస్ఆర్సీపీ కడప నగర ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య, రాజంపేట, కోడూరు నియోజక వర్గ చెందిన నాయకులు, నాయకురాలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయం-అంతర్జాతీయం




## బాలికలకు ఉచితంగా హెచ్‌పివి వాక్సిన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (వుదయం) :** మహిళల్లో నివారించగల కాన్సర్లను తొలిగించే దిశగా కేందర ప్రభుత్వం త్వరలోనే దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమావైరస్ (హెచ్‌పివి) వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు అధికార వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ వాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారిస్తుంది. ప్రత్యేక టీకా కార్యక్రమంలో భాగంగా 14ఏళ్ల వయసు పైబడిన బాలికలకు ఉచితంగా అందించనున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా గార్డాసిల్ ఇంజెక్షన్ ను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ వ్యాక్సిన్ నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్‌లను నిరోధిస్తుంది. ఈ క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ టైప్ 16, 18 తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఒక డోసు వ్యాక్సిన్ అందించడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాలిక రక్షణ లభిస్తుందని దేశీయంగా, అంతర్జాతీయంగా జరిపిన శాస్త్రీయ పరిశోధనల్లో తేలింది. జాతీయ కార్యక్రమంలో భాగంగా దీన్ని స్వచ్ఛందంగా, ఉచితంగా అందివ్వనున్నారు.

15ఏళ్ల లోపు బాలికల కోసం ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 టీకాను రెండు డోసుల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో డోసు ధర. 3,927. అదే 15 ఏళ్ల వయసు పైబడిన బాలికలు మాత్రం మూడు డోసుల్లో తీసుకోవాలి. ఈవ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులను పంపిణీ చేశారు. దీనితో అనేక దేశాల్లో క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్లు అంచనా. 160 దేశాల్లో ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా, వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులో అందిస్తున్నాయి.

## కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్, 7గురి మృతి



**రాంచి, ఫిబ్రవరి 24 (వుదయం):** జార్ఖండ్‌లోని చత్రా జిల్లాలో రాంచీ నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ అంబులెన్స్ కూలిపోయిన ఘటనలో 41 ఏళ్ల ఒళ్లు కాలి గాయపడిన సంజయ్ కుమార్ సహా ఏడుగురు మరణించారు. గత సోమవారం చంద్వాలో ఉన్న ఒక చిన్న హోటల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో లాతేహార్‌కు చెందిన సంజయ్ ఒళ్లు కాలి తీవ్రంగా గాయపడ్డారు. ఆ కుటుంబానికి ఏకైక జీవనాధారమైన అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడి పరిస్థితి తీవ్రం కావడం, స్థానిక చికిత్స ప్రత్యామ్నాయాలు తగినంతగా లేకపోవడంతో అతడి ప్రత్యేక సంరక్షణ కోసం ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు.

**కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్...**

అతడిని తరలించేందుకు, ఆసుపత్రి ఖర్చుల కోసం కుటుంబరూ. 8 లక్షలు అప్పు చేసి, అదనంగా తమ స్నేహితులు, శ్రేయోభిలాషుల నుంచి రునం తీసుకున్నారు. సంజయ్ సోదరుడు అజయ్ ప్రకారం, ప్రైవేటు చికిత్స, ఎయిర్ అంబులెన్స్ సేవల ఖర్చు కోసం తమ భూమిని, ఇతర ఆస్తులను అమ్మేయాలని భావించినట్టు తెలిపారు. సోమవారంనాడు సంజయ్ ఢిల్లీకి చెందిన చార్టర్ కంపెనీ రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్ విమానం బీచ్‌క్రాఫ్ట్ సి90 ఎక్కారు. ఆయనతో పాటు భార్య అర్చనాదేవి, బంధువు ధ్రువ కుమార్ కూడా ఉన్నారు. విమానంలో పైలెట్ అయిన కెప్టెన్ వివేక్ వికాస్ భగత్, కోపైలెట్ కెప్టెన్ సవరాజ్‌దీప్ సింగ్, డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా, పారామెడిక్ సచీన్ కుమార్ మిశ్రా ఉన్నారు.

రాంచీ నుంచి బయలుదేరిన విమానం చాత్రా జిల్లాలో కూలిపోయింది. విమానంలో ఉన్న ఏడుగురు వ్యక్తులు మరణించారు. ఈ ఘటన కేవలం కుటుంబాన్నే కాదు, స్థానిక సమాజాన్ని కూడా షాక్‌లోకి పంపింది. అధికారులు విమానం కూలిపోవడానికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ విమాన పతనానికి దారి తీసిన పరిస్థితులపై దర్యాప్తు సాగుతోంది.

## లొంగిపోతే ముప్పు ఉండదు

- మావోయిస్టులకు ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ హామీ
- ఆలస్యం కాకుండా చూసుకోండి
- ప్రభుత్వానికి లేఖరాసిన బలంగిర్-బర్‌గఢ్ -మహాసముంద్ డివిజన్ (బీబీఎం) దళం



**నేషనల్ డెస్క్ :** అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ హామీ ఇచ్చారు. లొంగిపోయే మావోయిస్టుల భద్రత విషయంలో ఎలాంటి ముప్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. సేఫ్ సరెండర్ కోరుతూ బలంగిర్-బర్‌గఢ్-మహాసముంద్ డివిజన్ (బీబీఎం)కు చెందిన మావోయిస్టులు రాసిన లేఖపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా అక్కడి మీడియాతో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్-ఒడిశా బోర్డర్‌లో యాక్టివ్‌గా ఉండే బీబీఎం డివిజన్‌కు చెందిన 15 మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నారంటూ మావోయిస్టు పార్టీ పశ్చిమ సబ్ జోనల్ సెక్రెటరీ వికాస్ పేరిట ఛత్తీస్ గఢ్ ప్రభుత్వానికి లేఖ అందిందని చెప్పారు. అయితే లొంగిపోయిన తమ భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదంటూ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ రేడియోలో సందేశం ఇవ్వాలని ఈ లేఖలో కోరారని వివరించారు. రేడియో సందేశం బ్రాడ్‌కాస్ట్ అయిన తర్వాత వచ్చే నెల 2, లేదా 3న సభ్యులు రహస్య స్థావరాల నుంచి బయటకొచ్చి లొంగిపోతారని ఈ లేఖలో పేర్కొన్నారు. దీంతో ఈ లేఖపై స్పందించిన విజయ్ శర్మ మీరు రాసిన లేఖ మాకు అందిందని ధృవీకరించారు. అయితే లొంగిపోవడం మీ మీదే ఆధారపడి ఉంటుందన్న ఆయన.. అందుకే ప్రత్యేకంగా వికాస్ ను కోరుతున్నానని చెప్పారు. లేఖలో పేర్కొన్నట్లు డీబీసీ ముగ్గురు సభ్యులు, ఏరియా కమిటీకి చెందిన ఐదుగురు సభ్యులు, పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు మొత్తం పద్నాలుగు మంది బస్తర్‌కు చెందినవారు, ఒకరు తెలంగాణకు చెందినవారు అందరూ లొంగిపోవాలని విజయ్ శర్మ సూచించారు. మావోయిస్టుల్లో బస్తర్ వారైనా, తెలంగాణ వారైనా ఇద్దరూ తమ దృష్టిలో సమానమే అని చెప్పారు. తప్పకుండా అజ్ఞాతం వీడి బయటకు వచ్చేయాలన్న ఆయన మావోయిస్టులు చేతిలో ఉన్న ఆయుధాలు ఏవైనా ఉంటే వాటిని కూడా తీసుకురావాలని సూచించారు. ఇంకా ఎక్కడైనా డంప్ చేసిన ఆయుధాలు ఉంటే వాటి గురించి సమాచారం ఇస్తే వాటిని కూడా క్లియర్ చేసుకుంటామని వెల్లడించారు. మార్చి 2, 3 తేదీలకు మించి ఆలస్యం కాకుండా చూసుకోవాలని సూచించారు.

## ఇకపై ఆ రాష్ట్రం కేరళ కాదు కేరళం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (వుదయం):** కేరళను కేరళగా పేరు మార్చే ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది, ఇది రాష్ట్ర అధికారిక పేరును దాని మలయాళ వాడుకతో సమలేఖనం చేస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఫిబ్రవరి 24న కేరళ రాష్ట్రం పేరును కేరళగా మార్చే ప్రతిపాదనను ఆమోదించింది. ఈ నిర్ణయం కేరళలోని చాలా మంది అధికారిక పేరును వారి మాతృభాష మలయాళంలో ఎలా ఉచ్చరిస్తారో దానికి అనుగుణంగా ఉంటుంది. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత, భారత రాష్ట్రపతి కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026 అనే బిల్లును కేరళ శాసనసభకు పంపుతారు.

ఈ మార్పుపై అసెంబ్లీ తన అభిప్రాయాలను పంచుకుంటుంది. ఆ అభిప్రాయాలు తిరిగి తమకు వచ్చిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం తదుపరి అడుగు వేస్తుంది. పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి సిఫార్సును పొందుతుంది. ఈ ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 3లోని నియమాలను అనుసరిస్తుంది.

దక్షిణ భారతదేశంలోని సుందరమైన రాష్ట్రం తన చారిత్రక గుర్తింపును తిరిగి పొందింది. ఈ ప్రాంత ప్రామాణికమైన, వలసరాజ్య పూర్వ హోదాను పునరుద్ధరించాలన్న వాదనతో కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం నుంచి వచ్చింది. ఈ కీలక భాషా, సాంస్కృతిక మార్పుకు రాష్ట్ర అసెంబ్లీ పునాది వేసింది. కేరళ లోతైన చారిత్రిక, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడానికి ఈ మార్పు ఒక కీలక అడుగు అని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తోంది. ప్రస్తుత పేరు కేరళ అన్నది వలసరాజ్య కాలం నాటి మార్పు. సంప్రదాయ కేరళం అన్న పేరును బ్రిటిష్ పాలకులు తమ సౌకర్యం కోసం మార్చడంతో ఏర్పడింది.

గత ఏడాది ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ ప్రతిపాదనను కేరళ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ బహిరంగంగా సమర్ధించడంతో ఈ శాసనసభాపరమైన యత్నానికి ద్వైపాక్షిక మద్దతు లభించింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు రాసిన లేఖలో చంద్రశేఖర్ తన పార్టీ మద్దతును వ్యక్తం చేశారు. అనంతరం, ముఖ్యమంత్రి ప్రశంసాపూర్వక ప్రతిస్పందనను సోషల్ మీడియాపై పంచుకున్నారు.

ప్రతిపాదిత పేరు మార్పుకు లోతైన ప్రతీకాత్మకతను చంద్రశేఖర్ నొక్కిచెప్పారు, 'కేరళం' రాష్ట్ర గొప్ప చరిత్ర, దాని ప్రత్యేక భాష ప్రాథమిక మూలాలను వాస్తవంగా ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. కేరళం సంప్రదాయాలు, సంస్కృతి, విశ్వాసాన్ని కాపాడటానికి బిజెపి సహా ఎన్డీఏ స్థిరమైన నిబద్ధతను ఆయన నొక్కిచెప్పారు. మాకు అభివృద్ధి చెందిన కేరళం, సురక్షితమైన కేరళం, విశ్వాస రక్షణ అన్నవి కేవలం నినాదాలు కావు. అవి మా మిషన్ అని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రానికి, దాని ప్రజలకు ప్రయోజనకరమైన ఏ ప్రయత్నానికైనా తన మద్దతును ఆయన ధృవీకరించారు.

చంద్రశేఖర్‌కు ఇచ్చిన జవాబులో ముఖ్యమంత్రి విజయన్ దాని చారిత్రిక నేపథ్యాన్ని పునరుద్ఘాటిస్తూ, రాష్ట్రం అసలు పేరు కేరళం అని ఉద్ఘాటించారు. ప్రతిపాదిత పేరు మార్పు బ్రిటిష్ కాలం నాటి మార్పులను సరిదిద్దడమేనని, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ఇది పూర్తిగా అనుగుణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. 'కేరళం' భాష, సంస్కృతిని రక్షించడానికి, బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇచ్చినందుకు చంద్రశేఖర్‌కు విజయన్ కృతజ్ఞతలు తెలిపారు. వారు చేసిన మార్పులను సరిదిద్దుతున్నాం,అసలు పేరును పునరుద్ధరిస్తున్నాం. ఇది రాష్ట్ర సంస్కృతికి అనుగుణంగా ఉంది అని విజయన్ లేఖలో పేర్కొన్నారు. పేరు మార్పు అధికారికంగా మారాలంటే, కేరళ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం కేంద్ర ప్రభుత్వం నుండి అధికారిక ఆమోదం పొందాలి.

## కుప్పకూలిన పవన్‌హంస్ హెలికాప్టర్

### అందరూ సురక్షితం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (వుదయం):** సుమారు ఏడుగురు వ్యక్తులను మోసుకొని మిడిల్ అండమాన్ ద్వీపానికి వెడుతున్న పవన్ హంస్ హెలికాప్టర్ మంగళవారం సముద్రంలో కుప్పకూలిన విషయం తెలిసిందే. అండమాన్, నికోబార్ ద్వీపాలలోని శ్రీవిజయపురం (పోర్ట్ బ్లెయిర్) నుంచి రంగత్ , అక్కడ నుంచి మాయా బందర్ వెడుతున్న విటి పిహెచ్‌వై అన్న రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన పిహెచ్‌ఎల్ డాఫిన్ ఎన్ 3 హెలికాప్టర్ గాలిలో ప్రయాణిస్తున్నప్పుడు ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు సిబ్బంది, ఐదుగురు ప్రయాణీకులు సహా ఏడుగురూ సురక్షితంగా ఉన్నారు. హెలికాప్టర్ కూలిన తర్వాత వారిని కాపాడారు.

**హెలికాప్టర్ ఎలా కుప్ప కూలింది?**

ఈ ఘటన మంగళవారం నాడు ఉదయం రంగత్ నుంచి మాయాబందర్ వెళ్లేందుకు బయలుదేరిందని పవన్ హంస్ ఒక ప్రకటనలో పేర్కొంది. పవన్ హన్స్ లిమిటెడ్ నోయిడాకు చెందిన ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. హెలికాప్టర్ రంగత్ హెలిపాడ్‌పై దిగి, మరొక ఐదు నిమిషాల తర్వాత రంగత్ నుంచి మాయబందర్‌కు బయలుదేరిందని ఆ ప్రకటన తెలిపింది. అయితే, హెలికాప్టర్ వెంటనే సమస్యను ఎదుర్కొని, తన గమ్యం దగ్గర గల నిస్సార జలాలలో కుప్పకూలింది. మిడిల్ అండమాన్ ద్వీపంలోని మాయబందర్‌లో ఒక హెలిపాడ్ ఉంది. కాగా, హెలికాప్టర్ మాయాబందర్ హెలిపాడ్‌కు 300 మీటర్ల దగ్గరలో కూలిందని ఆ ప్రకటన తెలిపింది. కాగా, ఏదో సాంకేతిక సమస్య ఏర్పడటం వల్లే ఘటన జరిగిందని తొలి దర్యాప్తులో తేలిందని పౌర విమానయాన సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

**ప్రయాణీకులు, సిబ్బంది సురక్షితం..**

హెలికాప్టర్‌లో ఐదుగురు ప్రయాణీకులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారని, వారందరిని కాపాడినట్టు పవన్‌హంస్ తెలిపింది. "పైలట్ సహా మొత్తం ఏడుగురు విమానంలో ఉన్నారు. అందరూ సురక్షితంగా ఉన్నారు, ఇంకా పైలట్ స్టేట్‌మెంట్ తీసుకోలేదు. గాయపడిన వారందరూ మాయాబందర్‌లోని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిని విజయ పురం తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నాము" అని పౌర విమాన యాన డైరెక్టర్ నితేష్ రావత్ తెలిపారు.

### నకిలీ ఐఎస్ఐ మార్క్‌తో

## విద్యుత్ కేబుళ్ల తయారీ - అధికారుల దాడి!

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (వుదయం):** నకిలీ ఐఎస్ఐ మార్కుతో విద్యుత్ వైర్లు, కేబుళ్లు తయారు చేస్తున్న ఓ పరిశ్రమలో భారతీయ ప్రమాణాల బ్యూరో (బిఐఎస్), హైదరాబాద్ శాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఉన్న ఓ పరిశ్రమలో కొన్నేళ్లుగా బీఐఎస్ అనుమతి లేకుండా కేబుళ్లను తయారీ చేయడంతో పాటు నకిలీ ఐఎస్ఐ ముద్రలు, లైసెన్సు నెంబర్లతో ఉత్పత్తులు సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో అధికారులు దాడులు నిర్వహించారు. బీఐఎస్ డైరెక్టర్, శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో.. డైరెక్టర్ తన్నీరు రాకేశ్ నేతృత్వంలోని అధికారుల బృందం చేసిన ఈ తనిఖీల్లో వివిధ బ్రాండ్లకు చెందిన 200కుపైగా పీవీసీ ఇన్సులేటెడ్ విద్యుత్ వైర్లు, కేబుళ్లు నకిలీ ఐఎస్ఐ మార్క్‌తో నిల్వ ఉంచి విక్రయానికి సిద్ధం చేసినట్లు గుర్తించారు. గృహ వినియోగానికి సంబంధించిన విద్యుత్ ఉత్పత్తులన్నీ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ల (క్యూసిఒ) పరిధి లోకి వస్తాయి. వీటన్నింటికీ బీఐఎస్ అనుమతి, ఐఎస్ఐ మార్కు తప్పనిసరి. అయితే, సంబంధిత పరిశ్రమ నిర్వాహకులు బీఐఎస్ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే నకిలీ ఐఎస్ఐ మార్కు, లైసెన్సు నెంబరును వినియోగించి బీఐఎస్ చట్టం-2016లోని సెక్షన్ 17ను ఉల్లంఘించినట్లు అధికారులు పేర్కొన్నారు. నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న డబ్బాలతో పాటు, రూ.5లక్షల విలువైన కేబుళ్లనూ జప్తు చేసినట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ల పరిధిలోకి వచ్చే ఉత్పత్తులను బీఐఎస్ ధృవీకరణ లేకుండా తయారు చేయడం, దిగుమతి చేసుకోవడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం నిషేధం. ఇందులో తొలి ఉల్లంఘనకు రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా కనీసం రూ.2 లక్షల జరిమానా, తదుపరి ఉల్లంఘనలకు కనీసం రూ.5 లక్షల జరిమానా లేదా వస్తువుల విలువకు పది రెట్ల వరకూ జరిమానా విధించే అవకాశం ఉందని, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ, వినియోగదారుల అప్రమత్తతోనే నకిలీని అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. వస్తువులు కొనేముందు ఐఎస్ఐ ముద్ర నిజమైనదో కాదో బీఐఎస్ కేర్ యాప్ ద్వారా పరిశీలించాలని కోరారు. ఒకవేళ ఐఎస్ఐ ముద్ర నకిలీదని తేలినా, నాణ్యత సరిగా లేకపోయినా అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. బంగారు ఆభరణాల శుద్ధతనూ, హాల్‌మార్కింగ్ వివరాలతో పాటు ఎలక్ట్రానిక్ ఉపకరణాల నాణ్యత వివరాలనూ ఈ యాప్ ద్వారా సరి చూసుకోవచ్చన్నారు. తయారీదారులు బీఐఎస్ ధ్రువీకరణ లేకుండా ఉత్పత్తులు తయారు చేసినా, దిగుమతి చేసుకున్నా, విక్రయించినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.



## ఇజ్రాయిలీ స్కైస్టింగ్ క్షిపణి ఒప్పందం
### భారత్ వైమానిక శక్తిని పెంచుతుందా?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (వుదయం):** ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 25న ఇజ్రాయెల్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా జరుగనున్న చర్చల్లో ప్రధాన అంశం రక్షణలో సహకారం. కాగా, మోడీ పర్యటనకు ముందే, వాయు శక్తిని బలోపేతం చేయగల కొత్త ఇజ్రాయెల్ 250 కిలోమీటర్ల-శ్రేణి బివిఆర్ (బియాండ్ విజువల్ రేంజ్) ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి, 'స్కై స్టింగ్' ముఖ్యమైనదిగా మారింది.

పొరుగున ఉన్న చైనా తన వైమానిక శక్తిని విస్తరించడానికి నిరంతరం ప్రయత్నిస్తుండటంతో, భారత దళం బియాండ్ విజువల్ రేంజ్ సామర్థ్యాల ఆవలకు వెళ్లడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, చైనా సహాయంతో, పాకిస్తాన్ కూడా తన పరిధిని విస్తరిస్తోంది. ఇజ్రాయెల్ స్కై స్టింగ్ క్షిపణి ఒప్పందాన్ని రెండు వైపులా ఆమోదించినట్లయితే, అది భారతదేశ దీర్ఘ-శ్రేణి వైమానిక ఆధిపత్యాన్ని పెంచుతుంది. స్కై స్టింగ్ క్షిపణి భారతదేశంలో తేజస్ ఎంకె 1ఎ ఫైటర్ జెట్ల ద్వారా అరంగేట్రం చేసే అవకాశం ఉంది, ఎందుకంటే ఇజ్రాయెల్ క్షిపణిని హెచ్ఎఎల్ తయారు చేస్తున్న తేజస్‌లో అమర్చనున్నట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. అదనంగా, ఐఎఫ్ 180తేజస్ ఎంకె 1ఎ లను ఆర్డర్ చేసింది. ఈ విమానాలు ఎఐఫ్ కోసం మధ్యస్థ-శ్రేణి పోరాట దళానికి వెన్నెముక.

ఇజ్రాయెల్ ఇఎల్ఎం-2052 ఎఇఎస్ ఎ రాడార్‌తో కూడిన తేజస్ ఎంకె 1ఎ మీడియం-రేంజ్ కంబాట్ ఫోర్స్‌ను దీర్ఘశ్రేణి గుర్తింపు , బహుళ లక్ష్య శక్తిగా మారుస్తుంది. రెండూ ఒకే పర్యావరణ వ్యవస్థకు చెందినవి కాబట్టి, ఏకీకరణ చాలా సులభం కావచ్చు. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఒప్పందం పూర్తయితే, తక్షణ సేకరణ ప్రారంభిస్తారు. ఆ తర్వాత, మేక్ ఇన్ ఇండియాతో ఈ చర్యను సమలేఖనం చేయడానికి ఉమ్మడి ఉత్పత్తి ఎంపికకు అవకాశం ఉంటుంది.

వైమానిక దళ ఒప్పందం కూడా అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది, క్షిపణిని ఎంత త్వరగా ఇన్‌స్టాల్ చేయడానికి అందుబాటులో ఉంచవచ్చు. రెండవది, ఇజ్రాయెల్ ఎస్‌కెవై స్టింగ్ పనితీరు పెట్టిన భారీ పెట్టుబడికి అనుగుణంగా ఉందా. అంతిమంగా, తేజస్ ఫైటర్ జెట్ ఒప్పందంతో సమతుల్యం అవుతుందా? అన్నీ సమలేఖనం అయితే, భారతదేశం క్షిపణిని కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తుంది. తేజస్ ఎంకెఎ1 లో స్వదేశీ క్షిపణులను అనుసంధానించే ప్రక్రియ ఇప్పటికే సాంకేతిక సవాళ్లను ఎదుర్కొంది. అటువంటి పరిస్థితిలో, ఒకే సాంకేతిక పర్యావరణ వ్యవస్థ నుండి రాడార్, క్షిపణిని కలిగి ఉండటం ప్రారంభ దశను సులభతరం చేస్తుంది.

## హద్దులు దాటకుండా ఎంతైనా నిరసన తెలపండి

### విద్యార్థులకు ఇరాన్ ప్రభుత్వం సూచన

**వుదయం డెస్క్, ఫిబ్రవరి 24 :** ఈ వారం క్యాంపస్‌లలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు తిరిగి ప్రారంభమైన తర్వాత, విశ్వవిద్యాలయ విద్యార్థులకు నిరసన తెలిపే హక్కుఉందని, అయితే దాటకూడని రేఖలను అర్థం చేసుకుని గౌరవించాలని ఇరాన్ ప్రభుత్వం పేర్కొంది. జనవరిలో దేశవ్యాప్తంగా జరిగిన అశాంతిని పోలిన పరిస్థితి విద్యార్థులు తిరిగి రగిలించడంతో ఈ అధికారిక ప్రతిస్పందన వచ్చింది. జనవరిలో జరిగిన భారీ ర్యాలీలు ఘోరమైన అణచివేతకు గురయ్యాయి. టెహ్రాన్ హెచ్చరిక భావ వ్యక్తీకరణను అనుమతించడం, తమకు ఆమోదయోగ్యం కాదని భావించే దానిపై నిఘా చర్యల మధ్య సున్నితమైన సమతుల్యతను కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నట్లు పట్టి చూపుతోంది.

**నిరసన తెలిపే హక్కుంది, కానీ హద్దుల్లోనే..**

ఇటీవలి సంఘటనల వల్ల విద్యార్థుల హృదయాలు గాయపడి ఉన్నయని, వారి కోపం అర్థం చేసుకోదగినదే అయినప్పటికీ, కొన్ని పరిమితులను దాటకూడదని ప్రభుత్వ ప్రతినిధి ఫతేమెహ్ మొహజెరానీ మంగళవారం అభిప్రాయపడ్డారు. జాతీయ జెండా, ఇతర పవిత్ర చిహ్నాలను ఎర్ర రైతులకు ఉదాహరణలుగా ఆమె ప్రత్యేకంగా ఉదహరించారు. ఆ హద్దులను ఉల్లంఘించకుండా ప్రదర్శనకారులు తమ ఫిర్యాదులను తెలియజేయాలని కోరారు. నిరసనల సమయంలో విద్యార్థులు ఇరానియన్ జెండాను తగలబెట్టడాన్ని అనేక వీడియోలు చూపాయి. ఇది క్యాంపస్‌లలోని ఉద్రిక్తతలను నొక్కి చెబుతుంది.

**తిరిగి విద్యార్థుల అశాంతి..**


కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంతో విద్యార్థుల సమావేశాలు ప్రారంభమయ్యాయి. అనేక విశ్వవిద్యాలయాల విద్యార్థులు గత నెలలో జరిగిన విస్తృత దేశవ్యాప్త నిరసనల నుండి నినాదాలను తిరిగి పునరుజ్జీవితం చేయడానికి వీధుల్లోకి రావడంతో అశాంతి మళ్లీ ప్రారంభం అవుతోంది. డిసెంబర్‌లో చెలరేగి జనవరి ప్రారంభంలో గరిష్ట స్థాయికి చేరుకున్న ఆ నిరసనలు ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రేరేపితమైనవి. కానీ అవి చాలా త్వరగా ఇరాన్ మతాధికారుల నాయకత్వానికి విస్తృత సవాలుగా మారాయి. టెహ్రాన్ నుంచి వచ్చిన ఫుటేజ్ షరీఫ్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ, అమీర్ కబీర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రముఖ విద్యా సంస్థలలో ప్రదర్శనలను చూపుతోంది. అక్కడ నిరసనకారులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ భద్రతా సిబ్బందితో తలపడ్డారు. ఇరానియన్ సమాజంలోని లోతైన విభజనలను ప్రతిబింబిస్తూ, కొన్ని క్యాంపస్‌లలో ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక సమూహాలు ఘర్షణ పడ్డాయని స్థానిక మీడియా, విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.


**ప్రభుత్వ వైఖరి, తదుపరి చర్యలు..**

నిరసనలు కొనసాగడానికి అధికారులు అనుమతించినప్పటికీ, కఠినమైన స్పందనను ప్రేరేపించకుండా ఎర్ర లైన్లను గౌరవిస్తూ వ్యతిరేకత ఎంత దూరం వెళ్లగలదో చూడాలి. ఈ అశాంతికి కారణాలను దర్యాప్తు చేసేందుకు అధికారులు నిజనిర్ధారణ కమిటీని నియమించారు.

## 2026లో సముద్రంపై ఆధిపత్యం వహిస్తాం

### భారత్‌పై 26/11 తరహా దాడి చేస్తాం - పహల్‌గామ్ దాడివ్యూహకర్త సైఫుల్లా కసూరి





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (వుదయం):** 2008 ముంబై దాడుల భయానక పరిస్థితులను ప్రతిబింబించేలా, భారతదేశంలో మరోసారి సముద్ర మార్గాన్ని ఉపయోగించి 26/11 లాంటి దాడిని ప్రారంభించనున్నట్లు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా బెదిరించిందని ఒక ప్రముఖ వార్తా ఛానెల్ వెల్లడించింది. ఇటీవలే వెలుగులోకి వచ్చిన ఒక వీడియోలో లష్కర్-ఎ-తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరి పాకిస్తాన్ సైనిక అధిపత్యాన్ని పొగుడుతూ, పరోక్షంగా భారత్‌కు బెదిరింపులు జారీ చేశారు. కాగా, ఈ వీడియోను ప్రచారంగా, తీవ్రమైన హెచ్చరికకు సంకేతంగా భావిస్తున్నాయని, 2008 ముంబై దాడుల సమయంలో ఉపయోగించిన సముద్ర మార్గాన్ని పాకిస్తాన్ మద్దతుగల ఉగ్రవాద సంస్థలు మరోసారి ఉపయోగించుకునేందుకు ప్రయత్నించవచ్చని భారత నిఘా సంస్థలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. పాకిస్తాన్ 2025లో ఆకాశంలో ఆధిపత్యం వహించిందని, 2026లో సముద్రంపై ఆధిపత్యం వహిస్తుందని, భూమి, ఆకాశం లేదా సముద్రంలో ఎక్కడా శత్రువుకు చోటు లభించదని సైఫుల్లా కసూరీ వీడియోలో పేర్కొనడం వినిపించింది.

లష్కరే తోయిబా (ఎల్ఇటి) డిప్యూటీ చీఫ్ ఈ ఆధిక్యత దైవికంగా మంజూరు అయిందని పేర్కొంటూ, పాకిస్తాన్ త్వరలో అన్ని కీలక వ్యూహాత్మక రంగాలపై నియంత్రణను సాధిస్తుందని ప్రకటించాడు. 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి సైఫుల్లా కసూరి కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దుర్ఘటనకు భారత సైన్యం నుండి బలమైన ప్రతిస్పందన వచ్చింది. మే 2025లో, భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది, పాకిస్తాన్‌లో, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ, కాశ్మీర్‌లో పనిచేస్తున్న లష్కరే తోయిబా, దాని అనుబంధ సంస్థలతో ముడిపడి ఉన్న ఉగ్రవాద శిబిరాలు, మౌలిక సదుపాయాలపై దాడులు చేసింది.

**సైఫుల్లా కసూరి ఎవరు?**

పాకిస్తానీ జాతీయుడైన సైఫుల్లా కసూరీ ఎల్ఇటి నిచ్చెనలో సీనియర్. అతడు అనేక సీమాంతర ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యూహాలను రచించడం ద్వారా సంస్థలో ఎదిగాడని తెలుస్తోంది. భారత నిఘా వర్గాలకు అలియాస్ ఖలీద్‌గా తెలిసిన కసూరి ఎల్ఇటీలో విశ్వసనీయ ఫీల్డ్ కమాండర్‌లలో ఒకరు.

## మోడీ దేశాన్ని అమ్మేశారు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాత రికార్డు



**భోపాల్, ఫిబ్రవరి 24 (వుదయం):** అమెరికా సుప్రీం కోర్టు సుంకాలను నిర్వీర్యం చేస్తూ తీర్పు నేపథ్యంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోమని ప్రధాని మోడీకి సవాలు చేస్తున్నాను అంటూ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వాణిజ్య ఒప్పందంపై తన పాత పాటనే వినిపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. తన కేబినెట్ మంత్రి హర్దీప్ పురీని, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ప్రయోజనాల కోసమే ప్రధాని ఈ వాణిజ్య ఒప్పందానికి అంగీకరించారని ఆయన అన్నారు. అందుకే, మీరు చెప్పిందానికి నేను అంగీకరిస్తున్నా అంటూ దేశాన్ని అమ్మివేశారని రాహుల్ విమర్శించారు. ఆయన రాజీ పడ్డారు అంటూ ఆరోపణలు చేశారు.

తాను పార్లమెంటులో మాజీ సైన్యాధ్యక్షుడు నరావణె పుస్తకాన్ని ప్రస్తావించిన రోజే మోడీ యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ కు ఒప్పందాన్ని ఖరారు చేయవలసిందిగా ఫోన్ చేశారంటూ ఆరోపించారు. వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణే గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించకుండా మోడీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో ఒప్పందానికి సిద్ధంగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోడీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది అని రాహుల్ అన్నారు.

అత్యధిక జనాభా కలిగిన దేశం భారత్. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు అని మోడీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.




"ఇయులో చేరడానికి స్పష్టమైన తేదీని పొందడం మాకు ముఖ్యం, అలాంటి హామీ లేకపోతే, (రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్) మిమ్మల్ని విభజించడం ద్వారా, యూరప్‌ను విభజించడం ద్వారా దశాబ్దాల పాటు ఉక్రెయిన్‌ను నిరోధించడానికి ఒక మార్గాన్ని కనుగొంటారు. నాలుగేళ్ల కిందట ఫిబ్రవరిలో ప్రారంభమైన యుద్ధాన్ని పరికిస్తే, మేం స్వాతంత్ర్యాన్ని కాపాడుకున్నాం, దేశ హోదాను కోల్పోలేదు. పుతిన్ తన లక్ష్యాలను సాధించలేదు. అతడు యుద్ధంలో గెలవలేదు."

- వ్లోడమిర్ జెలెన్స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు

## వే'మన'పద్యం

కోపమునను ఘనత కొంచమైపోవును
కోపమునను మిగుల గోడు గలుగు
గోపమడచెనేని గోర్కెలు నీడేరు
విశ్వదాభిరామ! వినురవేమ



# మళ్ళీ రష్యా చమురు కొనుగోలు?

ఆ యాచిత వరాలు ఎప్పుడైనా ఏ రంగలోనైనా సిద్ధించవచ్చు. ఒక పెద్ద పరిణామానికి పర్యవసానాలుగా సంక్రమించే ఈ ప్రయోజనాలను ఉపయోగించుకోగలిగితే మేలు కలుగుతుంది. ట్రంప్ కక్ష పూరిత టారిఫ్లను ఊహించని రీతిలో అమెరికా సుప్రీం కోర్టు రద్దు చేసిన తర్వాత తాత్కాలికంగానైనా ఆయన బుల్బు మసకబారి పోయింది. అమెరికాతో వాణిజ్యంలో కొత్త పుంతలు అన్వేషించే అవకాశం వివిధ దేశాలకు కలిగింది. ఇండియా దీనిని ఎలా ఉపయోగించుకుంటుందో వేచి చూడాలి. అమెరికాతో నూతన వాణిజ్య ఒప్పందం చర్చలు మధ్యలోనే ఆగిపోయాయి. ఫలితంగా అక్కడినుంచి ఎటువంటి సుంకాలు లేకుండా దేశంలోకి దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తుల పోటీ నుంచి తాత్కాలికంగానైనా భారత రైతులకు ఉపశమనం కలుగుతుంది. ట్రంప్ అమెరికా పార్లమెంట్ కు బయట విధించిన సుంకాలలో రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకారంగా విధించిన టారిఫ్ లు గణనీయంగా ఉన్నాయి. భారత దేశంపై ఇవి 25 శాతంగా ఉండేవి . మొత్తం 50 శాతం దిగుమతి సుంకాలను భారతీయ సరకులపై ట్రంప్ విధించాడు. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులను భారత్ మానుకున్న తర్వాత ఈ నెల 7 న వీటిని రద్దు చేసి కేవలం 18 శాతం సుంకంతో సరిపెట్టాడు. తాను లొంగ దీసుకున్న వెనెజువెలా నుంచి ఆయిల్ కొనుగోలు చేయాలని ఇండియా పై షరతు విధించాడు. అమెరికా సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత పార్లమెంట్ ఆమోదం లేకుండా రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై సుంకాల విధింపు అవకాశాన్ని ట్రంప్ కోల్పోయాడు. దీనితో తిరిగి రష్యా ఆయిల్ ను దిగుమతి చేసుకునే స్వేచ్ఛ ఇండియాకు లభించింది. 2022 లో ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తరువాత రష్యా ను ఆర్థికంగా బలహీనపరిచి తమ దారికి రప్పించుకోవడం కోసం అమెరికా, యూరపు యూనియన్లు దానిపై ఆంక్షలు విధించాయి. అందులో భాగంగా రష్యన్ ఆయిల్ కొనుగోలు ధరపై పరిమితి విధించాయి. దానితో అంతవరకు తన అవసరాల్లో కేవలం 2.5 శాతం చమురును మాత్రమే రష్యా నుంచి కొనుగోలు చేస్తూ వచ్చిన ఇండియా ఉన్నపళంగా దానిని 30 శాతానికి పెంచివేసింది. రష్యా నుంచి అప్రతిహతంగా అందుతూ వచ్చిన చవక చమురును అమెరికా ఒత్తిడి కారణంగా మానుకోవలసి వచ్చింది. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, మంగళూరు రిఫైనరీ, హెచ్ పి సి ఎల్ తదితర భారతీయ కంపెనీలు చేతిలోని ఆర్డర్లు ముగిసిపోయిన వెంటనే రష్యా ఆయిల్ కొనుగోలు మానుకున్నాయి. ట్రంప్ కక్ష సాధింపు సుంకాలకు దారులు మూసుకుపోయినందున ఇండియా తిరిగి రష్యన్ చౌక చమురు వైపు మళ్ళుతుందా? లేక ట్రంప్ తో విరోధాన్ని కొని తెచ్చుకోవడమెందుకని సరిపెట్టుకుని ఊరుకుంటుందా? దేశ అవసరాల్లో 80 శాతం క్రూడ్ ను దిగుమతి చేసుకుంటున్న ఇండియా ను పూర్తిగా తన ఆయిల్ నే కొనేలా చేయాలని ట్రంప్ మనపై ఒత్తిడి సాగించాడు. తమ నుంచే కాకుండా వెనెజువెలా నుంచి కూడా క్రూడ్ ను కొనాలని షరతు పెట్టాడు. వెనెజువెలా నుంచి దిగుమతి వల్ల రవాణా ఖర్చు తడిసిమోపెడు కావడమే గాక చమురు నాణ్యతలోనూ తేడా ఉంటుందన్నది నిపుణుల అభిప్రాయం. అమెరికా ఇంతకు ముందు మనపై ఒత్తిడి తెచ్చి ఇరాన్ నుంచి ఆయిల్ ను కొనుగోలు చేయకుండా చేసిన సందర్భాలున్నాయి. అందుచేత అమెరికా సుప్రీం కోర్టు తీర్పు వల్ల కలిగిన అవకాశాన్ని ఇప్పుడు ఇండియా ఎంత మేరకు సద్వినియోగం చేసుకోగలిగినా మంచిదే.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# తమిళ రాజకీయాల్లో కొత్త మలుపులు

## త్రిషను కించపరిచిన నాగేంద్రన్!

తమిళనాడు రాజకీయాల్లో ఏం జరుగుతోంది ? ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నట్లు కలలు కంటున్న సినీహీరో విజై ఒంటరిగా బరిలో దిగుతారా లేక ఏ పార్టీతో అయినా జతకడతారా ? తన ఆధిపత్యాన్ని అంగీకరించటం తప్ప సిద్ధాంత రాద్ధాంతాలేమీ లేవనే సందేశం పంపుతున్న తమిళ వెట్రి కజగమ్(టివికె) నేతను ఎవరైనా భరించగలరా ? డిఎంకె నాయకత్వంలోని కూటమిలో తాము కొనసాగాలంటే అధికారంలో కూడా భాగం పంచాలని కోరుతున్న కాంగ్రెస్ ఎత్తుగడ ఏమిటి ? ఇలా ఎన్నో సశేషాలుగా ఉన్న విశేషాలు అక్కడ జరుగుతున్నాయి. విలువలు, వలువలు, సంస్కారం అంటూ కబుర్లు చెప్పే బిజెపి కుదురులోని రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ నోరుపారవేసుకొని అభాసుపాలయ్యారు. భారతీయ సంస్కృతికి తామే ప్రతీకలమని చెప్పుకొనే వారు ఎంత అసహ్యంగా మాట్లాడుతారో ఈ ఉదంతం వెల్లడించింది. గతంలో అనేక మంది సినీనటులు పార్టీలను పెట్టినపుడు, రాజకీయాల్లోకి వచ్చినపుడు వారి అనుభవం గురించి ఇతరులు విమర్శలు చేశారు. అయితే అనుభవం ఉన్న వారు మాత్రం వెలగబెడుతున్నదేమిటి అన్న అంశం ఉన్నప్పటికీ నటీనటులపై ఒక మేరకు విమర్శను అర్ధం చేసుకోవచ్చు గానీ చౌకబారు మాటలు తగవు. విజైకు అనుభవం లేదంటూనే ముందుగా హీరోయిన్ త్రిష ఇంటి నుంచి బయటకు వచ్చి తన కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని బిజెపినేత చేసిన వ్యాఖ్య ఏ విధంగా చూసినప్పటికీ తీవ్ర అభ్యంతరకరం. మాజీ ప్రధాని వాజ్‌పాయి దశాబ్దాల పాటు ఒకనాడు తాను ప్రేమించిన రాజకుమారి కౌల్‌కు వేరే వ్యక్తితో వివాహమైన తరువాత తాను కూడా దంపతుల ఇంట్లో జీవించారు. ఆమెకు పుట్టిన కుమార్తె గురించి నిరూపితం కాని వార్తలు వచ్చినా ఎన్నడూ ఏ రాజకీయ నేత, పార్టీ కూడా వారి బంధం గురించి బహిరంగంగా రచ్చ చేయలేదు. త్రిషతో స్నేహం కారణంగా విజై భార్య విదేశాల్లో ఒంటరిగా ఉంటున్నట్లు వార్తలు వచ్చాయి. ఏమైనప్పటికీ అది వారి వ్యక్తిగత వ్యవహారం. అనేక మంది ఇష్టపూర్వకంగా సహజీవనం చేయటం ఈ రోజుల్లో అందునా సినిమా రంగంలో సర్వసాధారణంగా జరుగుతోంది. రాజకీయ రంగంలో కూడా ప్రారంభమైంది. విజయ్ రాజకీయ నేతగా మారిన కారణంగానే నాగేంద్రన్ మాటలు సంచలనం కలిగించాయి. బహుశా బిజెపి అగ్రనాయకత్వం కూడా చివాట్లు పెట్టిన కారణంగా ఆ పెద్దమనిషి తన వ్యాఖ్యలపట్ల క్షమాపణలు చెప్పారు. ఈ వ్యాఖ్యలు చేయటం తప్పే, ఎవరైనా వాటితో గాయపడితే విచారం వ్యక్తం చేస్తున్నాను.మా పార్టీ అఖిల భారత మహిళా విభాగం అధ్యక్షురాలు వనాతి శ్రీనివాసన్, అన్నామలై ఈ అంశం గురించి నాతో మాట్లాడారు. నా రాజకీయ జీవితంలో ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు, కానీ ఆరోజు దాన్నుంచి వైదొలిగి మాట్లాడాను అని నాగేంద్రన్ పేర్కొన్నారు.

నాగేంద్రన్ వ్యాఖ్యలపై ఎలాంటి ప్రత్యక్ష ప్రస్తావన లేకుండా త్రిష తన న్యాయవాది ద్వారా ఒక ప్రకటన చేయించారు. వ్యాఖ్యలు చౌకబారుగా ఉన్నాయని, రాజకీయాల్లో తాను తటస్థంగా ఉన్నానని,రానున్న రోజుల్లో కూడా ఏ రాజకీయ పార్టీతో సంబంధం ఉండదని ఆమె పేర్కొన్నారు. ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి అంతగా దిగజారి మాట్లాడతారని ఎన్నడూ ఊహించలేదన్నారు.తనకు సంబంధం లేని అంశాల్లో తన పేరును లాగవద్దని కోరారు. సంచలనం కలిగించిన ఈ ఉదంతం గురించి విజై ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనం దాల్చారు. ఆ పార్టీ నేతలు కూడా మాట్లాడలేదు. ఒక వేళ ఏ పరిస్థితిలోనైనా బిజెపితో జట్టుకట్టాల్సి వస్తే ఇబ్బందులు రాకుండా ఈ వైఖరి తీసుకున్నారా లేక మరింత రచ్చ అవుతుందని భావించారో తెలియదు. అంతం కాదిది ఆరంభం అన్నట్లుగా రానున్న రోజుల్లో బిజెపి పట్ల విజై వైఖరి ఎలా ఉంటుందన్న ప్రశ్న తలెత్తింది.కరూరులో జరిగిన తొక్కిసలాట మరణాల ఉదంతం తరువాత బిజెపి గురించి ఇంతవరకు ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు చేయలేదు. ఓడించాల్సింది డిఎంకెను గనుక దాని వరకే పరిమితం అవుదాం అని తప్పించుకున్నారు.గతేడాది కేంద్ర బడ్జెట్ మీద విమర్శలు చేసిన విజై ఈసారి మౌనం పాటించారు.కరూరు కేసు, తన వ్యాపారలావాదేవీలు, కేంద్ర సంస్థలను చూసి భయపడే ఈ వైఖరి తీసుకున్నారన్న విమర్శలు వచ్చాయి. రెండు కూటములనూ వ్యతిరేకిస్తానంటూ ప్రకటించినా తరువాత వెనక్కు తగ్గారు. ఇప్పుడున్న వాతావరణాన్ని బట్టి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ ఉండవచ్చని భావిస్తున్నారు. డిఎంకె కూటమి, అన్నాడిఎంకె-బిజెపి, టివికే, సీమన్ అనే మాజీ నటుడు, దర్శకుడు ఏర్పాటు చేసిన నామ్ తమిళ్ కచ్చి(ఎన్‌టికె) కూడా పోటీలో ఉన్నట్లు వార్తలు, అయితే ఎన్‌టికే ప్రభావం పరిమితమే. తమిళనాడు రాజకీయాలు డిఎంకె, అన్నాడిఎంకెల మధ్య కేంద్రీకృతమయ్యాయి. గతంలో పార్టీ పెడతానంటూ లీకులు వదిలిన రజనీకాంత్ ధైర్యం చేయలేకపోయారు.మరో ప్రముఖ నటుడు కమల్ హసన్ పార్టీ పెట్టి విఫలమయ్యారు. వారిద్దరి తరువాత ప్రేక్షకాదరణ ఉన్న విజయ్ పరిస్థితి చెప్పలేము. స్టార్ హీరోల సభలకు జనం రావటం, ఈలలు, కేకలు వేయటం వేరు, ఓట్లు పడటం మరొకటి. కెప్టెన్ విజయకాంత్ కూడా పేరున్న నటుడే అయినా ఎలాంటి ప్రభావం చూపలేకపోయారు. తమ పార్టీ మాత్రమే డిఎంకెను సవాలు చేయగలదని టివికె నేత విజై ప్రతి సభలోనూ చెబుతున్నారు. దీని గురించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్రన్ స్పందన ఏమిటని ప్రశ్నించినపుడు చేసిన వ్యా ఖ్యలు వివాదాస్పదమయ్యాయి.'' ఇంటి మీదకు కూడా ఎక్కలేని వారు స్వర్గానికి ఎగురుతామని కలలు కం టున్నారు. అతనికి ఏమాత్రం అను భవం లేదు. ముందు త్రిష ఇంటి నుంచి బయటకు రావాలి, తరువాత ఏదైనా జరుగుతుంది'' అంటూ నవ్వారు. ఒక్క కౌన్సిలర్ కూడా పార్టీలో లేరు గానీ 30శాతం ఓట్లు తనకు ఉన్నాయని విజయ్ ఎలా చెప్పుకుంటారు. ముందు విజై తన కుటుంబంతో సంబంధాలను నిర్వహించుకోవాలి, గొప్పనేతలు చెప్పిన అంశాలను సక్ర మంగా జనాలకు చెప్పాలి, ముందు వీటన్నింటి నుంచి బయటపడాలి అన్నారు. ఈ వ్యాఖ్యలు సంచనాత్మకంగా మారటంతో వాటి ని వెనక్కు తీసుకుంటారా అని అడగ్గా చెప్పినదానికి కట్టుబడి ఉం టాను అన్నారు. తరువాత విధిలేక క్షమాపణ చెప్పారు. టివికె సంయుక్త ప్రధాన కార్యదర్శి నిర్మల కుమార్ మాట్లాడుతూ గతంలో బిజెపికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని,వచ్చే ఎన్నికల్లో ఇంకా దిగజారతాయని అన్నారు.కొంత మంది బిజెపి నేతలు డిఎంకె తొత్తులుగా ఉన్నారన్నారు. బిజెపి ఎంఎల్ఏ, మహిళా నాయకురాలు వనాతి శ్రీనివాసన్ మాట్లాడుతూ నాగేంద్రన్ ఎంతో మృదువుగా మాట్లాడే మనిషని, అలాంటి వ్యాఖ్యలు చేయటం విచారకరమంటూ తన అసంతృప్తిని తెలియచేస్తానని చెప్పారు. డిఎంకె, కాంగ్రెస్ నేతలు



మహిళానేతలను వేధిస్తారని ఆరోపించారు. ఈ ఉదంతం జరగ్గానే డిఎంకె నేతలు బిజెపి అధ్యక్షుడిపై ధ్వజమెత్తారు. పార్టీ ప్రతినిధి టికెఎస్ ఇలాంగోవన్ స్పందిస్తూ మహిళలను కించపరచటంలో బిజెపి నేతల గురించి అందరికీ తెలిసిందే అన్నారు.'' వారు మను ధర్మాన్ని అనుసరిస్తారు, అది మహిళలకు ఎన్నడూ గౌరవం ఇవ్వలేదు, సహజంగానే అతను అలా మాట్లాడతారు. అందుకే తమిళనాడు జనాలు బిజెపికి వ్యతిరేకంగా, వారు మహిళలను అవమానిస్తారు, ఆ విషయంలో వారు పేరుమోశారు, నాగేంద్రన్ ఆర్‌ఎస్‌ఎస్‌కు బానిసగా మారారు, అందుకే అతను అలా మాట్లాడారు '' అన్నారు. తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వపెరుంతగయ్ కూడా విమర్శించారు. త్రిష గురించి అలా మాట్లాడటం దిగ్భ్రాం తికి గురిచేసింది.దేశంలో చేయాల్సిన పని చాలా ఉంది, అది చేయకుండా అతను వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడుతున్నా రు. రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు తగవు అన్నారు. తమ నేత సదుద్దేశ్యంతో చేసిన వ్యాఖ్యలను డిఎంకె వక్రీకరించిందంటూ బిజెపి నేతలు నాగేంద్రన్‌కు మద్దతుగా మాట్లాడారు. ఆ పార్టీ నాయకురాలు విజయధరణి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరినపుడు డిఎంకె తన గురించి చెడు వ్యాఖ్యలు చేసిందని, వారెప్పుడూ మహిళల పట్ల అలాగే మాట్లాడతారని ఆరోపించారు.తమ నేత చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేద న్నారు. నాగేంద్రన్ చౌకబారు మాటలపై విమర్శలు వెల్లువెత్తినప్పటికీ మరోవైపు హీరో విజైను ఎలా సమర్థించాలో పార్టీ కార్యకర్తలు, అభిమానులకు ఇబ్బందికరంగా పరిణమించింది. విజై-త్రి ష మధ్య ఉన్న సంబంధం గురించి పలు కథనాలు ఈ వివాదానికి ముందే ఉన్నాయి. అయితే బజారుకు ఎక్కలేదు గనుక సమస్య రాలేదు. మొత్తం మీద తమిళనాడు రాజకీయాలను బిజెపి నేత ఒక కుదుపుకుదిపారు. రానున్న రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూద్దాం !



ఎం కోటేశ్వరరావు
8331013288

# వైద్యులకు అక్కరలేదా? జవాబుదారీ తనం

భారత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ రాజ్యాంగ కూడలిలో ఉంది. వినియోగదారుల రక్షణ చట్టం పరిధి నుండి వైద్య నిపుణులను మినహాయించాలని కోరుతూ అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఇండియా) ఇటీవల సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ చాలా కాలంగా కొనసాగుతున్న వినియోగదారుల చట్టం ప్రకారం వైద్యులను సేవా ప్రదాతలుగా పరిగణించాలా? అన్న చర్చను తిరిగి ప్రారంభించింది. వైద్యపరమైన నిర్లక్ష్యం జరిగినప్పుడు రోగులు వైద్యులు, ఆసుపత్రులపై వినియోగదారుల ఫోరంలో దావా వేసేందుకు అనుమతించే దశాబ్దాల కిందటి చట్టపరమైన వైఖరిని పిటిషన్ సవాలు చేసింది. ప్రమాదంలో ఉన్నది కేవలం చట్టబద్ధమైన వివరణ కాదు - కానీ వైద్యుడు-రోగి సంబంధ స్వభావం. వైద్యులు, ఆరోగ్య సంరక్షణ సేవా సంస్థలను వినియోగదారుల రక్షణ చట్టం, 2019 పరిధిలోకి రావని ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై నేషనల్ మెడికల్ కమిషన్‌కు, కేంద్ర ప్రభుత్వానికి ఇటీవలే సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

### చట్టపరమైన నేపథ్యం

1995లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వర్సెస్ వి పి శాంత కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా వైద్య సేవలు వినియోగదారుల చట్టం పరిధిలోకి వచ్చాయి. ఆరోగ్య సంరక్షణ సేవలు సేవ నిర్వచనంలోకి వస్తాయని ఇది పేర్కొంది. మే 2024లో, ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విపి శాంత తీర్పును పునఃపరిశీలన కోసం విస్తృత ధర్మాసనానికి నివేదించింది. అనంతరం, 2024 నవంబర్‌లో ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని తిరిగి తెరవడానికి నిరాకరిస్తూ, అటువంటి పునః పరిగణన అవసరం లేదని పేర్కొంది. అప్పటి నుంచీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా వినియోగదారుల కమిషన్ల ఎదుట వేలాది కేసులు నమోదు అవుతూ వస్తున్నాయి. ప్రస్తుత పిటిషన్- వైద్యులు ఏమని వాదిస్తున్నారు?

వైద్య చికిత్సను సాధారణ వాణిజ్య సేవలతో సమానం చేయడం వల్ల ఆరోగ్య సంరక్షణలో అంతర్లీనంగా ఉన్న సంక్లిష్టత, అనిశ్చితిని బలహీనపరుస్తుందని ఇటీవలి పిటిషన్ వాదించింది. వైద్య చికిత్స అనేది హామీతో కూడిన ఫలితం కాదు. వస్తువులను అమ్మినట్టుగా కాకుండా, వైద్య సంరక్షణ అన్నది అనిశ్చిత పరిస్థితులలో పనిచేస్తుంది, ఇక్కడ ఫలితాలను ఎప్పటికీ హామీ ఇవ్వలేము. రక్షణాత్మక వైద్యం పెరుగుతోంది. వినియోగదారుల వ్యాజ్యాల భయం వైద్యులు తమను తాము రక్షించుకోవడానికి అనవసరమైన పరీక్షలు, విధానాలను చేయించుకోమని నిర్దేశించడానికి కారణం అవుతోంది. వినియోగదారుల ఫోరాలకు వైద్య నైపుణ్యం ఉండదు. సంక్లిష్టమైన వైద్య ఆధారాలను మూల్యాంకనం చేయడానికి పాక్షిక-



న్యాయ సంస్థలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండకపోవచ్చు. ఇప్పటికే నియంత్రణ యంత్రాంగాలు ఇప్పటికే ఉనికిలో ఉన్నాయి. వైద్యులు ఇతర చట్టాల కింద పౌర, క్రిమినల్ జవాబుదారీతనంతో పాటు, జాతీయ వైద్య కమిషన్ వంటి సంస్థల క్రమశిక్షణా చర్యలకు లోబడి ఉంటారు. న్యాయవాదులను మినహాయింపుః వినియోగదారుల చట్టం నుండి న్యాయవాదులను మినహాయించే సుప్రీంకోర్టు న్యాయశాస్త్రంతో సారూప్యతను చూపుతూ, ఇదే హేతుబద్ధత వైద్య వృత్తికి కూడా అనువర్తింపచేయాలని పిటిషనర్ కోరాడు. ఆరోగ్య సంరక్షణ బట్వాడాలోని వృత్తిపరమైన, విశ్వసనీయత కోణాల నేపథ్యంలో ఇది న్యాయమని పిటిషనర్ వాదించారు. ఆరోగ్య సంరక్షణను వినియోగదారుల సేవగా వర్ణించడం వల్ల విశ్వాసం ఆధారిత వైద్యుడు-రోగి సంబంధం పలుచన అవుతుందన్నది పిటిషనర్ వాదన. వైద్య నిర్ధారణ పవిత్రతను, రోగులు పరిష్కారం కోరే హక్కులతో సమతుల్యం చేయడమన్న ఒక సున్నితమైన సమస్యను సుప్రీంకోర్టు ఇప్పుడు ఎదుర్కొంటోంది.

### సంస్కరణా లేక తొలగింపా

రోగుల హక్కును పూర్తిగా తొలిగించే ముందు, ప్రస్తుత అవసరం సంస్కరణ. వినియోగదారుల కమిషన్లలో ప్రత్యేక వైద్య బెంచీల ఏర్పాటు ఒక మార్గం. నిర్లక్ష్యం కేసులలో తప్పనిసరి నిపుణుల ప్యానెళ్లతో పరిశీలన అవసరం. వైద్యులు ఎంత వరకూ జవాబుదారీ అని అంచనా వేయడానికి స్పష్టమైన ప్రమాణాలు కావాలి. వైద్యుడు- రోగి మధ్య సంబంధం విశ్వాసంపై నిర్మితమవుతుంది. విశ్వాసం, జవాబుదారీతనం రెండు పరస్పర వైరుధ్యాలు కాదు. అవి న్యాయమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు పరిపూరకాలు. కోర్టు 1995 పూర్వపు తీర్పును పునఃసమీక్షించుకోవాలనుకున్నా లేదా దానిని మెరుగుపర్చాలనుకున్నా, ఈ నిర్ణయం రాబోయే దశాబ్దాలలో భారతదేశంలో వైద్య జవాబుదారీ తనం భవిష్యత్తును మలచనుంది.

### వైద్య జవాబుదారీతనం ఎందుకు అవసరం

దేశంలో కార్పొరేట్ ఆసుపత్రులు పెరిగిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రుల బాధ్యతను ప్రభుత్వాలు వదిలేయడంతో ప్రైవేటు ఆసుపత్రులకు ముక్కుతాడు వేసే అవకాశం లేకుండా పోతున్నది. విపరీతమైన వైద్య ఖర్చులతో పాటు సమయానికి డబ్బు చెల్లించలేనివారి పట్ల అక్కడి సిబ్బంది ప్రవర్తన అందరికీ తెలిసిన సత్యమే. వీటన్నింటికీ తోడు వైద్య రంగంలో బ్లాక్ రాక్ వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రవేశించడం, పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులలో వారు వాటాలు కొనుగోలు చేయడం ఇప్పటికే జరిగిపోయింది. ఈ నేపథ్యంలో వారు నిర్దేశించే ప్రయోగాత్మక మందులను వైద్యులు రోగులపై ప్రయోగించే అవకాశం ఉంది. అటువంటప్పుడు రోగికి రక్షణ ఏమిటి? వారికి జరిగే నష్టానికి ఎవరు జవాబుదారీ? ఈ ప్రశ్నలకు మనం సమాధానం చెప్పుకోగలిగితే, వినియోగదారుల కమిషన్లు అవసరమో కాదో మనకే అర్థమైపోతుంది.

# ప్రీ లాంచ్ ఆఫర్లకు నమ్మకమే బలం





ఈ రోజుల్లో సొంత ఇంటి కోసం తపించని వారుండరు. ఎవరైనా వారి ఆర్థిక స్తోమతను బట్టి చిన్నదో, పెద్దదో నివాసాన్ని సమకూర్చుకునే పనిలో ఉంటారు. ఎందుకంటే ఆదాయంలో ఇంటి కిరాయి సింహభాగమై జీతం రాగానే చేతులు ఖాళీ అయినట్లు అనిపిస్తుంది. ఇల్లుంటే ఖర్చులు, కష్టాలు సగం దాకా తగ్గినట్లే. ఈ క్రమంలో ఇళ్ల స్థలాలకు, ఇళ్లకు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్ లకు ఎక్కడ లేని డిమాండ్ వచ్చింది. ధరలు చుక్కలను దాటాయి. సొంతమైన చిన్న గూడైన పర్వాలేదు సర్దుకుబతుకుదాం అనే స్థితిలో చాల కుటుంబాలున్నాయి. దీనివల్ల గృహ నిర్మాణ రంగం రెక్కలు చాచి విస్తరిస్తోంది. కట్టినాక ఎల్ ఆర్ ఎస్, బి ఆర్ ఎస్ ఏదో కాపాడకపోతుందా అనే భరోసాతో నగరాల్లోని ఖాళీ జాగాల్లో భవంతులు లేశాయి. ఎవరిదీ, ఎక్కడిది, ఎలా వచ్చింది అనేది పట్టించుకోకుండా కొంటున్నారు , ఉంటున్నారు, అవసరానికి అమ్ముకుంటున్నారు, కొనేవాళ్ళు కొంటున్నారు. తమతో పాటు వేలాది మంది ఉన్నారు. అందరికి కష్టమొస్తే తమకు వస్తది. గుంపుగా ఏ నాయకుడు దగ్గరికెళ్ళినా నిబంధనలను పక్కన పెట్టి కాపాడుతాడు. తర్వాత ఎన్నికలప్పుడో, మరెప్పుడో గట్టి హామీ రాకపోతుందా అనే నమ్మకం. ఏది ఏమైనా ఇల్లు పోదనే ధీమా మాత్రం ఉంటోంది. హైద్రాబాద్ చుట్టూ ప్రభుత్వ భూముల, చెరువుల రక్షణ కోసం జులై 2024 లో వచ్చిన హైడ్రా ఈ విశ్వాసాలు కొంత అతలాకుతలం అయింది. ఏడాది కాలం పాటు నగరవాసులకు చుక్కలు చూపించిన ఆ సంస్థ ప్రజల వ్యతిరేకత వల్ల కొన్ని నియమాలు ఏర్పరచుకుంది. నివాసాలను కూల్చమనే హామీ ఇవ్వడంతో గృహస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

ఇక ప్రీ లంచ్ అఫర్ విషయానికొద్దాం. మధ్యతరగతి జీవులు నగర శివారుల్లో, డిమాండ్ లేని ప్రాంతంలోనైనా ఓ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ సొంతం చేసుకోవాలని ఆశ పడుతుంటారు. ఆశతో పాటు చదరపు అడుగుకి ధర ఎంత తగ్గితే అంత ఆర్థిక భారం తగ్గుతుంది అనే ఆలోచన కూడా వెంటాడుతుంది. అక్కడే ప్రీ లంచ్ స్కీమ్ ప్రవేశిస్తుంది. బిల్డర్ ఏజెంట్లు ప్రచారంలోకి దిగుతారు. ఇప్పుడు ఐదు లక్షలిస్తే ఫ్లాట్ బుక్ అవుతుంది. నిర్మాణం అవుతున్నకొద్దీ మిగితాది వాయిదాల్లో ఇవ్వవచ్చు. అన్ని హంగులు పూర్తయి ఫ్లాట్ అప్పగించేందుకు రెండేళ్లు పడుతుంది. ఇప్పుడైతే చదరపు అడుగుకి రూ. 3000 /-, పూర్తయ్యాక తీసుకుంటే రూ.6000 /- పై మాటే ఉంటుంది. కోరుకున్న ఫ్లాట్ ఇప్పుడైతేనే దొరుకుతుంది. పూర్తయ్యాక కొనాలంటే అప్పటికే అమ్ముడుపోగా మిగిలినవి తీసుకోవలసి వస్తుంది అనే మాటలు వినగానే ఇప్పుడే బుక్ చేసుకుంటామని అనేవారు ఎక్కువ. అందుబాటులో ధర, వాయిదాల సదుపాయం, ఓ రెండేళ్లు బయట ఎలాగో గడిపితే డబ్బును ఆదా చేసినట్లవుతుంది అని ఎవరికైనా అనిపిస్తుంది. అన్న సమయానికి కాకున్నా కొంత అటో ఇటో నిర్మాణాలు జరుగుతున్నాయి. అప్పగింతలు, నివాసాలు కొనసాగుతున్నాయి. ఇలా ప్రీ లాంచ్ ఆఫర్లు చట్టబద్ధమా, కాదా అనే దాని కన్నా ఇలా కొనకపోతే రెండు విధాలా నష్టపోతామనే భావన కొనుకోలుదారుల్లో ఉంది.

రియల్ ఎస్టేట్ వెబ్ సైట్లలోకి వెళితే వందల్లో ప్రీ లాంచ్ ఆఫర్ల వివరాలుంటాయి. రేరా అనుమతి ఉన్నవి, లేనివి అన్నీకనిపిస్తాయి. రెండున్నర కోట్ల విలువైన రెండు వేలచదరపు గజాల వాణిజ్య చోటు కూడా ఇందులో ఉంది. ఇలాంటి ఆఫర్లను లోధా, డి ఎల్ ఎఫ్, గోద్రెజ్,ఎల్ అండ్ టి కంపెనీలు కూడా ఇస్తున్నట్లు 360 రియల్ టైమ్, స్క్వేర్ యార్డ్ సైట్లలో చూడచ్చు. ప్రీ లాంచ్ ఆఫర్ వల్ల బిల్డర్ కి కట్టడానికి కావలసిన మూలధనం తేలిగ్గా లభిస్తుంది. బిల్డర్ తన సొమ్మునో లేదా ఫైనాన్స్ ద్వారానో నిధులు సమకూర్చుకునే కన్నా ఇది సులభ మార్గమని, ఏ వెంచర్ సొమ్ములు దానికే వినియోగిస్తే సరిపోతుందని అనుకుంటాడు.

అయితే ప్రీ లాంచ్ ఆఫర్ పేరిట వందల కోట్ల మోసాలకు పాల్పడుతున్న వెంచర్ల వార్తలకేమి తక్కువ లేదు. కొందరు కావాలని మోసం చేస్తే, మరి కొందరికి పరిస్థితులు అనుకూలించక కస్టమర్ల కొంపలు ముంచుతున్నారు. బిల్డర్లు భూమి కొనకుండానే, ప్లాన్ అప్రూవల్ కాకుండానే బ్రోచర్లపై రంగుల హంగుల బొమ్మలేసి ఆకర్షిస్తుంటారు. ఏదేని కారణాల వల్ల అనుమతులు దొరక్కపోయినా, నిర్మాణం మొదలు కాకున్నా జరిగిన నష్టానికి కొనుగోలుదారులే బాధ్యులవుతారు. విధి విధానాలను పక్కనపెడుతున్నందున వాటి చర్యలు చట్టవిరుద్ధమని, ఇలాంటి వాటిలో వేలు పెట్టి నష్టపోకండని రేరా ( రియల్ ఎస్టేట్ రెగులేషన్ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్ ముందు జాగ్రత్తలు చెబుతూనే వస్తోంది. అయితే బిల్డర్లపై రేరా అధికారులు తగిన చర్యలు చేపట్టకపోవడం వల్లే కస్టమర్లు నష్టపోతున్నారని వాదన కూడా ఉంది.


ప్రీ లాంచ్ ఆఫర్ లకు ఎలాంటి చట్టపర హామీ లేకున్నా కస్టమర్లు బిల్డర్ల చరిత్రను చూస్తున్నారు. వందల కోట్ల వ్యాపారం చేస్తున్నవారు తమనొక్కరిని ముంచుతారా అని నమ్ముతున్నారు. నిజానికి పరిస్థితి అంత మోసకారకంగా, నికరనష్టంగా ఉంటే వేలల్లో ఉన్న ప్రీ లాంచ్ ఆఫర్లు కొనసాగేవే కాదు. ఏది ఏమైనా అనుమతుల రహితంగా ప్రీ లాంచ్ వ్యాపారం చేయడం చట్టపర నేరమే. అయితే అది ఇరువైపులా ఆమోదయోగ్యంగా, పరస్పరం నమ్మకంగా, అధిక శాతం విజయవంతంగా సాగుతోంది. బిల్డర్లు నిర్మాణ రంగాన్ని దెబ్బ తీయకుండా, కస్టమర్ల విశ్వాసం కాపాడే విధంగా వారి సంఘం క్రెడా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఏది ఏమైనా ప్రీ లాంచ్ ఆఫర్లతో ఒక్కరు నష్టపోయినా అది పరిశ్రమలో ఉన్న లోపంగానే భావించాలి.



బి.నర్సన్
9440128169

# నైపుణ్య నిధిగా 'స్టార్ట్ అప్ కడప' అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- 'స్టార్ట్ అప్ కడప' ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష



**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** జిల్లా యువతకు నైపుణ్య నిధిగా రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్.. రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో పి4 విధానం ద్వారా జిల్లాలో ఇన్నోవేటీవ్ గా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిపై జేసీ డా. నిధి మీనా తోకలిసి.. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ గా ఎదగాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి జిల్లా యంత్రాంగం చేసిన సూపకల్పన ప్రతి యువతకు ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ అప్ కడప కార్యక్రమాన్ని ఆకాంక్ష జిల్లా కడపలో ప్రప్రథమంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాం అన్నారు. జిల్లాలో రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుందన్నారు. స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని.. ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా నిలవనుందన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచే దిశగా.. "స్టార్ట్ అప్ కడప" పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన.. నిర్మాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాపు ద్వారా వివిధ విభాగాల నిర్వహణకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏడిపి ప్రొఫెషనల్స్, అధికారులు, "స్టార్ట్ అప్ కడప" గురించి పలువురు వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ తో పంచుకున్నారు.

### పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్..!

మంగళవారం మధ్యాహ్నం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప" సెంటర్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, , కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి , హౌసింగ్ పీడి రాజా రత్నం, స్టెప్ సీఈవో నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, ఏడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి

### కృష్ణారావుకు రేషన్ డీలర్ల ఘన నివాళి

**అవనిగడ్డ ఫిబ్రవరి24 (వుదయం ప్రతినిధి):** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అవనిగడ్డ వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి మంగళవారం అవనిగడ్డ మండల రేషన్ డీలర్లు సిహెచ్.నాగేంద్రరావు, ఎస్.శ్రీనివాస్, పి.పాండురంగారావు, కటికల బాలాజీ, మెరుగు రంగనాథ్, సనకా రమేష్, కోడూరు పవన్ కుమార్, దామెర్ల రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, చుండూరు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, కూరాకుల శివప్రసాద్, బచ్చు శ్రీహరి, దేగల రాఘవ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి , డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, బాలమ్మ, ప్రజా సంఘాల కన్వీనర్ నారేపాలెం శంకరరావు, వార్డ్ సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, గుగ్గిలం శ్యాంకుమార్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, సీహెచ్ హరినాథబాబు, బడే సుబ్బారావు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, రాము, వాహేదుల్లా తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ ప్రగతి

### జన విజ్ఞాన వేదిక

**కావలి, ఫిబ్రవరి 24, వుదయం న్యూస్:** శాస్త్రీయ విజ్ఞానంతోనే సమాజ మార్పు, విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీయుటకు విద్యా అవసరం అని విజ్ఞాన వేదిక కార్యక్రమంలో వక్తలు తెలియజేశారు. జెవివి ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన వరుసగా 4వ రోజు సైన్సు వారోత్సవాలు స్థానిక శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు అత్యంత ఉత్సాహంగా మంగళవారం కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు సోలో మరియు గ్రూప్ నృత్య పోటీలలో పాల్గొనడం జరిగింది. ఆయా విభాగాలకు సి శారదమ్మ, రామచంద్రయ్య, లక్ష్మీప్రసన్న న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రశ్నించి కారణాలను అన్వేషించే 'తత్వాన్ని' చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలు ప్రగతికి ఆటంకమని, సైన్స్ ద్వారానే వాటిని పారద్రోలడం సాధ్యమని, పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పచ్చదనాన్ని పెంచడం ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించగలమని తెలిపారు. అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ ప్రాముఖ్యతను మరియు సామాజిక అంశాలను ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన 'సోలో' మరియు 'గ్రూపు' నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మరియు వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే జనవిజ్ఞాన వేదిక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞాన ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, సి కల్లయ్య, కార్యదర్శి సి శారద కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎన్. ప్రసాదరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కృషితో మల్లాయి చిట్టూరు రోడ్డు నిర్మాణం

- ధన్యవాదములు తెలిపిన సర్పంచ్ రేవతి, టీసీ చైర్మన్ నరసయ్య
- "పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా రూ.కోటితో నూతన రోడ్డు నిర్మాణం

**అవనిగడ్డ ఫిబ్రవరి24 (వుదయం ప్రతినిధి):** కూటమి ప్రభుత్వ సహకారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో అవనిగడ్డ నియోజకవర్గంలో అనేక గ్రామాల ప్రధాన రహదారులు అభివృద్ధికి నోచుకుంటున్నాయి. తాజాగా ఘంటసాల మండలం పూషడం నుంచి మల్లాయి చిట్టూరు గ్రామ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తయింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో చేసిన కృషితో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో తమ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరు చేసిన రూ.కోటి నిధులతో నూతన తారురోడ్డు నిర్మించారు. కూటమి ప్రభుత్వంలో తమ ప్రధాన రహదారి సమస్య పరిష్కారం కావటం పట్ల గ్రామ సర్పంచ్ ఆవుల రేవతి, టీసీ అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వ క్యాలెండర్ ఆవిష్కరణ

**కడప, ఫిబ్రవరి 23, (వుదయం జిల్లా బ్యూరో)** రాష్ట్ర ప్రభుత్వం అధునాతనంగా ప్రచురించిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్లను జిల్లాలోని అన్ని శాఖలకు పంపిణీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ డా. నిధి మీనా, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి , హౌసింగ్ పీడి రాజా రత్నం, స్టెప్ సీఈవో నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డీఐ పిఆర్వో పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యునికి సహాయం అందించిన సమత హెల్ప్ లైన్ సభ్యులు



**ఆత్మకూరు ( వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 24వ తేదీ** ఆత్మకూరు ప్రాంతంలో సహాయం కోరే బాధితుల కోసం ఆత్మకూరు ప్రాంతంలో ఏర్పాటు అయిన సమత హెల్ప్ లైన్ సభ్యు లు వారి సేవా కార్యక్రమాలను కొనసాగించే క్రమంలో అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి గ్రామానికి చెందిన ఓ అభాగ్యునికి ఆర్థిక సాయం అందించారు. పాత దేవరపల్లి గ్రామంలో సంతోష్ అనే ఓ చిన్నారికి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ నెలకు 6000 వరకు ఖర్చవుతు ఉండడంతో పత్రికలో వచ్చిన కథనంతో స్పందించిన సమత హెల్ప్ లైన్ సభ్యులు పాతదేవరాయపల్లి కి వెళ్లి వారి కుటుంబానికి అబ్బాయి ఆరోగ్యం కొరకు 5200 ఆర్థిక సాయం అందించి వచ్చారు. సమత హెల్ప్ లైన్ సభ్యులు అందించిన సహకారంతో వీటిని ఈ కుటుంబానికి అందించినట్లు తెలిపారు..సమత హెల్ప్ లైన్ సభ్యులు మున్నా మల్లికార్జున శ్రీనివాసులు అశోక్ పాల్గొన్నారు.



# నరసింహులుకు అవనిగడ్డలో ఘన సత్కారం

**అవనిగడ్డ ఫిబ్రవరి24 (వుదయం ప్రతినిధి):** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన బి.ఎల్. నరసింహులు చేపట్టిన పాదయాత్ర సోమవారం అవనిగడ్డకు చేరుకుంది.నిమ్మకూరు నుంచి అకుంఠిత దీక్షతో శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన పట్టుచీరల పాలిష్ కార్మికుడు (చేనేత) బి.ఎల్. నరసింహులు ఎన్టీఆర్ పై తనకున్న అపారమైన అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఎన్టీఆర్ జన్మస్థలమైన నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహం వద్ద 41 రోజుల మండల దీక్ష స్వీకరించి, కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఈ పాదయాత్రను ప్రారంభించారు. తన ఆరాధ్య నాయకుడికి తగిన గౌరవం దక్కాలన్న ఏకైక లక్ష్యంతో ఆయన ఈ కఠినమైన యాత్రను కొనసాగిస్తున్నారు.పాదయాత్రలో భాగంగా అవనిగడ్డకు చేరుకున్న నరసింహులును తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఒక సామాన్య కార్మికుడు ఎన్టీఆర్ పై భక్తితో ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, ఆయన ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు.ఈ పాదయాత్ర కృష్ణా జిల్లాలోని పలు నియోజకవర్గాల గుండా సాగుతూ, తిరిగి నిమ్మకూరులోనే ముగియనుంది. ఎన్టీఆర్ కు భారతరత్న రావాలన్నది కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆకాంక్ష అని, ఆ ఆకాంక్షను చాటి చెప్పేందుకే తాను ఈ యాత్ర చేస్తున్నానని నరసింహులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పార్టీ నాయకులు మండలి రామమోహనరావు, ఘంటసాల రాజమోహనరావు,దాసినేని శ్రీనివాసరావు,మదివాడ రత్నారావు, మెరుగు సోమిరెడ్డి,చెన్ను బాబూరావు, కంచర్ల ఆనంద్,మేడికొండ విజయ్,నాగిడి రాంబాబు,ముళ్ళపూడి శ్రీనివాసరావు,షేక్ బాబావలి,గుంటూరు వినయ్ బాబు,కూరాకుల ప్రసాద్,గాలం శ్రీను,కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు

# ప్రచార యావతో ప్రొద్దుటూరు ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

- 70 కోట్లతో నిర్మిస్తున్న ఈ యునాని కాలేజీ విద్యార్థులకు ఉపయోగమే ఉండదు
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో)** స్థానిక ప్రొద్దుటూరు పట్టణం దొరసాని పల్లెలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రొద్దుటూరు కు యునాని మెడికల్ కాలేజీ తెచ్చానని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గొప్పలకు పోతున్నారని.. ఇందులో ప్రచార యావ తప్ప మరేది లేదని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. ప్రొద్దుటూరుకు చెందిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ తాను పుట్టిన ఊరికి ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతోనే ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కాలేజీ కేటాయింపు జరిగింది తప్ప ఇందులో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గొప్పతనం ఏది లేదని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఎవరికీ ఉపయోగపడని యునాని కాలేజీ తీసుకురావడం వల్ల ప్రొద్దుటూరులోని విద్యార్థులకు ఎటువంటి ఉపయోగం లేదని,70 కోట్లతో నిర్మిస్తున్న ఈ కాలేజీ నిర్మాణం వల్ల ఎమ్మెల్యే కుమారుడు కొండారెడ్డి, కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డిలకు మాత్రమే ఉపయోగమని అన్నారు. ఈ కాలేజీ జీవోలకు మాత్రమే పరిమితం అవుతుందని నిర్మాణ సాధ్యం అనేది కలనేనని తెలిపారు.

# గడువులోగా జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

- కృష్ణమ్మ సాక్షిగా కృష్ణా జలాల్లో ఒక్క చుక్కనీరు వదులుకోబోము
- రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట, నేరేడుచర్ల ఫిబ్రవరి 24(వుదయం)** కృష్ణా నది సాక్షిగా కృష్ణా జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోబోమని రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో రూ.650 కోట్లతో నిర్మాణంలో ఉన్న జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కృష్ణా నదిపై నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. "ఈ స్కీమ్ నా మనసులో ఉన్న స్కీమ్. రాజకీయ ప్రయోజనం కోసం కాదు, ఈ ప్రాంతానికి సాగునీరు అందించడమే నా ధ్యేయం" అని పేర్కొన్నారు. ఒకప్పుడు జాన్పాడు దర్గా వద్ద తాగునీరు కూడా లభించేదికాదని, అనంతరం కృష్ణానది నుంచి పైప్‌లైన్ ద్వారా తాగునీటి సరఫరా కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. చివరి ఎకరానికి కూడా నీరు చేరేలా ఇంజనీర్ల వెంట పడుతున్నానని, పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు. హుజూర్నగర్ ప్రజలు ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలిపించి ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా పంట పొలాలకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూ.650 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు అదనంగా రూ.100 కోట్లు మంజూరు చేసి మే నెలాఖరు నాటికి పూర్తి చేసి 15 గ్రామాల్లో సుమారు 18,095 ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు. గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా నిలిచిందని, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రికార్డు స్థాయిలో మద్దతు ధర చెల్లించామని తెలిపారు. కృష్ణమ్మ సాక్షిగా కృష్ణా జలాల్లో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోవడానికి తెలంగాణ సిద్ధంగా లేదని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ విభిన్న సంస్కృతుల నిలయం




### ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి 24:** ఈ రోజు మై భారత్ – ఖమ్మం, యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల యువజన మార్పిడి కార్యక్రమం హోటల్ సూర్య తేజ ప్రైమ్ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ నుండి 40 మంది యువతీ యువకులు ఖమ్మం జిల్లా సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడం, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను గురించి అవగాహన చేసుకోవడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను స్థానిక యువతకు తెలియపరచడం, జాతీయ సమైక్యత ను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం 24 ఫిబ్రవరి నుంచి 28 ఫిబ్రవరి వరకు నిర్వహించబడనుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి మై భారత్ – ఖమ్మం ఉప సంచాలకులు శ్రీ చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారతదేశ యువత జాతీయ నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, స్వామి వివేకానందుల ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రతి భారత యువకుడు ఇతర మతాలు, సంస్కృతులను గౌరవిస్తూ, ఎలాంటి ద్వేష భావాలు లేకుండా ఐక్యతతో జీవించాలని సూచించారు. ఇటువంటి అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమాలు యువతలో సోదరభావాన్ని పెంపొందించి, జీవితాంతం ఆనందంగా జీవించే శక్తిని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ఐ.ఎఫ్.ఎస్ గారు మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ఎలాంటి ఆశలు లేకుండా సమాజానికి సేవ చేసే గుణం యువతలో పెరగాలని అన్నారు. విద్యాభ్యాస దశలోనే యువతను గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాల సమస్యలు ఏమిటి, వాటిని ఎలా పరిష్కరించాలి అనే అవగాహన తెలిపారు. కార్యక్రమంలో మేరా యువ భారత్ అకౌంట్స్ అధికారి కమరతపు భాను చందర్, యువజన సంఘాల అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అంతర్ జిల్లా యువజన మార్పిడి కార్యక్రమం యువతలో , సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.




# కందుల మహేశ్వరమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి

**కడప, ఫిబ్రవరి 24, (వుదయం జిల్లా బ్యూరో )** ప్రముఖ పారిశ్రామికవేత్త,ప్రముఖ రాజకీయ నాయకుడు కందుల రాజమోహన్ రెడ్డి సతీమణి కందుల మహేశ్వరమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణా రెడ్డి,కాంగ్రెస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కుల్లాయప్ప,మల్లెం విజయభాస్కర్, అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,నామా వినయ్, శంకర్ మహేశ్వరమ్మ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆవిడ పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. రాజమోహన్ రెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# బీఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి ఫిబ్రవరి 24 (వుదయం ప్రతి నిధి )** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్‌లను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘనంగా సన్మానించారు. అధికార పార్టీ ఎన్నో అడ్డంకులు సృష్టించినా ధైర్యంగా పోరాడి విజయం సాధించిన ఆరుగురు కౌన్సిలర్‌లను అభినందించారు. గెలుపు అంచుల వరకు చేరుకుని స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓటమికి నిరాశ చెందకుండా మరింత కష్టపడి పనిచేయాలని, రాబోయే రోజుల్లో మనమే అధికారంలోకి వస్తామని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

## కలెక్టర్ కు వినతిపత్రం అందించిన జర్నలిస్టు నాయకులు



**హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్ట్ లతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటేషన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్ట్ లతో పాటుగా మిగతా యూనియన్ ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం డెస్క్ జర్నలిస్టులకు గతంలో వలే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేరాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, బిఆర్ లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్,టీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలిస్టులు శంకేషి శంకర్ రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్,బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్,సంపత్ రావు, కిరణ్ రెడ్డి,పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్,శ్రీకాంత్, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగిరం చేయండి

**వచ్చే నెలలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు**
**@రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం**
**@మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మిదిగా ప్రారంభోత్సవం**
**@పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**
**రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేట ఫిబ్రవరి 24(వుదయం)**

రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్లను రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు ..అనంతరం మంత్రి క్యాంప్ ఆఫీస్ లోఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2011 లో నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు,వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల ,కృషి ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉంటుందని వివరించారు. రూ.75కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి, నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డు



కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రియలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో ఎస్పీ కే నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

- **భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం, ఫిబ్రవరి24 (వుదయం):**



ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి- 24:**

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాలలోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షుణ్ణంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఘనవిజయం



**సత్తుపల్లి ఫిబ్రవరి 24 (వుదయం ప్రతి నిధి ):**

మండల పరిధిలోని గంగారం స్వయం ప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిటెక్ రెండవసంవత్సరం మొదటి సెమిస్టరు పరీక్షాఫలితాలు నేడు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రకటించిన సంగతి విదితమే.దీనిలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తమ కళాశాలగా నిలిపారని కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలియజేసారు. బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు:

01)ట్రిపుల్ ఈ
1) బొగ్గం.శ్రీవాహిని 24సి51ఏ0202 8.15/10 ఎస్జిపిఏ 76.5%
2)దునుకు నిఖిల్ 24సి55ఏ0201 7.3/10 ఎస్జిపిఏ 68&
3) బన్నే.సిద్ధార్థ 24సి51ఏ0201 6.8/10 ఎస్జిపిఏ 63%

02) ఈసిఈ
1) తాళ్లూరి.నాగశ్రీ 24సి51ఏ0449 8.95/10 ఎస్జిపిఏ 84.5%
2) షేక్.రహీమాన్ 24సి51ఏ0445 8.06/10 ఎస్జిపిఏ 81%
3) తిప్పర్తి.మోహన శ్రీ 24సి51ఏ0450 8.55/10 ఎస్జిపిఏ 80.5%

03) సియస్ సి
1) ఓరుగంటి.సద్వర్షిణి 24సి51ఏ0575 8.90/10 ఎస్జిపిఏ 84%
2) నల్లనిచక్రవర్తుల. ఆశ్రిత 24సి51ఏ0569 8.55/10 ఎస్జిపిఏ 80.5%
3)షేక్.సమీర 24సి51ఏ0597 8.55/10 ఎస్జిపిఏ 80.5%
4)తేజావత్.నాగరాజేశ్వరి 24సి51ఏ05ఏ4 8.30/10 ఎస్జిపిఏ 78%

04) సియస్ యి
1) పాలోజు.విజయలక్ష్మి 24ఏ516633 9.25/10 ఎస్జిపిఏ 87.5%
2)శీలంసౌమ్య 24C51ఏ6643 9.2/10 ఎస్జిపిఏ 87%
3) అడపా దుర్గా బాంధవి 24సి51A6601 8.55/10 ఎస్జిపిఏ 80.5%
4) బన్నే.ఉమామహేశ్వరి 24సి516603 8.55/10 ఎస్జిపిఏ 80.5%
5) చీమల.మహేశ్వరీ 24సి516607 8.55/10 ఎస్జిపిఏ 80.5%

05) ఏఐ&డియస్
1) చిన్నంశెట్టి.యుగంధర్ 24C51ఏ 7206 8.7/10 ఎస్జిపిఏ 82%
2)తోకల.ఝాన్సీ 24C51ఏ 7242 8.06/10 ఎస్జిపిఏ 81%
3) మోటేపల్లి.భావన శ్రీ 24సి51A07222 8.55/10 80.5% ఎస్జిపిఏ
4) కళ్యాణపు.ఉష 24సి51A07211 8.55/10 ఎస్జిపిఏ 80.5%
5) చల్లారి.హారిక 24C51ఏ7205 8.55/10 ఎస్జిపిఏ 80.5%

సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవెరేజ్ తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు ,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు మరియు విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయడం వల్ల మీకృషి మీకు అద్భుతమైన ఫలితాలు తెస్తుంది.విద్యపై దృష్టి కేంద్రీకరించి సానుకూలంగా మరియు ప్రశాంతంగా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ఆత్మవిశ్వాసంతో ఉండాలని కోరారు.విద్యార్థినీ,విద్యార్థులు పట్టుదలతో చదువుకొని అత్యధిక మార్కులు సాధించి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థినీ,విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యతో పాటు వైజ్ఞానిక,సృజనాత్మకత ప్రతిభను వెలికి తీస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్య ఉత్తీర్ణత మీ జీవితానికి గొప్ప మలుపు అన్నారు. తల్లీదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థినీ,విద్యార్థులు తల్లీదండ్రులు కలలను నిజం చేయాలనీ కోరారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల. శేఖర్ బాబు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ ,అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగువారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

- **బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్.**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి- 24 (వుదయం):**

అగ్రకుల దురహంకారంతో బీసీ కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ ఆరు రోజుల క్రితం టికెట్ లేకుండా కుమ్మెర గ్రామంలోని మల్లన్న గుడిలోకి ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులైన గణేష్ చంద్రకళ మౌనికలపై ఆ గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి మరియు సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఇంకా కొంతమంది రాయలేని భాషలో దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేసి మరియు రెండు నెలల పసి పాప ప్రాణాలు బలిగొన్న హంతకులను కఠినంగా శిక్షించి తక్షణమే బాధిత కుటుంబానికి భద్రత కల్పించి ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోల్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, కొడదల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కట్టెకోలు దీపెందర్**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం.**

# గోదావరి పరిరక్షణ అందరి బాధ్యత

- **స్వచ్ఛ ధర్మపురి కోసం పార్టీలకు అతీతంగా శ్రమదానం**
- **నెలకు 2సార్లు పరిశుభ్రత కార్యక్రమాలు చైర్మన్ వేముల నాగలక్ష్మి**

**ధర్మపురి, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి):**

పవిత్రమైన గోదావరి నది తీరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరు డి బాధ్యత అని ధర్మపురి మున్సి పల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ధర్మపురి పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛ ధర్మపురి స్వచ్ఛ గోదావరి శ్రమదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గోదావరి తీరంలోని మంగలిగడ్డ, వాటర్ ట్యాంక్ పరిసరాలు, పరివాహక ప్రాంతాల్లో చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్ర మానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను స్వచ్ఛందంగా తొలగిస్తూ పెద్ద ఎత్తున శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువత, వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గోదావరిలో మురికి నీరు కలవకుండా తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నదీ పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. భక్తులు, పర్యాటకుల సౌకర్యార్థం త్వరలో డ్రెస్సింగ్ రూములు,తగినన్ని చెత్త కుండీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిం చారు.కొత్త పాలకవర్గం ఆధ్వర్యం లో నెలకు కనీసం రెండుసార్లు గోదావరి పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



గోదావరిలో ప్లాస్టిక్, బట్టలు, పూజా సామగ్రి వేయరాదని, తడి పొడి చెత్తను వేర్వేరుగా వర్గీక రించి చెత్త కుండీల్లో వేయాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమా నాలు విధిస్తామని హెచ్చరిం చారు.ధర్మపురిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చి వాటర్ ప్లస్ గుర్తింపు సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్య క్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, వాలంటీర్లు, పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

# బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి



- **ఎస్సై నవిత**

**మధిర,ఫిబ్రవరి24 (వుదయం ప్రతినిధి):**

ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని మధిర ఎస్సై నవిత అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో సోమవారం మధిర పట్టణంలోని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై నవిత మాట్లాడుతూ అతివేగం మద్యం మత్తు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి,బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని,కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.

# 186వ మంగళవారం అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సందడి

- **మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు శాలువాలతో సత్కారం**

**కోదాడ,ఫిబ్రవరి 24(వుదయం)**

పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 186వ మంగళవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షంతో పట్టణ ప్రజలంతా సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం నిరంతరంగా అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు, దాతలను అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వ



రరావు, కౌన్సిలర్లు సుబ్బారావు, తూణం కృష్ణలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్, జూకూరి విజయ, హనుమంతరావు, తిరుపతయ్య, బ్యాటరీ చారి, వీరేపల్లి రామారావు, చందా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు

- **జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి):**

తేదీ 25 బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆల్ ది బెస్ట్ తెలిపారు విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని అన్నారు క్రమశిక్షణ సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు జిల్లా యంత్రాంగం తరపున పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు



అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు విద్యుత్ వైద్య సదుపాయాలు భద్రత ఏర్పాటు కల్పించినట్లు తెలిపారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకాంక్షించారు

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్ ,ఫిబ్రవరి 24(వుదయం)**





జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నిజామాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 36,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్, డీఈఓ అశోక్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, గంగాధర్, ఉమామహేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన' రైతన్న

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్న రహదారిపై ధర్నా

**ఆగ్రోస్ ముందట రైతుల ఆందోళన**

పాపన్నపేట,ఫిబ్రవరి 23 న్యూస్ : యూరియా కోసం రైతులు సోమవారం బస్టాండ్ ఎదుట ఉన్న మెదక్ – బొడ్మట్ పల్లి రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌లో బుక్ చేసుకుందామని ఓపెన్ చేసే లోపే సెకండ్ల లోపే యూరియా ఖాళీ అవుతోందన్నారు. దీంతో తమకు యూరియా దొరకడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం పాత పద్ధతి లోనే యూరియాను నేరుగా రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చేపట్టిన ధర్నాతో రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రైతుల వాగ్వాదం చోటుచేసుకుంది తహసీల్దార్ సతీష్ కుమార్,ఏవో శ్రీనివాస రాజు వచ్చి రైతులకు నచ్చచెప్పారు. యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# నిఘా నీడలో పరీక్షలు

## పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**

గద్వాల, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి)




పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల కలెక్టర్లు పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని, ఇతర మౌలిక వసతులన్నీ కల్పించాలని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పాల్గొన్నారు. వీసి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్షలు జరిగే ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థుల తోపాటు పరీక్షల విధులు నిర్వర్తించే ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, సెల్ ఫోన్స్ పరీక్ష కేంద్రాలకు తీసుకు రాకూడదన్నారు. పరీక్షలు జరగడానికి గంట ముందే ఆయా కేంద్రాల్లోని హాల్స్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాథమిక చికిత్స, తాగునీరు, టాయిలెట్స్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రెవెన్యూ , తపాలా, రవాణా, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు కూడా తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, డిఐఈఓ హృదయ రాజు, డిటిఓ వెంకటేశ్వరరావు, డిపిఓ శ్రీకాంత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు

**ఎస్పీ టి. శ్రీనివాస రావు**

గద్వాల ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి)ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు జరిగే ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలోని 14 కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. 8,471 మంది విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మూసి వేయాలని, మొబైల్ ఫోన్లు అనుమతించబడవని పేర్కొన్నారు. విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని ఎస్పీ సూచించారు.

# యుద్ధ ప్రాతిపదికన ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు

- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్,ఫిబ్రవరి 24(వుదయం):**




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, పట్టణ విస్తీర్ణంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ విమానాశ్రయం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆయన సంబంధిత శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా రన్ వే విస్తరణకు సంబంధించి రహదారుల మళ్లింపు, విద్యుత్ లైన్ల తరలింపు వంటి అంశాలపై ఆర్అండ్‌బీ, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకరణలో భాగంగా ప్రభావితమయ్యే వ్యవసాయ భూములకు సంబంధించి పూర్తి స్థాయి అంచనాలతో కూడిన నివేదికలను తక్షణమే సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రాజెక్టు ఆలస్యం కాకుండా ప్రతి అడుగులోనూ పారదర్శకత పాటించాలని అధికారులను కోరారు.ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్రయ పనుల్లో నెలకొన్న సాంకేతిక అడ్డంకులను తొలగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల విషయంలో తాము నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, త్వరలోనే క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరిహద్దు జిల్లా అయిన ఆదిలాబాద్‌కు ఈ విమానాశ్రయం ఒక వరంలా మారుతుందని అన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, విమానాశ్రయం రాకతో ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని, దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- **జిల్లా ఎస్పీ నితిక పంత్**

**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి):**




ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని మొత్తం 19 పరీక్ష కేంద్రాల్లో తేది 25022026 నుండి 18032026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు.

ఈ సందర్భంగా విధించిన నిబంధనలు ఇవి:

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. నిషేధిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరగడం నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25 022026 నుండి 18032026 వరకు ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు.

పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, విద్యార్థులు పరీక్ష సమయం కన్నా అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోండి.

పరీక్ష కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని, కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రతా పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ను ఏర్పాటు చేశామన్నారు. సెంటర్ల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే**

**కరీంనగర్, ఫిబ్రవరి 24, (వుదయం ప్రతినిధి) :**



మార్చి 14 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చీఫ్ సూపరిండెంట్లను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు. డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఫ్లయింగ్ స్క్వాడ్స్, వాహనాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 73 రెగ్యులర్, 1 ప్రైవేటు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయని పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఫ్యాన్లు తాగునీటి వసతి కల్పించడంతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చాలా పకడ్బందీగా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రత్యేక కృషి చేయాలన్నారు. నిబంధనలు ఎక్కడా అతిక్రమించవద్దని నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగేలా అందరు సహకరించాలని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 650 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థులు సమయానికంటే ముందుగానే పరీక్ష కేంద్రాలకు వచ్చేలా వాహన సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పదో తరగతి పరీక్షలు విజయవంతంగా ముగిసేలా సమిష్టిగా అందరం కలిసి కృషి చేద్దామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణపై నియమాలు నిబంధనలు పాటించాల్సిన జాగ్రత్తలు ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి మాధవి, ఏసీజీఈ సంధ్యారాణి, డిసిఈబి కార్యదర్శి భగవంతయ్య, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, శ్రీనివాసు కృపారాణి, ఆంజనేయులు అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదు

- **సీ.ఎస్ లు, డిపార్ట్ మెంటల్ అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఆదేశాలు**

**నిజామాబాద్ ,ఫిబ్రవరి 24(వుదయం)**



పదవ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో పాటు పరీక్షల నిర్వహణ విధులు నిర్వర్తించే చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు కూడా సెల్ ఫోన్ అనుమతించబడదని స్పష్టం చేశారు. మార్చి 14 నుండి ప్రారంభం కానున్న ఎస్సెస్సీ వార్షిక పరీక్షలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీకేజీ వంటి వాటికి ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోనికి అనుమతించకూడదని, ఒకవేళ ఎవరైనా తీసుకువస్తే మెయిన్ గేటు వద్దనే స్వాధీనం చేసుకుని డిపాజిట్ చేసుకునేలా అన్ని సెంటర్ల వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి అనుమానాలు, విమర్శలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించడంలో సీ.ఎస్ లు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్యనే ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. బయటి వ్యక్తులు ఎవరూ పరీక్షా కేంద్రాల లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, పరీక్షా సమయం ముగిసేంత వరకు లోపలి వ్యక్తులు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. విద్యార్థులు కనీసం అర గంట ముందే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి చేరుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రతి గదిలోనూ తప్పనిసరిగా తగినంత వెలుతురు, తాగునీటి వసతి, సానిటేషన్ ను చక్కబెట్టుకోవాలని, ముందుగానే ఎగ్జామ్ సెంటర్లను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఓ ఎం ఆర్ షీట్స్, ఫర్నీచర్ సరిపడా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని, విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రత పరిరక్షణకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పిలుపు

- **ధర్మపురి ప్రజలు మాతృభూమి**
- **రుణం తీర్చుకోవాలి**
- **పుష్కరాల దృష్ట్యా అభివృద్ధి చర్యలు**
- **27న ధర్మపురి కి కన్సల్టెన్సీ బృందం**
- **గోదావరి వద్ద పారిశుద్ధ్య పనులు పరిశీలన**
- **మంత్రి అడ్లూరి.లక్ష్మణ్**

**ధర్మపురి, ఫిబ్రవరి 24 (వుదయం వు ప్రతినిధి):**



గోదావరి పవిత్రత కాపాడటమే లక్ష్యంగా స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి.. కార్యక్రమాన్ని ప్రారం భించామని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తెలిపారు.రాజకీయా లకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి గోదావరి పరిర క్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మంగళవారం ధర్మపురి గోదావరి తీరంలో మున్సిపాలిటీ కొత్త పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నారని, క్షేత్ర పవిత్రతతో పాటు గోదావరి స్వచ్ఛతను కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు.గోదావరి పరిరక్షణ కు స్వచ్ఛంద సంస్థలు,ఎన్జీవోలు ప్రతిరోజూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ధర్మపు రిలో పుట్టి పెరిగిన వారు తమ మాతృభూమికి రుణం తీర్చుకునే అవకాశం ఇదేనని పేర్కొన్నారు. భక్తులు తమ వెంట తీసుకువచ్చిన పాత బట్టలు,ఇతర వస్తు వులను నదిలో వేయకుండా సూచించిన ప్రదే శాల్లో వేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే నది కలుషితమవుతుందని హెచ్చరిం చారు.2027 జూన్ లో జరిగే గోదావరి పుష్కరాల దృష్ట్యా ముందస్తు చర్యలు చేపడుతు న్నామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల అంచనాల కోసం ఈనెల 27న ప్రభుత్వ నియమిత కన్సల్టెన్సీ ప్రతినిధులు ధర్మపురికి రానున్నారని వెల్లడిం చారు. పట్టణ ప్రజలు,అన్ని రాజకీయ పార్టీల నేతలు,బ్రాహ్మణులు,అగ్రహార పెద్దలు తమ సలహాలు ఇవ్వాలని కోరారు. పట్టణంలో మిగిలి ఉన్న డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తామని, డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వ త పరిష్కారం చూపిస్తామనిహామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. మొదటి రోజు సుమారు 100 మంది స్వచ్ఛందంగా పాల్గొన్నా రని తెలిపారు. స్వచ్ఛ గోదావరి కార్యక్రమాన్ని 365 రోజులు కొనసాగించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామ న్న,కమిషనర్ శ్రీనివాసరావు,తహ సీల్దార్ శ్రీనివాస్,కౌన్సిలర్లు,స్వ చ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# గిడ్డంగుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- **ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.**

**కరీంనగర్ ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**



రైతులు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.ఆహార ఉత్పత్తుల దిగుబడులకు అనుగుణంగా వ్యవసాయ మార్కెట్ స్థలాల్లో గోదాములను నిర్మిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. తెలంగాణాలో అత్యధికంగా అత్యధికంగా వరి పండించే జిల్లాల్లో కరీంనగర్ ఒకటని, దిగుబడులకు తగ్గట్టుగా గోదాములు అందుబాటులో ఉండాలన్నారు.ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు రామకృష్ణ కాలనీలో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గోదాం నిర్మించాల్సిన అవసరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ 19 కోట్ల రూపాయల మంజూరు చేశారన్నారు. అంతకు ముందు గోదాముల నిర్మాణాలకు అవసరమైన ఎస్సారెస్పీ స్థలం కేటాయింపు కోసం రాష్ట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో గిడ్డంగుల నిర్మాణాలు చేపడతున్నామన్నారు. నిర్మాణ పనుల వేగం పెంచడమే కాకుండా పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నామన్నారునిర్మాణ పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేత, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి,దావు సంపత్ రెడ్డి, మాచర్ల అంజయ్య, కొమ్మెర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు తనిఖీ

## హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లు తనిఖీ చేసిన



**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

సూర్యాపేట, ఫిబ్రవరి 24(వుదయం)

ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసి, త్వరలో ప్రారంభించుటకు అందుబాటులో తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల బ్లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇంత భారీ ఎత్తున, ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతతో నిర్మించాలని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేసి ప్రారంభించుటకు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, హౌసింగ్ పిడి సిద్ధార్థ, పిడి హార్టికల్చర్ సెరికల్చర్ నాగయ్య తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో

# దివ్యాంగ విద్యార్థి ప్రతిభ



దమ్మపేట, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఎంపీపీస్ కొత్తపేట, నందు గల భవితా సెంటర్ ను మంగళవారం దమ్మపేట సర్పంచ్ శ్రీ పగడాల రమాదేవి ,ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు ,దమ్మపేట ఎంఈఓ శ్రీ కీసర లక్ష్మీ , దమ్మపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీ ఉషారాణి సందర్శించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు శనివారం జరుగు ఫిజియో థెరపీ క్యాంప్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో CWSN పిల్లలకు జరిగిన ఆటల పోటీలలో రాష్ట్ర స్థాయిలో 50మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి పొందిన దమ్మపేట విద్యార్థి తురసం.హర్షవర్ధన్ ను సన్మానించడం జరిగింది. సర్పంచ్ రమాదేవి మరియు ఎంఈఓ లక్ష్మీ హర్షవర్ధన్ కి నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది. ప్రతివారం రెండు సార్లు జరిగే ఈ ఫిజియో థెరపీ నీ అందరూ వినియోగించు కోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఐరప్ లు .నాగలక్ష్మి,.కనకదుర్గ, ఫిజియో థెరపిస్ట్ . తిరుమల కుమారి మరియు ఎంపీపీస్ కొత్తపేట ప్రధానోపాధ్యాయులు . మస్తాన్ పాల్గొనటం జరిగింది.

# పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :




ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో(హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఉంటాయని సీపీ తెలిపారు.1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.

2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ

# బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఆహ్వానం

**ధర్మపురి, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి):**



ఫిబ్రవరి 27 నుంచి మార్చి 11 వరకు నిర్వహించనున్న బ్రహ్మో త్సవాలకు రాష్ట్ర మంత్రులు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ నివాసంలో,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలోని చాంబర్‌లో ఆలయ కార్యనిర్వ హణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, బొజ్జ రాజగోపాల్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేశారు.ఇదే క్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ డా.ఎస్ హరీష్ ను ఆయన కార్యాలయంలో కలిసి బ్రహ్మో త్సవాలకు విచ్చేయాలని కోరారు.ఈ సందర్భంగా శేషవస్త్ర ప్రసాదం, ఆలయ చిత్రపటాన్ని అందజేశారు.



## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**
మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ (CSection) ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు,
ఈ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అధ్యక్షతన జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు.
ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల పైన ప్రారంభ ఉపన్యాసం చేశారుజిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యం, శిశువుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి, వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లను తరుచు గా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా లో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేశ్ ఐ యం ఏ అధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తొర్రూరు అధ్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు. జిల్లాలో సురక్షిత మాతృత్వాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించడం లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# ఎస్ఎస్‌సి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**వరంగల్, ఫిబ్రవరి 24 (వుదయం జిల్లా ప్రతినిధి) :**
రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.
ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, అలాగే పదవ తరగతి (ఎస్ఎస్‌సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్‌ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయం కలిగిన




తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.
మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారికి ఉపేక్షించరాదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి చీటింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని పోలీస్ పహారాలో పరీక్షా కేంద్రాలకు తరలించి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమయానికి ముందుగానే పరీక్షా సెంటర్లకు విద్యార్థులు చేరుకునే ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు తెచ్చే పుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు
కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీధర్ సుమన్, ఆర్టీసీ డిఎం మేనేజర్ అర్పిత, డిఎంహెచ్ ఓ సాంబశివరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 24 (వుదయం జిల్లా ప్రతినిధి):**
నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు.పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరపున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు.
విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఏదేని సలహాలు, సందేహాలకు అలాగే పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూము నంబర్లు ఉదయం 8



నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన తెలిపారు.





## క్షయవ్యాధి నివారణకు కృషి చేయాలి

- **టీబీ మరణాలు తగ్గించడానికి కృషి చేయాలి**
- **డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**
- **వైద్య సిబ్బంది కి డిఫరెన్షియేటెడ్ టీబీ కేర్, టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిక్షణ**

**వరంగల్, ఫిబ్రవరి 24 (వుదయం జిల్లా ప్రతినిధి) :**
వరంగల్ డిఎంహెచ్వో కార్యాలయ సమావేశ మందిరంలో డిఫరెన్షియేటెడ్ టీబీ కేర్, టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని వైద్యులు, సిబ్బంది క్షయవ్యాధి నివారణకు కృషి చేయాలని. టీబీ మరణాల తగ్గించడానికి ఈ శిక్షణ చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు, మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ, సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా నిర్వహించడం జరుగుతున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య అధికారి డా. బ్లెస్సి మాట్లాడుతూ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా జనాభా లో హై రిస్క్ లో వున్న వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించాలని, వివరాలను పోర్టల్లో నమోదు చేసి అవసరమైన మందులు అందించాలని సూచించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ఇప్పటికే క్షయ వ్యాధి నిర్ధారణ కోసం జిల్లాలో వైద్య శిబిరాలు నిర్వహించామని, 60 ఏళ్లు పైబడిన వారు, హెచ్ఐవీ ఎయిడ్స్ ఉన్నవారు, డయాబెటిస్ రోగులు, టీబీ కాంటాక్ట్ ఉన్న 1,93,935 మందికి పరీక్షలు చేశామని తెలిపారు. 73,711 మందికి ఎక్స్రేలు తీశామని, 1,104 మందికి టీబీ ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, జిల్లా టీబీ స్టాఫ్ పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





**మహబూబాబాద్, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**
తెలంగాణలో ఆదివాసీల గిరిజన సమ్మక్క సారక్క జాతర ఏ విధంగానైతే జరుపుకుంటాము అదేతరహాలో శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతిని కూడా అంగరంగ వైభవంగా ఒక మహా జాతర లాగా నిర్వహిస్తామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అతను హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు సేవాలాల్ మహారాజ్ ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారు. సంత్ సేవాలాల్ మహారాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి అవునత్యం పెంపొందుతుందన్నారు అనంతారంలో ఉన్నటువంటి ఈ యొక్క సంతు సేవాలాల్ మహారాజ్ గుడిని అతి త్వరలో ఈ యొక్క గుడి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు దీనిని గిరిజనుల అందరికీ అంకితం చేస్తానన్నారు. అదేవిధంగా బంజారాలందరూ ఐక్యమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క తల్లి బంజారా బిడ్డకు ఈ మన యొక్క జాతి ఖ్యాతిని వారికి వివరించాలని కోరారు మన బంజారా జాతిలో ఎంతోమంది ఒక మంచి స్థాయిలో ఉన్నారని వైఖ్యానించారు ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి .దేశీ రామ్ నాయక్, ఉత్సవాల ప్రత్యేక అధికారి జి.మరియన్న, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మహబూబాబాద్ నియోజకవర్గంలోని, బంజారా సోదరులు, మహిళా మణులు, గిరిజన నాయకులు, అదేవిధంగా ప్రభుత్వ సంబంధిత ఆయా శాఖల అధికారులు, నాయకులు , పట్టణ అధ్యక్షులు పట్టణ కౌన్సిలర్లు నియోజకవర్గ సర్పంచులు ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దు




- **జిల్లా కలెక్టర్**
- **కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష**

**వరంగల్, ఫిబ్రవరి 24 (వుదయం జిల్లా ప్రతినిధి) :**
వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కలెక్టరేట్ లో మంగళవారం గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి మార్చి 8 వరకు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పోలీస్, ఆరోగ్య, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, పౌర సంబంధాల, అగ్నిమాపక తదితర శాఖలు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణలు, చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయం, అన్నదాన కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని సూచించారు.సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ కీలకం

**గీసుకొండ, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**
గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం మూడు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.అందులో భాగంగా మంగళవారం నిర్వహించిన మూడవ చివరి విడతలో వర్ధన్నపేట, పర్వతగిరి, నెక్కొండ నల్లబెల్లి మండలాలకు చెందిన సర్పంచులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక భూమికి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల వసూలు అంశాలను పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.
శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డీపీవో కల్పన, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలి






- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 24 (వుదయం జిల్లా ప్రతినిధి):**
జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, టిజి ఎండిసి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, కొడవటంచ దేవాలయ జాతర ఏర్పాట్లు, రైతులు యూరియా కొరకు యాప్ ద్వారా బుకింగ్ చేయుట తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి శాఖలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణాను సిసి కెమెరాల ద్వారా నిఘా పెట్టాలని సూచించారు.అక్రమంగా ఇసుక తరలించినట్లయితే తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి రిమాండ్ చేయాలని స్పష్టంచేశారు. ఇసుక రవాణాకు నంబర్లు లేని వాహనాలకు అనుమతి లేదని, డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. ఇసుక నియోజకవర్గ ప్రజల అవసరాలకే వినియోగించాలని జిల్లా దాటి ఇసుక తరలించరాదని తెలిపారు.ట్రాక్టర్ల ద్వారా మాత్రమే రవాణా చేయాలని, ఇసుక తవ్వకాల్లో యంత్రాలు వాడకూడదని, మనుషులను వినియోగించాలన్నారు.అక్రమ నిల్వలు గుర్తించిన వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను కూపన్ల విధానంలో సరఫరా చేయాలని ఎమ్మెల్యే సూచించారు.తప్పుడు పత్రాలు సమర్పించినట్లయితే సంబంధిత వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుకపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అక్రమ రవాణాను అరికట్టేందుకు సమన్వయంతో పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఇసుక కొరకు గృహనిర్మాణ శాఖ ద్వారా నివేదిక ఇవ్వాలని సూచించారు.ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అవసరాలకు ఇసుక అందేలా చూడాలని, బయటకు తరలింపును పూర్తిగా అరికట్టాలని అన్నారు. పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను సిద్ధం చేసి అదనపు ఇసుక సరఫరాను నియంత్రించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తే తక్షణమే కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేసి రిమాండ్ చేయాలని ఆదేశించారు.25 నుండి ప్రారంభం కానున్న కొడవటంచ దేవాలయ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలు, తాగునీరు, ఆరుగుదొడ్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. యూరియా గురించి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మైనింగ్ ఏడి జయరాజ్, టీజీఎండిసి పిఓ రామకృష్ణ,నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు లాప్ ట్యాప్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

**హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి) :**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఐదుగురు దివ్యాంగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ల్యాప్ ట్యాప్ లను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు దివ్యాంగులకు ల్యాప్ ట్యాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సామాజిక వేత్త ఈ. వి. శ్రీనివాస్ రావు, ఎఫ్ ఆర్వో రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీసేవలో మొబైల్ యాప్ ను వినియోగించాలి

- **రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 24 (వుదయం జిల్లా ప్రతినిధి):**
గ్రామ స్థాయిలో మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేసి దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను అధికారులు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సమర్పించిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లి, అక్కడ దరఖాస్తు దారులు వివరాలు, పత్రాలను వెరిఫికేషన్ చేసి తుది ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఆదాయ, నివాస, కుల ధృవపత్రాలు వంటి సేవల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు ఈ విధానం దోహదపడుతుందని ఆయన తెలిపారు. పూర్తిగా డిజిటల్ విధానంలో పరిశీలన నిర్వహించడం వల్ల సేవలు త్వరితగతిన పూర్తవుతూ, పారదర్శకత పెరిగి ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన సేవలు అందుతాయని వివరించారు.ఈ శిక్షణలో భాగంగా యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై పిపిటి ద్వారా




అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ తో పాటు డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పరిపాలన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సొసైటీ చైర్మన్
## రాఘవరావు త్వరగా కోలుకోవాలి

- **ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట ఫిబ్రవరి 24 (వుదయం ప్రతినిధి ):**
హైదరాబాద్బంజారాహిల్స్ ఏసియన్ అరోరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దమ్మపేట మాజీ సొసైటీ చైర్మన్ ఏల్లిన రాఘవరావు ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరామర్శించారు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆసుపత్రిని సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు ఈ సందర్భంగా అక్కడి వైద్యులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు అత్యుత్తమ వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారుత్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు.



# నందిగామ-పంది పంపుల గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

### సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన లావుడియా రాధిక రవీందర్



**భూపాలపల్లి, వుదయం**

భూపాలపల్లి రూరల్ మండలం నందిగామ పందిపంపుల గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిచిన శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అదే గ్రామానికి చెందిన ఉప సర్పంచి లావుడియా రాధిక రవీందర్ నందిగామ సర్పంచిగా ఎంపీఓ నాగ రాజు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది నాకు సహకరించిన ఉపసర్పంచి లక్ష్మయ్య వార్డ్ మెంబర్స్ కి గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నందిగామ పంది పంపుల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా కృషి చేస్తాను నాకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కళ్యాణి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ భూపాలపల్లి మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్ ఉపసర్పంచి తైనవేని లక్ష్మయ్య వుదయం పత్రిక జిల్లా రిపోర్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని చిదిమేసిన నిందితునికి ఉరిశిక్ష విధించాలి..

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**




చిన్నారిని చిదిమేసిన నిందితునికి ఉరిశిక్ష విధించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బిసి కుల సంఘాల కాటారం డివిజన్ అధ్యక్షుడు సముద్రాల తిరుపతి,రజక సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షుడు చెన్నూరు వెంకటయ్య మంగళవారం వేరువేరు ప్రకటనలో డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై జరిగిన దాడిని తీవ్రంగా అందిస్తున్నామని అన్నారు కులాలు మతాలు ప్రస్తావన లేకుండా పైశాచిక సంఘటన ఏదైనా ఖండించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని పేర్కొన్నారు చిన్న వర్గానికి సంబంధించిన వారిపై జరిగిన దాడిలో చిన్న పాప మృతి బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి నిజాలు వెలికితీయాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలను నష్టపరిహారంగా ప్రకటించాలని న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్నారి మృతికి కార్కుడైన వారిని ఉరితీయాలని లేని పక్షాన రజక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన గంట కళావతి

**పరకాల, వుదయం:**



పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన రాస మల్ల నరేష్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మంగళవారం నరేష్ నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.

# నూతన వధువును ఆశీర్వదించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి, వుదయం:**

మండలం సన్నూర్ గ్రామంలో చిన్న పాక అఖిల ను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్' ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ఉపాధ్యక్షులుసురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, గజావెల్లిప్రసాద్, కోలా సంపత్, స్థానిక సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు, ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్, నాయకులు పయ్యాల కొమురుమాళ్ళు, వేణు, సామ్రాట్, వెంకటలక్ష్మి , చిన్నపాక శ్రీనివాస్, రాపాక మురళి, తాళ్లపెల్లి భరత్, సందీప్, సుధీర్, పోలేపల్లి ఉప్పలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర రైల్వే స్టేషన్ ని మనమే కాపాడుకుందాం

## రైల్వే ఏడిఈఎన్ కలిసిన రైల్వే ఉద్యోగులు

**మధిర, వుదయం**



రైల్వే ఇప్పటివరకు సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో సికింద్రాబాద్ డివిజన్లో ఉన్న మధిర రైల్వే స్టేషన్ ను కొత్తగా ఏర్పాటు చేసిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలో విజయవాడ డివిజన్లో కలపటం పట్ల మధిర రైల్వే ఎంప్లాయిస్ కు, రైల్వే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రతి రైల్వే సమస్యపై విజయవాడ వెళ్లాల్సి ఉంటుందని రైల్వే ఎంప్లాయిస్ అందరూ మధిర రైల్వే స్టేషన్ నందు ఏడిఈయన్ కలసి తమ సమస్యను విన్నవించుకున్నారు.ఈ విషయంపై ఏడిఈఎన్ సానుకూలంగా స్పందించి మీ సమస్యను జిఎం,డిఆర్ఎం ను కలిసి వినతి పత్రం అందిస్తే మీ సమస్య పరిష్కారం కావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర రైల్వే ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# మా గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### గ్రామ సర్పంచ్ బాదావత్ జ్యోతిబాలకిషన్



**ఖానాపురం, వుదయం:**

మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మా గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసి మొక్కజొన్న పంటలు పండించిన రైతన్నలకు ప్రభుత్వ మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బాదావత్ జ్యోతిబాలకిషన్ తెలిపారు. మండలంలోని నాజీతండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామసభను సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రైతులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ నాజీ తండా గ్రామపంచాయతీ చుట్టు ప్రక్కల దాదాపుగా 400 ఎకరాలకుపైగా రైతులు మొక్కజొన్న పంటలు పండిస్తున్నారని రైతులు పండించిన మొక్క జొన్న పంటలకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుకు గిట్టుబాటు ధర మద్దతు ధర కల్పించాలని గ్రామ సభ ద్వారా ఏకగ్రీవ తీర్మానం చేసి సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బోడ బాలు, ఉప సర్పంచ్ కోటి, వార్డు సభ్యులు విజయ, సరిత, హరిలాల్, బుజ్జి, నాయకులు రైతులు గ్రామస్తులు శ్రీను, నరేష్, బిక్షపతి, సూర్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి ప్రత్యేక పూజలలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, వుదయం:**

మండలం జెతురం తండా గ్రామం విద్యానగర్ తండా లోదుర్గమ్మ తల్లి పండుగ వేడుకలలో ముఖ్య అతిధిగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ప్రజలను పంటలను ఆయురారోగ్యాలతో దుర్గమ్మ తల్లి చూడాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, ల్యాదేళ్ల ప్రశాంత్ స్థానిక నాయకులు నేతవత్ శ్రీధర్, ప్రవీణ్,గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ప్రయాణం మీ కుటుంబానికి రక్ష

### ఏసీపీ రవీందర్ రెడ్డి



**నర్సంపేట, వుదయం**

నర్సంపేట బస్టాండ్ ఆవరణలో ఏసీపీ రవీందర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రవికుమార్ అరుణ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. రోజు వారీగా జరుగుతున్న అతివేగం, మద్యం మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదంలను దృష్టిలో పెట్టుకొని బైక్ పై వెళ్తున్న ఇద్దరు కంపల్సరిగా హెల్మెట్ ధరించుకోవాల్సిందిగా అలాగే ఆటో నడుపుతున్న కార్మికులు ఓవర్ స్పీడ్ వెళ్లకుండా ఓవర్ లోడ్ చేయకుండా ప్రమాదాలను అరికట్టేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియపరచడం జరిగింది. ఇందులో కాకతీయ ఆటో యూనియన్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్, వుదయం**




రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు.ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలుగుతారన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు.డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ , రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ , ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, ప్యూసీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు.ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ శివ శంకర్, ఆర్ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ లు సునీల్,మల్లికా, సాయి ఆదిత్య, కనిగిరి శేఖర్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ఆర్ఎస్ఐ లు శ్వేత, శిరీష, పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న జరిగే కమ్యూనిస్టు పార్టీ (ప్రథమ మహాసభ) వందేళ్ల సభను జయప్రదం చేయండి

**నల్లగొండ, వుదయం**



భూమి, భుక్తి, విముక్తి నినాదంతో ముందుకొచ్చిన కమ్యూనిస్టు పార్టీ, తన వందేళ్ల ప్రయాణంలో ఎన్నో మహత్తర పోరాటాలు చేసిందని, దున్నేవానికే భూమి అనే విప్లవకర నినాదాన్నిచ్చి రైతాంగ ఉద్యమాలను చేసిందని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. ఫిబ్రవరి 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభకు వందేళ్ల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభ పోస్టర్లను నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఐ.ఎఫ్.టీ. యూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు మాట్లాడుతూ మనదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి, 1925లో తన మొదటి మహాసభను జరుపుకుని నేటికి (2025 డిసెంబర్) వందేళ్లు పూర్తయ్యాయని, దేశాన్ని బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధీశులు, స్థానిక రాజులు పచ్చి నిరంకుశంగా పాలన సాగిస్తున్నప్పుడు యీ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్ర జెండాగా పరిచయమయిందని, దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కావాలని నినదించిందని, ఆ తదనంతర కాలంలో పార్టీ సమాజ మౌలిక మార్పులో కీలక అంశంగా వున్న భూమి సమస్యను కమ్యూనిస్టు పార్టీ తన అజెండాగా చేసుకుని, ప్రజలను భూమి కోసం పోరాటాలలోకి దింపిందని, అసంఖ్యాక విజయాలు సాధించిందని, వలస పాలన కాలంలోనే బొంబాయి, కాన్పూర్, మీరట్ లాంటి నగరాలలో వెలిసిన పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాడారని అన్నారు. యాజమాన్యాల దోపిడీ విధానాలపై కార్మికులు వీధుల్లోకొచ్చారని, కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గాన్ని కూడగట్టడంతో పాటు, కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నదని, రైతులను సంఘటితపరిచిందని, విద్యార్థులను చైతన్యపరిచేందుకు విద్యార్థి సంఘాన్ని, కవులు కళాకారులను కూడదీసి సాహిత్య, సాంస్కృతిక సంఘాలను ఏర్పాటు చేసిందని, తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధానికి గురికావాల్సి వచ్చిందని అన్నారు. దేశం, ప్రపంచం మెచ్చదగిన భూ పోరాటాలు, కార్మికవర్గ, ఆదివాసి, రైతాంగ, మహిళా పోరాటాలను సమరశీలంగా కమ్యూనిస్టు పార్టీ నడిపిందని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం, నెత్తుటి త్యాగాలతో పోరాడి గొప్ప కీర్తినీ, పేరు ప్రఖ్యాతులనూ సంపాదించుకున్నదని ఆ పోరాట త్యాగాల చరిత్రతో నేడు దేశంలో సాగుతున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలిపారు. ఈ నెల 27న జరిగే సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నాయకులు రావుల వీరేష్,తాలుక వెంకన్న, మాగి క్రాంతి, మామిడాల ప్రవీణ్, ఉడుతలా రామకృష్ణ, జంజీరాల క్రాంతి, శ్రవణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పశువైద్యశాలకు బహుళార్థక ఎండోస్కోప్ పంపిణీ

**సూర్యాపేట, వుదయం**




మారుతున్న కాలానుగుణ అవసరాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో జంతువైద్యంలో శాస్త్రీయ విధానంలో వ్యాధి నిర్ధారణ కోసం బహుళార్థక ఎండోస్కోప్‌లు ఎంతో ఉపయోగకరమని జిల్లా పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య తెలిపారు.జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా. డి. శ్రీనివాసరావు చేతుల మీదుగా సూర్యాపేటలో బహుళార్థక ఎండోస్కోప్ స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాడిపశువుల్లో గర్భధారణకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ఈ పరికరం కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. ఒక పశువు ఒక నెల ముందుగానే సూడి మోస్తే రైతుకు నెలకు సుమారు రూ.10 వేల అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. పట్టణ పరిధిలో ఉన్న ఐదు వేల పశువుల్లో కనీసం రెండు వేల పశువులు ఒక నెల ముందుగానే సూడి మోస్తే నెలకు సుమారు రూ.2 కోట్ల అదనపు ఆదాయం రైతులకు అందుతుందని తెలిపారు. అలాగే కుక్కలు, పిల్లులు, గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెల గొంతులో మేత లేదా ఇతర పదార్థాలు ఇరుక్కుపోయినప్పుడు వాటిని గుర్తించడంలో ఎండోస్కోప్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. పరికరం సహాయంతో అడ్డంకులను గుర్తించి తక్షణ శస్త్రచికిత్స ద్వారా జంతువుల ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని పశువైద్యశాలలకు బహుళార్థక ఎండోస్కోప్‌తో పాటు మొబైల్ మానిటరింగ్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇకపై పశుపోషకులకు ఆధునిక సాంకేతికతతో సమర్థమైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. వెంకన్న, తుంగతుర్తి, నేరేడుచర్ల అసిస్టెంట్ డైరెక్టర్లు డా. సత్యనారాయణ, బి. రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల విషయంలో బాధితులకు ఊరట




నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదులపై పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టారు. పకడ్బందీగా ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్లను మంగళవారం జిల్లా అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ కె. శివరాం రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోయాయనుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులుహర్షంవ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# TUMHEU యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి, వుదయం**



ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (GGH) సంగారెడ్డి సూపరింటెండెంట్ గారి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన TUMHEU యూనియన్ 2026 క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆసుపత్రి ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షుడు రాము, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ రాజు, సలహాదారు సుధాకర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, విజయ్, శ్రీకాంత్, నామా నాయక్‌తో పాటు ఇతర యూనియన్ సభ్యులు కూడా హాజరై కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు TUMHEU యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. 2026 సంవత్సరంలో కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సేవా కార్యక్రమాల విస్తరణకు యూనియన్ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యూనియన్ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని సభ్యులు ఆకాంక్షించారు.

# ఇంద్రేశం అభివృద్ధికి పూర్తి సహకారం..



**రామచంద్రపురం, వుదయం**

ఇంద్రేశం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కుషంగుల ప్రమీల పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసం రామచంద్రాపురం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అందించిన సహకారం, మార్గదర్శకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డిని, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆదర్శ్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నాయకులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అంతిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కావలి రాములు తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత జన్మదినం అంటేనే సేవా దినోత్సవం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



జన హృదయ నేత తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదినం అంటేనే సేవా దినోత్సవ కార్యక్రమంగా చేపడతారని మంథని నియోజకవర్గంలోని ప్రజలు శ్రీనుబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రతి పల్లె ప్రతి వాడ ప్రతి గల్లీలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ అన్నారు మంగళవారం శ్రీను బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం ఆవరణలో ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రేడ్ పండ్లు పంపిణీ చేశారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు మరోవైపు మండలంలోని పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహంగా ప్యాడ్స్ మరియు పెన్స్ పంపిణీ చేశారు. భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి శ్రీను బాబు జన్మదినంను ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకుడు కట్కం అశోక్ మాట్లాడుతూ, దుద్దిల్ల శ్రీను బాబు ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలకు ఆపద వస్తే నేనున్నా అంటూ అపద్బాందవునిలా నిత్యం ప్రజల మధ్యే ఉంటు ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు శీను బాబు అని ప్రజల గుండె నిండా ప్రేమతో, నిండు మనసులో గొప్ప అభిమానాన్ని సంపాదించుకున్న మహానేత అని అన్నారు శీను బాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ సమాజానికి సేవ చేయడమే ఆయనకు నిజమైన జన్మదిన వేడుక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, సర్పంచ్ హషీనా భానో, మాజీ ఎంపీపీ రాణి బాయి, మాజీ జడ్పీటీసి చల్ల తిరుపతి రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాస్ రావు, సర్పంచ్ లు చల్ల సమ్మిరెడ్డి, ఆకుల రాజయ్య, మోతే నీలరాణి సాంబయ్య, బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ మైనార్టీ అధ్యక్షుడు అశ్రర్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు, కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, ఓబీసీ మండల అధ్యక్షుడు పోలు మొండయ్య, ఉపసర్పంచ్ లు సదానంద చారి, తుంగల శ్రీజ సంతోష్, వార్డు సభ్యులు, మహ్మద్, నాయుమోదిన్, రాజమౌళి, స్వామి, పుసలా హరీష్, పోటు శైలజ వంశీ, నాయకులు తడకల జగదీశ్, చెక్రి, రాఘవేంద్ర, అయిత తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుద్దిల్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తునికకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి

### తునికాకు సేకరణకు సంబంధించిన పనులు ప్రారంభించాలి
### కట్ట రేటు ₹10 కు పెంచాలి
### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

**భూపాలపల్లి, వుదయం**



తునికి ఆకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి తునికాకు శాఖకు సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ వరి పంట తర్వాత పోనికాకు రెండవ అతిపెద్ద పంటగా ఉందని అట్లాంటిది ఫిబ్రవరి నెల పూర్తి కావస్తున్న టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కొమ్మ కొట్టే పనులు పూర్తి చేయకపోవడం చూస్తుంటే పేదలకు ఉపాధి కల్పించడంలో ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్య వైఖరి కనపడు తుందని వారు విమర్శించారు. ఇప్పటివరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో రెండు డివి జన్లో 30 యూని కు గాను 188 కల్లాలు ఉండ గా అందులో ఇప్పటివరకు ఐదు యూనిట్లు 34కల్లాలకు మాత్రమే టెండర్లు అయ్యాయని, ఇంకా 25 యూనిట్లు ఎక్కువగాను 150 కల్లాలు సేల్ కావాల్సి ఉందని ఈనెల చివరి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోతే ప్రభుత్వమే తునికకు సేకరణకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, అదే విధంగా కట్టకు పది రూపాయలు నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనియెడల మార్చి ఫస్ట్ నుండి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## భారీగా పడిపోయిన వెండి ధరలు



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ధరలు ఊహించని విధంగా పతనమయ్యాయి. ఒక్క రోజులోనే వెండి కేజీపై ఏకంగా రూ.15,000 తగ్గింది.ఇక బంగారం ధరలు మాత్రం స్వల్ప పెరుగుదలను నమోదు చేశాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.430 పెరిగి రూ.1,61,780కి చేరింది. ఇక ఆభరణాలలో వినియోగించే 22క్యారెట్ల 10గ్రాముల బంగారం రూ.400 మేర పెరిగి రూ.1,48,300 వద్ద కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన వెండి ధర భారీగా దిగివచ్చింది. నిన్నటి ధరతో పోలిస్తే ఇప్పుడు కేజీ వెండి రూ.2,85,000 వద్ద పలుకుతోంది. వెండి ఆభరణాలు కొనేవారికి, పెట్టుబడిదారులకు ఇది పెద్ద ఊరట.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




భారతీయ ఈక్విటీ మార్కెట్లు సోమవారం లాభాలను సాధించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ టారిఫ్‌లను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేయడంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు, మన ఇన్వెస్టర్ల సెంటిమెంట్ పుంజుకుంది.దీనికితోడు ఫైనాన్స్, పీఎస్‌యూ బ్యాంక్, ఫైనాన్షియల్ స్టక్స్‌లో కొనుగోళ్ల కారణంగా మార్కెట్లలో ర్యాలీ జరిగింది. గ్లోబల్ మార్కెట్లపై బలహీన యూఎస్ డాలర్, 10 ఏళ్ల ట్రెజరీ బాండ్ల ఒత్తిడి ఉన్నప్పటికీ మదుపర్లు పూర్తిగా దేశీయ పరిణామాల ఆధారంగా క్రయవిక్రయాలు జరిపారు. విదేశీ ఇన్వెస్టర్లు రూ. 934 కోట్ల విలువైన నిధులను వెనక్కి తీసుకెళ్లినప్పటికీ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు రూ. 2,600 కోట్ల కంటే ఎక్కువ విలువైన షేర్లను కొనుగోలు చేయడంతో ర్యాలీ కొనసాగింది. మన స్టాక్ మార్కెట్లతో పాటు ఆసియా ప్రాంతంలో హాంకాంగ్ హాంగ్ సెంగ్ 2.53 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి 1 శాతం పెరిగాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 479.95 పాయింట్లు లాభపడి 83,294కి, నిఫ్టీ 141.75 పాయింట్లు పెరిగి 25,713 వద్ద ముగిశాయి. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 90.94 వద్ద ఉంది. ఆదివారం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు చెందిన చండీగఢ్‌లోని ఓ బ్రాంచులో రూ. 590 కోట్ల భారీ మోసం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రభావం సోమవారం బ్యాంకు షేర్లు ఏకంగా 16 శాతం పతనమై రూ. 70.09 వద్ద స్థిరపడింది.

## ఆసియాలో 2వ అతిపెద్ద కార్యాలయాన్ని ప్రారంభించిన అమెజాన్




ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా భారత్‌లో మరో అతిపెద్ద కార్యాలయాన్ని ప్రారంభించింది. సోమవారం కంపెనీ బెంగళూరులో ఆసియాలోనే రెండో అతిపెద్ద ఆఫీసును అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇప్పటికే కంపెనీకి హైదరాబాద్‌లోని నానక్‌రామ్ గూడలో అతిపెద్ద కార్యాలయం ఉంది. కొత్తగా ప్రారంభించిన ఆఫీసు 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని, దేశీయంగా ఈ-కామర్స్, కార్యకలాపాలు, చెల్లింపులు, టెక్నాలజీ, సెల్లర్ సహా అన్ని విభాగాల్లో 7,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేసేలా ఇది ఉంటుంది. ఈ భవనం 12 అంతస్తులతో కూడిన క్యాంపస్ అని కంపెనీ స్పష్టం చేసింది. ఈ కార్పొరేట్ ఆఫీస్ ఉద్యోగులందరూ ఒకే చోట మెరుగైన సహకారంతో పని చేస్తారు. ఈ కొత్త క్యాంపస్ అమెజాన్ భారత పెట్టుబడుల్లో భాగమని అమెజాన్ స్పష్టం చేసింది. అమెజాన్ ఇప్పటికే దేశంలో రూ. 3.63 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టింది. 2030 నాటికి దేశంలో అదనంగా మరో రూ. 3 లక్షల కోట్ల వరకు పెట్టుబడికి కట్టుబడి ఉన్నట్టు కంపెనీ వెల్లడించింది. కొత్త ఆఫీస్ ప్రారంభం సందర్భంగా అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సర్ కుమార్ మాట్లాడుతూ, అమెజాన్‌కు భారత్ దీర్ఘకాలిక ప్రాధాన్యత కలిగిన దేశంగా ఉందని పేర్కొన్నారు.

## ఈపీఎఫ్ఓ శుభవార్త..

# 31 లక్షల మందికి బెనిఫిట్

ప్రైవేట్ రంగంలో ఉద్యోగుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గొప్ప సామాజిక భద్రతా పథకం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్. దీనిని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తోంది. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇది పని చేస్తుంది. ఇప్పుడు ఈపీఎఫ్ఓ కు సంబంధించి.. లేబర్ మినిస్ట్రీ ఒక కీలక




ప్రకటన చేసింది. ఇది ఒక రకంగా శుభవార్త. ఈపీఎఫ్ఓ ఇన్‌ఆపరేటివ్ అకౌంట్లకు సంబంధించి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. క్లెయిమ్ చేయని వారి పీఎఫ్ ఖాతాల్లో పెద్ద మొత్తంలో నిధులు పోగుబడగా.. వీటిని చందాదారుల ఖాతాల్లోకే బదిలీ చేయాలని నిర్ణయించడం విశేషం. ఈ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సుమారు 31 లక్షల మంది వరకు చందాదారులకు ప్రయోజనం దక్కనుంది. అయితే పైలట్ ప్రాజెక్టుగా చేపట్టే తొలి విడతలో సుమారు 7 లక్షల మంది వరకు ఈ ప్రయోజనాలు పొందుతారని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ చెప్పుకొచ్చారు. త్వరలోనే ఇది ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈపీఎఫ్ఓ వీక్లీ రివ్యూ టింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మాండవీయ సోమవారం వివరించారు. ప్రస్తుతానికి 31.86 లక్షల వరకు పీఎఫ్ ఖాతాలు.. నిర్వహణ లేవని (ఇనాపరేటివ్) ఈపీఎఫ్ఓ గుర్తించింది. దీంట్లో సుమారు రూ. 10,903 కోట్ల మేర నిల్వలు ఉన్నట్లు అంచనా వేస్తోంది. వీటిల్లో సుమారు 7.11 లక్షల ఖాతాల్లో రూ. 1000 వరకు మాత్రమే నగదు నిల్వలు ఉన్నట్లు పేర్కొంది. వీటి విలువ మొత్తంగా రూ. 30.52 కోట్లుగా ఉన్నాయి. లేబర్ మినిస్ట్రీ ప్రకారం.. ఈ నిర్వహణలో లేని పీఎఫ్ ఖాతాల్లో 20 ఏళ్లకు పైబడినవి కూడా ఉన్నాయి. దాదాపు మూడేళ్లుగా ఎలాంటి ట్రాన్సాక్షన్ నిర్వహించిన పీఎఫ్ అకౌంట్లను ఇన్‌ఆపరేటివ్ అకౌంట్లుగా పేర్కొంటారు. ముందుగా ఇప్పుడు పైలట్ ప్రాతిపదికన ముందుగా 7 లక్షల ఖాతాల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను వారి బ్యాంక్ అకౌంట్లలో జమ చేయనుంది ఈపీఎఫ్ఓ. ఇక్కడ ఆధార్‌తో అనుసంధానం అయి ఉన్న బ్యాంక్ అకౌంట్, ఈపీఎఫ్ఓ దగ్గర ఉన్నటువంటి వివరాల ఆధారంగా ఈ నగదు జమ చేయనుంది. ఇక్కడ చందాదారులు.. ఎలాంటి క్లెయిమ్ సెటిల్మెంట్ డాక్యుమెంట్స్ గానీ లేదా ఇతర డాక్యుమెంట్స్ గానీ ఇవ్వాల్సిన అవసరం లేదు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం అయితే.. అప్పుడు మిగతా 25 లక్షల మంది వరకు నిర్వహణలో లేని పీఎఫ్ చందాదారుల ఖాతాల్లోకి కూడా డబ్బును ఆటోమేటిక్‌గా రిఫండ్ చేసేందుకు ఈపీఎఫ్ఓ సన్నాహాలు చేస్తోంది.


## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ వ్యవహారంపై స్పందించిన ఆర్‌బీఐ

ప్రముఖ ప్రైవేటు రంగ ఐడీఎఫ్‌సీ బ్యాంకులో జరిగిన రూ. 590 కోట్ల భారీ మోసంపై భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు.యూనియన్ బడ్జెట్ తర్వాత సాంప్రదాయంగా ఆర్థిక మంత్రితో జరిగే సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో జరిగిన ఫ్రాడ్ వ్యవహారంపై, దాని




చుట్టూ నెలకొన్న పరిణామాలను గమనిస్తున్నామని, ఇందులో ఎలాంటి వ్యవస్థాగత మోసం జరగలేదని మల్హోత్రా చెప్పారు. హర్యానా ప్రభుత్వానికి చెందిన ఖాతాల్లో బ్యాంకు ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆదివారం బహిర్గతం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన బ్యాంక్ ఎండీ, సీఈఓ వి.వైద్యనాథన్, బ్యాంకులోని లోపాలను సరిదిద్దడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలో ఎవరికీ ఈ మోసంలో ప్రమేయం లేదని, సాధారణ బ్యాంకింగ్ లావాదేవీలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. హర్యానా ప్రభుత్వం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు తమ ఖాతాను బదిలీ చేయాలని కోరిన సమయంలో ఈ వ్యవహారం బయటకు వచ్చింది. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న దానికి, బ్యాంక్ స్టేట్‌మెంట్‌లో ఉన్న బ్యాలెన్స్‌కు మధ్య వ్యత్యాసం ద్వారా ఈ ఫ్రాడ్‌ను గుర్తించారు. చండీగఢ్‌లోని బ్రాంచ్‌లో కొందరు ఉద్యోగులు బయటి వ్యక్తులతో కలిసి ఈ మోసం చేసినట్టు తెలుస్తోంది.

# రూ.3 లక్షల కోట్ల ఎగుమతులకు సుంకం వర్తించదా?



ప్రతీకార సుంకాలను రద్దు చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా, వెనక్కి తగ్గని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల ఉత్పత్తులపై 15% సుంకం విధిస్తున్నానని, భారత్‌కూ ఇదే వర్తిస్తుందని తెలిపారు. వాణిజ్య చట్టం- 1974లోని సెక్షన్ 122 కింద ప్రతిపాదించిన టారిఫ్ చర్యల ప్రకారం.. 150 రోజుల వరకు 15% దాకా సుంకాలను అమెరికా అధ్యక్షుడు విధించొచ్చు. అయితే సుమారు 34 బి.డాలర్ల (సుమారు రూ.3 లక్షల కోట్ల)కు పైగా విలువైన భారత ఎగుమతులకు ఈ సుంకం నుంచి మినహాయింపు ఉంటుందని ఆంగ్ల పత్రికలు అంచనా వేశాయి. సుంకాల నుంచి మినహాయింపు ఉండే వాటిల్లో ఔషధాలు, ఎలక్ట్రానిక్స్‌తో పాటు పౌర విమానయాన రంగానికి సంబంధించినవి ఉండొచ్చని సమాచారం. ఇంతకు ముందు జపాన్, ఐరోపా కూటమి, యునైటెడ్ కింగ్‌డమ్‌కు కూడా ఈ తరహా మినహాయింపులను అమెరికా పొడిగించింది. 2024లో అమెరికాకు మనదేశ మొత్తం ఎగుమతులు 87.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8 లక్షల కోట్లు)గా ఉన్నాయి. తాజా అమెరికా సుంకాల నుంచి మినహాయింపు ఉండే భారత ఎగుమతుల్లో.. ఔషధ రంగం ముందు వరసలో ఉండనుంది. ఈ రంగానికి సంబంధించి 10.6 బిలియన్ డాలర్ల (రూ.95,400 కోట్ల) విలువైన ఎగుమతులకు సుంకం వర్తించకపోవచ్చు.

# బ్యాంకులు మిస్-సెల్లింగ్‌కు దూరంగా ఉండాలి



వినియోగదారులకు బీమా వంటి ఆర్థిక ఉత్పత్తులను తప్పుడు వివరాలతో బ్యాంకుల్లోనే విక్రయించడం (మిస్-సెల్లింగ్)పై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బ్యాంకులు తమ ప్రధాన వ్యాపారంపై దృష్టి పెట్టాలి. అవసరం లేకపోయినా బీమా ఉత్పత్తులు విక్రయించడానికే బ్యాంకులు ఎక్కువ సమయం కేటాయిస్తున్నాయి. బ్యాంకుల నియంత్రణ సంస్థ ఆర్‌బీఐ, బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ మధ్య ఉన్న నిర్వహణ పరమైన దూరం వల్ల ఎవరికీ జవాబుదారీతనం లేకుండా పోయింది' అని పేర్కొన్నారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సెంట్రల్ బోర్డ్ సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి విలేకరులతో మాట్లాడారు. మిస్-సెల్లింగ్‌ను ఉపేక్షించేది లేదంటూ ఆర్‌బీఐ ఇచ్చిన ముసాయిదా మార్గదర్శకాలపై సంతోషంగా ఉందన్నారు. 'ఇకపై ఇలాంటి పనులు చేయలేరు అనే సందేశం బ్యాంకులకు వెళ్లాలి' అని మంత్రి పేర్కొన్నారు. బ్యాంకులు డిపాజిట్లు, రుణాలపైనే దృష్టి సారించాలని ఆమె సూచించారు.




## అహాన్ని పక్కన పెట్టండి



బ్యాట

టీమ్‌ఇండియా అహాన్ని పక్కనపెట్టి, పరిస్థితులకు తగినట్లు బ్యాటింగ్ చేయాలని మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ అన్నాడు. టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ 76 పరుగుల తేడాతో ఘోరపరాజయం పాలైన నేపథ్యంలో ఆయన స్పందించాడు. ''బ్రెవిస్, మిల్లర్ ఎంత బాగా భాగస్వామ్యాన్ని నిర్మించారో. భారత ర్లు కూడా వాళ్ల లాగే ఆడాల్సింది. కానీ అలా చేయలేదు. అతి విశ్వాసంతో క్రీజులోకి వచ్చి, ఇష్టం వచ్చినట్లు బ్యాట్ ఊపారు. వికెట్లు కోల్పోయారు. దక్షిణాఫ్రికా చాలా తెలివిగా భారత్‌పై పైచేయి సాధించింది. విజయానికి వాళ్లు సంపూర్ణ అర్హులు'' అని గావస్కర్ అన్నాడు. ''దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ నుంచి భారత్ ఏ గ్రహించలేదు. బౌండరీ వస్తుందన్న ఆశతో భారత బ్యాటర్లు ప్రతి బంతినీ బాదడానికి ప్రయత్నించారు. టీ20 క్రికెట్ ఆడాల్సిన పద్ధతి అది కాదు. ప్రత్యర్థి నుంచి నేర్చుకోవాలి.

# ఓడితే పాకిస్తాన్ ఇంటికేనా?

పాకిస్తాన్ మరో పోరుకు సిద్ధమైంది. టీ20 వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్ లో పడుతూ లేస్తూ సూపర్ 8 కి చేరుకున్న పాకిస్తాన్, ఇవాళ తన రెండో మ్యాచ్ ఆడబోతోంది. శ్రీలంక లోని క్యాండీ వేదికగా ఇంగ్లాండ్, పాకిస్తాన్ మధ్య సూపర్ 8 మ్యాచ్ జరగనుంది. ఇవాళ రాత్రి 7 గంటల





ప్రాంతంలో ఈ మ్యాచ్ షురూ కానుంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కంటే పాకిస్తాన్ గెలవడం చాలా ముఖ్యం. ఒకవేళ ఇంగ్లాండ్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోతే, సె ఫైనల్ ఛాన్సులు మరింత దూరం అవుతాయి. ఇప్పటికే మొదటి మ్యాచ్ సందర్భంగా వర్షం వల్ల పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. న్యూజిలాండ్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ కు వర్షం విలన్ గా మారింది. దీంతో పాకిస్తాన్ కు ఒకే ఒక్క పాయింట్ దక్కింది. అయినప్పటికీ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది పాకిస్తాన్. అయితే నేటి ఇంగ్లాండ్ మ్యాచ్ లో గెలిస్తే పాకిస్తాన్ మొదటి స్థానానికి వెళుతుంది. ఒకవేళ ఓడిపోతే, పాయింట్ల పట్టికలో మరింత దిగజారుతుంది. అప్పుడు ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సె ఫైనల్ బరిలో ఉంటాయి. అందుకే నేటి మ్యాచ్ పాకిస్తాన్ కు చాలా కీలకంగా మారింది. కాస్త అజాగ్రత్తగా ఆడినా, మ్యాచ్ ఇంగ్లాండ్ వాళ్ళ చేతిలోకి వెళ్లిపోతుంది. కాగా ఇవాళ కూడా వర్షం ముప్పు ఉందని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే, పాకిస్తాన్ మరింత ప్రమాదంలోకి వెళ్తుందని అంటున్నారు. ఖచ్చితంగా ఇవాళ మ్యాచ్ గెలిస్తేనే పాకిస్తాన్ కు అడ్వాంటేజ్ అంటున్నారు క్రీడా విశేషకులు. మరి ఇలాంటి తరుణంలో పాకిస్తాన్ ప్లేయర్లు ఎలా ఆడతారో చూడాలి. కాగా గ్రూప్ 2 లో మొదటి మ్యాచ్ గెలిచిన ఇంగ్లాండ్ 2 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. అటు పాకిస్తాన్ రెండో స్థానంలో ఉండగా న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయిన శ్రీలంక చివరన ఉంది. అటు మొన్న గ్రూప్ 1లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయిన భారత జట్టు పరిస్థితి కూడా దారుణంగా తయారైంది. తన మిగిలిన రెండు మ్యాచ్ లలో భారత్ కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి ఈ నెలకొంది.




# భారత్ సెమీస్ చేరాలంటే..

ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 సూపర్ 8 పోరులో టీమిండియా దారుణ ఓటమిని మూటగట్టుకుంది. పోటాపోటీగా సాగుతుందనుకున్న మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో భారత్ ఘోర ఓటమిపాలయింది.అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 187 పరుగులు చేస్తే.. 111 పరుగులకే ఆలౌన భారత్.. 76 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. దాంతో ఇప్పుడు భారత్ సెస్ చేరుకోవడానికి సౌతాఫ్రికా దే ఆధారపడాల్సి రానుంది.ఈ మ్యాచ్‌లో భారత్ ఆలౌట్ కాకుండా ఉన్నా, లేకపోతే తక్కువ మార్జిన్‌తో ఓడిపోయినా ఇంత టెన్షన్ ఉండేది కాదు. 76 పరుగుల తేడాతో ఓడిపోవడం, ఆలౌట్ కావడం, 20 ఓవర్లు ఆడకపోవడంతో భారత్ నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయింది. సూపర్ 8లో భారత్ రన్‌రేట్‌ను ఒకసారి పరిశీలిస్తే – 3.80కి పడిపోయింది. సౌతాఫ్రికా భారీ విజయం సాధించడంతో రెండు పాయింట్లతో 3.8 నెట్‌రన్‌రేట్ సొంతం చేసుకుంది. ఈ విజయంతో సౌతాఫ్రికా సెస్‌కి దాదాపు లైన్ క్లియర్ అయిందనే చెప్పొచ్చు. జింబాబ్వే, వెస్టిండీస్‌లతో ఒక్క మ్యాచ్ గెలిచినా సౌతాఫ్రికా సెస్ బెర్త్ ఖాయం చేసుకోవచ్చు. అయితే భారత్ కూడా సెపైనల్‌కి వెళ్లాలంటే సౌతాఫ్రికా కచ్చితంగా జింబాబ్వే, వెస్టిండీస్‌పై గెలవాలి. అప్పుడు సౌతాఫ్రికా 6 పాయింట్లు సాధించగలదు. అదే సమయంలో భారత్ మిగతా రెండు మ్యాచ్‌లలో గెలిస్తే 4 పాయింట్లు సాధిస్తుంది. అప్పుడు సౌతాఫ్రికాతోపాటు ఇండియా కూడా సెస్‌లో అడుగుపెడుతుంది. సూర్య సేనసౌతాఫ్రికాతో మ్యాచ్‌లో ఓటమికి గల కారణాలను సరిగా విశ్లేషించుకోవాలి.అయితే ఇది అంత తేలికైన వ్యవహారమేం కాదు. గ్రూప్ 1లో భారత్, సౌతాఫ్రికాతో పాటు వెస్టిండీస్ కూడా చాలా బలంగా ఉంది. వెస్టిండీస్ గ్రూప్ స్టేజ్‌లో కూడా నాలుగు విజయాలు సాధించి స్ట్రాంగ్ టీమ్‌గా ఉంది. దాంతో భారత్ సె ఫైనల్‌కు చేరుకోవాలంటే వెస్టిండీస్‌పై కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి. అదేవిధంగా ఆస్ట్రేలియాను ఓడించిన జింబాబ్వే కూడా ఝలక్ ఇచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో జట్టు సమష్టిగా రాణిస్తేనే గెలిచే అవకాశం ఉంది. లేకపోతే టీమిండియా సెస్ చేరకుండానే నిష్క్రమించాల్సి వస్తుంది. భారత్ సూపర్ 8లో జింబాబ్వే, వెస్టిండీస్‌తో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 26న జింబాబ్వే, మార్చి 1న వెస్టిండీస్‌తో మ్యాచ్ ఆడనుంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిచినా.. ఏదో ఒక మ్యాచ్‌లో మాత్రం భారీ విజయం సాధించాల్సి ఉంటుంది. మొత్తానికి టీ20 వరల్డ్‌కప్ ట్రోఫీ ఆశలతో ప్రయాణం మొదలుపెట్టిన భారత్.. సూపర్ 8లో పెద్ద గండాన్నే దాటాల్సి ఉంది.

# రెండో పెళ్లిపై శిఖర్ ధావన్ సంచలన పోస్ట్



భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు భారత జట్టులో స్టార్ క్రికెటర్ గా కొనసాగుతూ, ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్నాడు. ఒంటి చేత్తో భారత జట్టును కూడా గెలిపించాడు శిఖర్ ధావన్. అలాంటి శిఖర్ ధావన్ లేటెస్ట్ గా రెండో పెళ్లి చేసుకున్నాడు. ఏడాది కాలంగా ఐర్లాండ్ కు చెందిన సోఫీ షైన్ అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లాడాడు శిఖర్ ధావన్. ఢిల్లీలో శిఖర్ ధావన్, సోఫీ షైన్ వివాహం జరిగింది. ఈ పెళ్లికి రోహిత్ శర్మ, చాహల్ లాంటి భారత క్రికెటర్లు కూడా హాజరయ్యారు. ఈ పెళ్లికి సంబంధించిన ఫోటోలు కూడా ఇప్పుడు సోషల్ డియాను షేక్ చేస్తున్నాయి. రెండో పెళ్లి చేసుకున్న నేపథ్యంలో శిఖర్ ధావన్ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. తన రెండో పెళ్లిపై జరుగుతున్న ప్రచారానికి చెక్ పెడుతూ ఈ పోస్ట్ పెట్టారు శిఖర్ ధావన్. నిన్ను ఎవరు కూడా పెళ్లి చేసుకోబోరని.. శిఖర్ ధావన్ కు ఆయన మొదటి భార్య శాపనార్థాలు పెట్టిందని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. అందుకే రెండో పెళ్లి చేసుకొని శిఖర్ ధావన్ చూపించాడని పోస్టులు వైరల్ చేస్తున్నారు. అయితే ఈ సోషల్ డియా ప్రచారంపై శిఖర్ ధావన్ క్లారిటీ ఇస్తూ పోస్ట్ పెట్టారు. తన మొదటి భార్య గురించి జరుగుతున్న ప్రచారం ఫేక్ అంటూ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలు చేయకండి ప్లీజ్ అంటూ వెల్లడించారు. తాను ఎప్పుడు పాజిటివిటీని మాత్రమే కోరుకుంటానని తెలిపారు. సోఫీ షైన్ తో తన కొత్త లైఫ్ సంతోషంగా మొదలుపెట్టినట్లు క్లారిటీ ఇచ్చారు.


# 8 ఏళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ కోసం దక్షిణాఫ్రికా వెళ్లనున్న ఆస్ట్రేలియా!




ప్రపంచ క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఎలాంటి ఉద్వేగాలు ఉంటాయో తెలిసిందే కదా. గతంలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మ్యాచ్‌కు కూడా ఇలాంటి క్రేజ్ ఉండేది.ఇరు జట్లూ కూడా విజయం కోసం నువ్వా, నేనా అన్నట్లు పోరాడేవి. అయితే 2018లో కేప్‌టౌన్ టెస్టులో జరిగిన ఓ ఘటన.. ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. దక్షిణాఫ్రికాతో టెస్టు మ్యాచ్ సందర్భంగా ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రవర్తించిన తీరు.. విమర్శలకు దారి తీసింది. ఈ ఘటన జరిగిన ఎనిమిదేళ్ల తర్వాత ఆస్ట్రేలియా జట్టు.. మరోసారి ప్రొటీస్ గడ్డపై టెస్ట్ సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది.2018లో కేప్‌టౌన్ వేదికగా జరిగిన టెస్టు మ్యాచులో.. సాండ్ పేపర్ గేట్ వివాదం తెరపైకి వచ్చింది. మ్యాచ్ జరుగుతుండగా.. బంతి ఆకారాన్ని మార్చేందుకు.. ఆస్ట్రేలియా ఆటగాడు కామెరూన్ బాన్‌క్రాఫ్ట్ సాండ్ పేపర్‌తో రుద్దడం వీడియోల్లో రికార్డైంది. అతడికి కెప్టెన్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ సహకరించినట్లు తేలడంతో.. ఈ ముగ్గురిపై ఆస్ట్రేలియా క్రికెట్ నిషేధం విధించింది. స్మిత్ కెప్టెన్సీ కోల్పోవడంతో పాటు.. ఏడాది నిషేధం ఎదుర్కొన్నాడు. వార్నర్‌పై కూడా ఏడాది నిషేధం పడింది. బాన్‌క్రాఫ్ట్ 9 నెలల సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఈ సిరీస్ తర్వాత ఆస్ట్రేలియా.. మళ్లీ ప్రొటీస్ గడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. 8 ఏళ్ల విరామం తర్వాత.. ఆసీస్ మళ్లీ దక్షిణాఫ్రికాతో సుదర్ఘ ఫార్మాట్‌లో తలపడేందుకు సిద్ధమైంది. ఈ రెండు జట్ల మధ్య ఈ ఏడాది అక్టోబర్లో 3 టెస్టుల సిరీస్ జరగనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ సైతం విడుదలైంది. ఈ సిరీస్‌కు ముందు వన్డే సిరీస్ సైతం జరగనుంది. ప్రస్తుతం ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉన్న విషయం తెలిసిందే.

# టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ చెత్త రికార్డు

టీ20 ప్రపంచకప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్‌కు సూపర్-8లో తమ తొలి మ్యాచులో షాక్ తగిలింది. దక్షిణాఫ్రికా చేతిలో చిత్తుగా ఓడిపోయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 18.5 ఓవర్లలో 111 పరుగులకు కుప్పకూలింది. దీంతో 76 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 2 పాయింట్లతో పాటు భారీగా నెట్ రన్ రేట్ కోల్పోయింది. అయితే ఈ మ్యాచు ద్వారా టీమిండియా ఓ అనవసరమైన రికార్డును క్రియేట్ చేసింది. దక్షిణాఫ్రికాతో సూపర్-8 మ్యాచులో ఏకంగా ముగ్గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. దీంతో టీ20 ప్రపంచకప్ 2026లో భారత బ్యాటర్లు నమోదు చేసిన డకౌట్ల సంఖ్య 11కి పెరిగింది. ఇందులో టీమిండియా ఓపెనర్



అభిషేక్ శర్మనే మూడు డకౌట్లు నమోదు చేశాడు. మొత్తంగా 11 డకౌట్‌లతో భారత్.. ఓ చెత్త రికార్డును ఖాతాలో వేసుకుంది. టీ20 ప్రపంచకప్‌లో ఓ ఎడిషన్‌లో తమ అత్యధిక డకౌట్‌ల రికార్డును.. బ్రేక్ చేసింది. 2

# వుదయం సినిమా

# విష్ణు విన్యాసం ఎంటర్‌టైన్ చేస్తుంది

## చాలా డిఫరెంట్ షేడ్స్ వుండే క్యారెక్టర్ చేశాను.. హీరోయిన్ నయన్ సారిక



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'తో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక మీడియా సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్ కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్ గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్ లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్ లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్ ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు.

**మీ క్యారెక్టర్ టీజర్ లో కాస్త బోల్డ్ గా కనిపించింది కదా.. ఆ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

నాకు ఆ క్యారెక్టర్ చెప్పినప్పుడు చాలా నచ్చింది. టీజర్ లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇందులో మనీషా అనే క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను జీవితంలో చాలా బాధలు ఎదుర్కొన్న అమ్మాయి. ఒక పాయింట్ వచ్చిన తర్వాత జీవితాన్ని హాయిగా బ్రతకాలనుకునే అమ్మాయి. నేను కాలేజీలో ఫ్యాకల్టీగా కనిపిస్తాను. విష్ణు గారి క్యారెక్టర్ కూడా అదే. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు.

**మీ మూవీ జర్నీ గురించి ?**

మాది మహారాష్ట్ర. నేను గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. తెలుగులోనే నా ఫస్ట్ సినిమా చేశాను. అక్కడి నుంచి ఇది ఇండస్ట్రీలో కొనసాగుతున్నాను. భవిష్యత్తులో కూడా తెలుగు సినిమాలకి నా మొదటి ప్రాధాన్యత. గంగం గణేశా, ఆయ్, క లాంటి వరుస విజయాలు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విష్ణు విన్యాసం కూడా నాకు మరింత మంచి పేరు తీసుకొస్తుందని భావిస్తున్నాను. తెలుగు ఆడియన్స్ ఇస్తున్న సపోర్టుకి కృతజ్ఞతలు. మంచి కథా బలం, పాత్ర బలం ఉన్న సినిమాలు చేయడానికి ప్రయత్నిస్తున్నాను. డిఫరెంట్ క్యారెక్టర్స్ చేయాలనుంది. అలాగే మంచి పెర్ఫార్మన్స్, కొత్తదనం వున్న సినిమాలు చేయాలని ఉంది.

**శ్రీ విష్ణుతో పనిచేయడం ఎలా అనిపించింది?**

ఆయనతో వర్క్ చేయడం వెరీ ఫన్ జర్నీ. ఆయన చాలా జోవియల్ పర్సన్. ఆయన సరదాగా మాట్లాడుతుంటే వినడానికి చాలా హాయిగా ఉంటుంది. చాలా మాటలు గుర్తుండిపోతాయి. ఆయనతో కలిసి పనిచేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్.

**డైరెక్టర్ గురించి?**

డైరెక్టర్ మారుతి గారు చాలా టాలెంటెడ్. ఆయన కథ చెప్పినప్పుడే చాలా ఎంజాయ్ చేశాను. తను చాలా క్లారిటీ ఉన్న ఫిలిం మేకర్. నా క్యారెక్టర్ కోసం చాలా గైడ్ చేశారు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా హ్యాపీగా ఉంది

**నిర్మాతల గురించి?**

నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ప్రతి విషయంలో సపోర్ట్ చేశారు. సుమంత్ గారు సినిమాకు కావలసిన ప్రతిదీ సమకూర్చారు.

**మీ ఫేవరేట్ సాంగ్?**

రధన్ గారు అద్భుతమైన పాటలు ఇచ్చారు. అలాగే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా చాలా బాగుంటుంది ఇందులో బ్రేకప్ సాంగ్ నాకు చాలా ఇష్టం. అలాగే మొదలే మొదలే పాట నా ఫేవరెట్.

**మీరు నటి కావాలని అనుకున్నారా?**

లేదండి. నేను లాయర్ కావాలనుకున్నాను. కానీ నాకు సినిమా లంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే నా కెరియర్ గా మారింది. నటన విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను.

**కామెడీ చేయడం కష్టమే కదా?**

ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణు గారికి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్ గా వచ్చేస్తుంది. ఆ విషయంలో ఆయన వెరీ టాలెంటెడ్. అలాగే ఆయన స్పాట్లో ఇంప్రవైజ్ చేసే విధానం కూడా చాలా బాగుంటుంది. ఆయన నేచురల్ పర్ఫార్మర్ కావడంతో మా పెర్ఫార్మన్స్ కూడా బెటర్ అయ్యింది.

**ఫిలింఫేర్ అవార్డు అందుకోవడం ఎలా అనిపించింది?**

చిన్నప్పటి నుంచి టీవీలో ఫిలింఫేర్ అవార్డు అని చూస్తూ పెరిగాను. అదే వేదిక మీద నేను అవార్డు అందుకోవడమనేది చాలా సంతోషాన్ని ఇచ్చింది. అదొక కల నెరవేరిన సందర్భం.

**మీ డ్రీమ్ ప్రాజెక్టు?**

నాకు రాజమౌళి గారి సినిమాలో పనిచేయాలని ఉంది. ఆయన సినిమాలో చేయడం నా డ్రీం ప్రాజెక్టుగా భావిస్తున్నాను.

**మీ నుంచి రాబోతున్న సినిమాలు?**

ప్రస్తుతం రాకాస సినిమా చేస్తున్నాను. అది ఫాంటసీ కామెడీ. అలాగే గోల్డెన్ స్టార్ గణేష్ తో ఒక కన్నడ సినిమా చేస్తున్నాను.


**- ఆల్ ది బెస్ట్, థాంక్యూ**

## బాక్సాఫీస్ వద్ద సత్తా చాటిన
# కపుల్ ఫ్రెండ్లీ
### 10 రోజుల్లో వరల్డ్ వైడ్ రూ.12.67 కోట్ల గ్రాస్ వసూళ్లు

సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ "కపుల్ ఫ్రెండ్లీ" బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ ప్రపంచవ్యాప్తంగా 10 రోజుల్లో 12.67 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను దక్కించుకుంది. ప్రస్తుతం సెకండ్ వీక్ లో "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా సక్సెస్ ఫుల్ గా ప్రదర్శితమవుతోంది. ఈ సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణ సొంతం చేసుకుంటోంది. సెకండ్ వీక్ రన్ పూర్తయ్యే సరికి బాక్సాఫీస్ వద్ద మంచి నెంబర్ ను "కపుల్ ఫ్రెండ్లీ" క్రియేట్ చేయబోతోంది. "కపుల్ ఫ్రెండ్లీ" చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేశారు. నటీనటులు – సంతోష్ శోభన్, మానస వారణాసి, తదితరులు, టెక్నికల్ టీమ్ : ఆర్ట్ – మైఖేల్ బీఎఫ్ఏ, ఎడిటర్ – గణేష్ శివ, డీవోపీ – దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్ – ఆదిత్య రవీంద్రన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – ఎస్ఎస్ వర్మ, సమర్పణ – యూవీ క్రియేషన్స్, నిర్మాణం – యూవీ కాన్సెప్ట్స్, అజయ్ కుమార్ రాజు.పి., పీఆర్ఓ – జీఎస్ కే మీడియా (సురేష్ – శ్రీనివాస్), రచన, దర్శకత్వం – అశ్విన్ చంద్రశేఖర్.




# నాని 34@
# బ్లడీ రోమియో
## మైండ్ బ్లోయింగ్ టైటిల్




వరుస బ్లాక్ బస్టర్స్ తో దూసుకెళ్తున్న నేచురల్ స్టార్ నాని, తన తదుపరి ప్రతిష్టాత్మక వెంచర్ – #నాని34 టైటిల్ ని అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ పెట్టారు. యూనానిమస్ ప్రొడక్షన్స్, నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఇటీవల OG తో భారీ విజయాన్ని అందించిన స్టైలిష్ ఫిల్మ్ మేకర్ సుజీత్ తో నానికి ఇదే ఫస్ట్ కొలాబరేషన్. నాని పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అద్భుతమైన కామిక్–నోయిర్ టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. డీప్ పర్పుల్స్, బ్లడ్ రెడ్స్‌తో నిండిన ఈ విజువల్ లాంగ్వేజ్, ఈ సినిమా యాక్షన్‌తో పాటు స్టైలిష్ ఎస్తెటిక్ ఫ్లేర్‌కి ప్రాధాన్యం ఇస్తుందని ప్రజెంట్ చేస్తోంది. ప్రోమోలో హీరోను కిచెన్‌లో పరిచయం చేస్తారు. వెన్నెల కిషోర్ వాయిస్ ఓవర్ కొనసాగుతున్న కొద్దీ, అతని "రెసిపీలు" నిజానికి అతని హింసాత్మక స్వభావానికి ప్రతీకలని రివీల్ అవుతుంది. "చిటికెడు కరుణ", "పిడికెడు కోపం" లాంటి పదార్థాలను వంటకంగా చూపిస్తూ, తన జీవితాన్ని ఓ మాస్టర్ చెఫ్ లా ప్రజెంట్ చేశారు. సాధారణంగా కనిపించే ప్రెషర్ కుక్కర్ ఒక్కసారిగా టైమ్ బాంబ్‌లా పేలిపోవడం ద్వారా "గ్యాంగ్‌స్టర్'స్ డెన్"ను ధ్వంసం చేయడం ఈ కాన్సెప్ట్‌కి క్లైమాక్స్‌గా నిలిచింది. నాని పాత్ర ఒక ఫైటర్‌గా కాకుండా, దేనికి లెక్క చేయని పవర్ లా బయటి రావడం అదిరిపోయింది. "No.1 Chef" నుంచి "No.1 Gangster"గా మారే కార్డ్ రివీల్ సినిమా నేచర్ ని అద్భుతంగా చూపిస్తుంది. చివర్లో లండన్ నేపథ్యంతో వాష్‌రూమ్ నుంచి బయటకు వస్తూ, మండుతున్న కార్డ్‌తో సిగార్ వెలిగించే నాని షాట్ అతని "రోమియో", డేంజర్ పర్సోనా ప్రజెంట్ చేసింది. ప్రోమో చివర్లో లండన్ స్కైలైన్ సిల్హౌట్స్‌తో 'బ్లడీ రోమియో టైటిల్ లోగో కనిపించింది. ఇది సుజీత్, నాని "నేచురల్ స్టార్" ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని చూస్తున్నాడని సూచిస్తుంది. దర్శకుడి భారీ యాక్షన్ స్టైల్‌తో పాటు, డార్క్ కామెడీ టచ్ ఉన్న క్యారెక్టర్ డ్రివన్ కథను మిళితం చేసి అద్భుతంగా చూపించబోతున్నారు. ఈ వేసవిలో షూటింగ్ ప్రారంభం కానుంది, ఈ మైండ్ బ్లోయింగ్ వీడియో సినిమాపై భారీ అంచనాలను సెట్ చేసింది. బ్లడీ రోమియో ఇతర తారాగణం, సిబ్బంది వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు. తారాగణం: నేచురల్ స్టార్ నాని, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సుజీత్, నిర్మాత: వెంకట్ బోయనపల్లి, బ్యానర్లు: నిహారిక ఎంటర్టైన్మెంట్, యూనానిమస్ ప్రొడక్షన్స్, పీఆర్ఓ: వంశీ–శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్స్.

## బ్యాండ్ మేళం
# పెద్ద హిట్ అవ్వాలి
## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో శివాజీ




'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్, శ్రీదేవీ జంటగా మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కోన వెంకట్ రూపొందించిన చిత్రం 'బ్యాండ్ మేళం'. సతీష్‌జవ్వాజీ ఈ మూవీకి దర్శకత్వం వహించారు. కావ్య, శ్రావ్య నిర్మించిన ఈ సినిమాని మార్చి 13న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాడు టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌కి తమన్, శివాజీ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

శివాజీ మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' మంచి లవ్ స్టోరితో తెరకెక్కింది. ఇందులో కూడా నన్ను ఓ పాత్ర చేయమని అడిగారు. కానీ రొటీన్ అవుతుందని వద్దని చెప్పాను. శ్రీదేవీ చాలా మంచి నటి. రోషన్ మంచి టాలెంట్ ఉన్న యాక్టర్. భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్తాడు. 'బ్యాండ్ మేళం'తో వీరంతా మరోస్థాయికి వెళ్లబోతోన్నారు. 'కోర్ట్' మార్చి 13న ప్రీమియర్ వేసి హిట్టు కొట్టాం. ఇప్పుడు 'బ్యాండ్ మేళం' మార్చి 13న రాబోతోంది. ఇది కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

తమన్ మాట్లాడుతూ .. 'కోన గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. 'దూకుడు'తో నా కెరీర్ ఇంకా కొనసాగుతూనే వెళ్తోంది. కోన గారి చేతికి గోల్డ్ ఉండటం కాదు.. ఆయన హ్యాండే.. గోల్డెన్ హ్యాండ్. 'బ్యాండ్ మేళం' కోసం నేను ఈ రోజు ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. హర్ష్ రోషన్, శ్రీదేవీలను చూస్తుంటే నాకు 'నువ్వే కావాలి' రోజులు గుర్తుకు వస్తున్నాయి. నాకు విజయ్ బుల్గానిన్ పాటలంటే చాలా ఇష్టం. మార్చి 13న ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలి' అని అన్నారు.

కోన వెంకట్ మాట్లాడుతూ .. 'గుండె లోంచి వచ్చే ప్రేమ కథకు ఎలాంటి ఆదరణ దక్కుతుందని 'నిన్నుకోరి'తో తెలిసింది. ఈ 'నిన్నుకోరి' వల్లే ఇప్పుడు 'బ్యాండ్ మేళం' నిర్మించాను. నాని ఫిల్మోగ్రఫీలో 'నిన్ను కోరి' ఓ మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచింది. శివ నిర్వాణ ఈ కథను గుండెతో చెప్పాడు. నాకు సతీష్ ఈ కథను చెప్పినప్పుడు కూడా అదే ఫీలింగ్ కలిగింది. ఈ కథలోని సంఘర్షణ చాలా కొత్తగా ఉంటుంది. క్లైమాక్స్ అందరినీ కట్టి పడేస్తుంది. ఏజ్, యాక్టింగ్ సత్తా ఉండటం వల్లే రోషన్, శ్రీదేవీలను తీసుకున్నాం. సాయి కుమార్ ఈ కథను విని షాక్ అయ్యారు. విజయ్ బుల్గానిన్ మాకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. మార్చి 13న ఈ చిత్రం రాబోతోంది. అందరూ సక్సెస్ చేసి ఇంకా కొత్త వారిని పరిచయం చేసే శక్తిని, సక్సెస్‌ను అందిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నందినీరెడ్డి మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' టీజర్ నచ్చింది. డైరెక్టర్ ఈ రోజు కాకుండా సినిమా రిలీజ్ రోజు, సక్సెస్ రోజు మాట్లాడతారని అనిపిస్తోంది. హర్ష్ రోషన్, శ్రీదేవీ ఆడియెన్స్‌తో ఎక్కువ కనెక్ట్ అయ్యారు. కోన అన్నతో నాకు ఇరవై ఏళ్ల బంధం ఉంది. ఆయన సినిమాలు సక్సెస్ అవుతూ ఉండాలి. ఇలానే కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకు వస్తూ ఉండాలి. విజయ్ బుల్గానిన్ సంగీతమంటే నాకు చాలా ఇష్టం. ఈ మూవీ మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

శివ నిర్వాణ మాట్లాడుతూ .. 'కోన గారు నాకు గాడ్ ఫాదర్. కోన గారి వల్ల ఎంతో మంది దర్శకులు, రచయితలు ఇండస్ట్రీలోకి వచ్చారు. 'బ్యాండ్ మేళం'తోనూ కొత్త వారిని పరిచయం చేస్తున్నారు. ఇది పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఆయన ఇంకా ఇలాంటి కొత్త వారిని ఎంకరేజ్ చేస్తూనే ఉండాలి. హర్ష్ రోషన్ ఇండస్ట్రీలో చాలా పెద్ద స్థాయికి చేరుకుంటాడు. శ్రీదేవి అద్భుతమైన నటి. టీజర్‌ను చూస్తే గ్యాంగ్‌తో సినిమాకి వెళ్లాలని అనిపించింది. ఈ మూవీతో సతీష్‌కి హిట్ రావాలి. విజయ్ బుల్గానిన్ సంగీతమంటే నాకు చాలా ఇష్టం. 'బ్యాండ్ మేళం' మూవీకి మార్చి 13న విజయం దక్కాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

వేణు ఊడుగుల మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' టీజర్ నాకు చాలా నచ్చింది. కమర్షియల్ లెక్కలతో డబ్బుల కోసం తీసిన సినిమా కాదని నాకు అర్థమైంది. ప్రేమతో, ప్రాణం పెట్టి, తెలంగాణ మట్టి వాసనతో జీవితాన్ని చూపించే చిత్రమిది. ఈ కథ నేను ఆల్రెడీ విన్నాను. కథలోని ఇంటెన్స్, ఫిలాసఫికల్ బేస్‌ను టీజర్‌లో చక్కగా చూపించారు. ఇలాంటి కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తున్న కోన గారికి థాంక్స్. ఇది తెలంగాణ జీవితం ఉన్న తెలుగు సినిమా' అని అన్నారు.

హర్ష్ రోషన్ మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' పక్కా తెలంగాణ బ్యాక్ డ్రాప్ విలేజ్ లవ్ స్టోరీ. ప్రతీ ఎమోషన్‌ను పీక్‌లో చూపించే పాత్ర నాది. ఈ మూవీ అందరికీ కనెక్ట్ అవుతుంది. మా కోసం వచ్చిన శివాజీ గారికి, తమన్ గారికి థాంక్స్. మార్చి 13న 'బ్యాండ్ మేళం' రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు.

శ్రీదేవి మాట్లాడుతూ .. "కోర్ట్'తో మా అందరినీ ఎంతలా ఆదరించారో 'బ్యాండ్ మేళం'ని కూడా అంతలానే ఆదరిస్తారని, ప్రేమ చూపిస్తారని కోరుకుంటున్నాను. మా టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. మా చిత్రం మార్చి 13న రాబోతోంది. అందరూ తప్పకుండా చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

సతీష్ జవ్వాజీ మాట్లాడుతూ .. "బ్యాండ్ మేళం' టీజర్ లాంచ్ కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. 'కోర్ట్' తరువాత మళ్లీ ఇలాంటి మంచి కథతో రాబోతోండటం ఆనందంగా ఉంది. నాని అన్న గర్వపడేలా నేను చిత్రాల్ని చేస్తుంటాను. మా మూవీ మార్చి 13న రిలీజ్ కాబోతోంది. అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

తారాగణం: హర్ష్ రోషన్, శ్రీదేవి, సాయి కుమార్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: కోన వెంకట్ ప్రొడక్షన్, బ్యానర్: కోన ఫిల్మ్ కార్పొరేషన్, సమర్పణ :మ్యాంగో మాస్ మీడియా, నిర్మాతలు: కావ్య, శ్రావ్య, సహ నిర్మాత: శివరాజు ప్రణవ్, రచయిత, దర్శకుడు: సతీష్ జవ్వాజి, సంగీతం: విజయ్ బుల్గానిన్, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్: శివ ముప్పరాజు, డీఓపీ: సతీష్ ముత్యాల, గీతరచయిత: చద్రబోస్, ఆర్ట్ డైరెక్టర్: నార్ని శ్రీనివాస్, కాస్ట్యూమ్ డిజైనర్: నంధన గాయత్రి, పీఆర్ఓ: వంశీ కాకా.

## మార్చి 12న
# మేడ్ ఇన్ కొరియా
## నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్

రైజ్ ఈస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో, రా.కార్తిక్ రచించి దర్శకత్వం వహించిన ఈ చిత్రం మేడ్ ఇన్ కొరియా. ప్రియాంక మోహన్, దక్షిణ కొరియా నటుడు పార్క్ హై-జిన్ ప్రధాన పాత్రల్లో నటించారు. తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బా కి దక్షిణ కొరియాకు వెళ్లాలని గొప్ప కల ఉంది. ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే 'మేడ్ ఇన్ కొరియా' చిత్రం మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. దర్శకుడు రా.కార్తిక్ మాట్లాడుతూ, "కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. అదే ప్రేరణతో ఈ కథను రూపొందించాను. 'మేడ్ ఇన్ కొరియా' హత్తుకునే స్లైస్-ఆఫ్-లైఫ్ చిత్రం. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు ధన్యవాదాలు,"

నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ, "దక్షిణాది కథలపై మా దృష్టిని మరింత బలోపేతం చేస్తూ, స్థానిక సంస్కృతిలో నాటుకుపోయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను తాకే కథలను తీసుకురావడమే మా లక్ష్యం. తమిళనాడులోని ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన అమ్మాయి కలల కథగా 'మేడ్ ఇన్ కొరియా'ను అద్భుతంగా ప్రతిబింబిస్తుంది. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో ప్రియాంక మోహన్ నటిస్తూ, శెన్బా భావోద్వేగ ప్రయాణాన్ని ఎంతో సహజంగా ఆవిష్కరించారు. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హ్యే-జిన్‌తో పాటు నో హో-జిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తన పాత్ర గురించి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, "శెన్బా కలలు ఆశ్చర్యం, ఆసక్తి నుంచి పుట్టినవి. కథ మొదట వినగానే నాకు ఆ పాత్రతో బలమైన అనుబంధం ఏర్పడింది. నెట్‌ఫ్లిక్స్ చిత్రంలో భాగం కావడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది. మేడ్ ఇన్ కొరియా' చిత్రం మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది.

తారాగణం: ప్రియాంక మోహన్, పార్క్ హై-జిన్, దర్శకత్వం: రా.కార్తీక్, రచయిత: రా.కార్తీక్, నిర్మాత: శ్రీనిధి సాగర్, నిర్మాణం: రైజ్ ఈస్ట్ ఎంటర్టైన్మెంట్.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.